తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 87 పేజీలు: 12 వెల: 6.50


## భారత నెక్స్ట్ ఏఐ గమ్యానికి ఆంధ్రప్రదేశ్ స్వాగతం పలుకుతోంది.

ఏఐ హబ్ కు శంకుస్థాపన:

స్వచ్ఛమైన గ్రీన్ ఎనర్జీ తో కూడిన కంప్యూటింగ్, కనెక్టివిటీ, కవరేజ్ ఒకే చోట.



శ్రీ నారా లోకేష్
గౌరవనీయులైన ఐటీ మంత్రి ఆంధ్రప్రదేశ్

శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్
గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి

శ్రీ నారా చంద్రబాబు నాయుడు
గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ నరేంద్ర మోదీ
గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి

శ్రీ అశ్వినీ వైష్ణవ్
గౌరవనీయులైన కేంద్ర రైల్వే; ఇన్ఫర్మేషన్ & సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ; ఎలక్ట్రానిక్స్ & సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ

శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు
గౌరవనీయులైన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

adaniconnex Your Growth. Our Priority. | Google Cloud | nxtra by airtel



విశాఖ నగరం ఏఐ హబ్ గా ప్రపంచ వేదిక పైకి అడుగుపెడుతోంది. నెక్స్ట్ లెవెల్ ఏఐ, హైపర్ స్కేల్ క్లౌడ్ సామర్థ్యాలతో ఈ హబ్ సిద్ధం అవుతోంది. హరిత ఇంధనం తో నడిచే హై డెన్సిటీ కంప్యూటింగ్, అత్యుత్తమ స్థాయి కనెక్టివిటీ, ఇతర మౌలిక సదుపాయాలు ఈ ఏఐ హబ్ సొంతం. ఈ భారీ పెట్టుబడి తో డిజిటల్ మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణలకు కేంద్రంగా ఏపీ మారుతుంది.

**రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి | 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్**

- హరిత విద్యుత్ తో నడిచే మౌలిక సదుపాయాలు
- ఏఐ క్లౌడ్ వర్క్‌లోడ్ కోసం అత్యుత్తమ కనెక్టివిటీ
- ఏపీకి ఉద్యోగాలు – నైపుణ్యాలు – ఆవిష్కరణలు

| | | |
|---|---|---|
| శంకుస్థాపన **కార్యక్రమం** | మంగళవారం **28, ఏప్రిల్, 2026.** ఉదయం **9.30** గంటల నుంచి. | **వేదిక:** తర్లువాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ |

**#ChooseSpeedChooseAP**


సోమవారం కూర్మనాధుని సేవలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

# ఆదిత్యుని సన్నిధిలో ఉపరాష్ట్రపతి

## శ్రీకూర్మనాథుని సేవలో పాల్గొన్న రాధాకృష్ణన్

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నివాసంలో ఆత్మీయ విందు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ జిల్లా పర్యటన సోమవారం ఆధ్యాత్మికంగా, అత్యంత ఆత్మీయంగా సాగింది. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడంతో పాటు కేంద్ర మంత్రితో ఉన్న పాత అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ముందుగా డచ్ బంగ్లా హెలిప్యాడ్ వద్ద ఉపరాష్ట్రపతికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, డీఐజీ గోపీనాథ్ జెట్టి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. అక్కడి నుండి మిల్లు జంక్షన్ మీదుగా కాన్వాయ్‌లో నేరుగా శ్రీకూర్మ క్షేత్రానికి చేరుకున్నారు. లోకైక ఏకైక కూర్మ రూప క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అరసవల్లిలో ఆశీర్వచనం:** అనంతరం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ నేతృత్వంలో పూర్ణకుంభంతో స్వాగతం లభించింది. అంతరాలయంలో స్వామివారిని దర్శించుకున్న ఆయనకు వేద మంత్రోచ్చారణల మధ్య తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన ఇంద్ర పుష్కరిణిలో జరుగుతున్న నూతన నిర్మాణ పనులను స్వయంగా వెళ్లి దగ్గరుండి పరిశీలించారు. పర్యటనలో భాగంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, నడికుదుటి ఈశ్వరరావు, మామిడి గోవిందరావు తదితరులు ఉపరాష్ట్రపతిని గౌరవపూర్వకంగా కలుసుకున్నారు.

**మంత్రి నివాసంలో ఆత్మీయ సమావేశం:** ఆలయాల దర్శనం అనంతరం ఉపరాష్ట్రపతి నేరుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పలువురు ప్రముఖులను ఆయన పలకరించారు. ఈ సందర్భంగా దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడుతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎర్రన్న సతీమణి విజయలక్ష్మిని, సోదరుడు కింజరాపు ప్రభాకరరావును ఆత్మీయంగా పలకరించారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సుమారు గంటన్నర పాటు గడిపిన ఆయన, అక్కడి నుండి నేరుగా హెలిప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్‌లో విశాఖపట్నం బయలుదేరి వెళ్లారు. ఉపరాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పర్యటన అంతా ప్రశాంతంగా ముగిసింది.


కేంద్రమంత్రి రామ్మోనాయుడు నివాసానికి ఇచ్చేసిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

# వర్సిటీలకు దిక్సూచి ఏయు

>> యూనివర్సిటీ అనుసంధానం కావాలి. మీరు ఉద్యోగం చేయడం కాదు, పది మందికి ఉద్యోగం ఇచ్చే శక్తి మీకు రావాలి దీనికి సహకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నేను ఎన్నో కార్యక్రమాలకు వెళ్లాను కానీ యూనివర్సిటీలో మీ ఉత్సాహం చూస్తుంటే ఆనందం ఆకాశాన్ని తాకుతోంది. విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్నాను. రెండు ప్రతిష్టాత్మక కార్యక్ర మాల్లో పాల్గొనేందుకు నేను విశాఖ వచ్చాను. 100 ఏళ్ల ఏయూ పండుగ ఒక చరిత్ర. రేపు ప్రపంచంలో నెంబర్ 1 టెక్నాలజీ దిగ్గజ సంస్థ గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన మరో చరిత్ర. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారంటే అది విశాఖ గొప్పతనం. గూగుల్ కంటే ముందుగానే ఏయూ ప్రపంచాన్ని విశాఖతో కనెక్ట్ చేసింది. 58 దేశాల విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారంటే రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం. ఏయూ 100 ఏళ్ల చరిత్ర ఒక బ్రాండ్. రాష్ట్ర విభజన తర్వాత కేబినెట్ సమావేశం ఏయూలో నిర్వహించాం. అదీ ఏయూ ప్రత్యేకత. 53 యూనివర్సిటీలు రాష్ట్రంలో ఉన్నాయి... అన్నింటికీ ఏయూ దిక్సూచి, లీడర్. స్వాతంత్ర్య పోరాటం కంటే ముందే ఈ యూనివర్సిటీ వచ్చింది. జైపూర్ రాజ్ విక్రమ దేవ్, గజపతి, పిఠాపురం, బొబ్బిలి రాజులు ఈ యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేశారు. వారిని మనం స్మరించుకోవడం ధర్మం, బాధ్యత. కట్టమంచి రామలింగారెడ్డి ఏయూకు మొదటి వీసీగా చేసి బలమైన పునాది వేశారు. ఆయన కూడా చిత్తూరు జిల్లా వాసే... నేనూ చిత్తూరు జిల్లా నుంచి వచ్చి వందేళ్ల ఉత్సవంలో పాల్గొన్నాను. 2వ వీసీ సర్వేపల్లి రాధాకృష్ణ దేశ రాష్ట్రపతి అయ్యారు. ఈ రోజు మన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తండ్రి సర్వేపల్లి రాధాకృష్ణ అభిమాని. ఈయనకు రాధాకృష్ణన్ అని పేరు పెట్టారు. కేవలం చదువు చెప్పడమే కాదు... తెలుగు వైభవానికి ఏయూ కృషి చేస్తోంది. విద్య, సాహిత్య, కళా రంగాల్లో ప్రముఖులను కళా ప్రపూర్ణ అవార్డుతో గౌరవిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. 'మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఏయూ నుంచే వచ్చారు. ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కూడా ఇక్కడి నుంచే వచ్చారు. ప్రపంచంలోని చాలా యూనివర్సిటీల్లో ఇక్కడ చదువుకుని వెళ్లిన వారు ప్రొఫెసర్లుగా చేస్తున్నారు. న్యాక్ ఏ ప్లస్ ప్లస్‌ను ఏయూ సాధిస్తోంది. ఎన్ఐఆర్ఎఫ్‌లో 41వ ర్యాంక్, పబ్లిక్ సెక్టార్‌లో 5వ ర్యాంక్‌లో ఉంది. అన్ని యూనివర్సిటీల్లో విద్యాశాఖామంత్రి, గవర్నర్ ప్రతిభ ఉన్నవారిని వీసీలుగా ఎంపిక చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా వారిని అభినందిస్తున్నాను. యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెట్రాలజీతో ఎంఓయూలు కుదుర్చుకున్నాం. నాకు 76 ఏళ్లయినా.. నేను 26 ఏళ్ల యువకుడిలానే ఆలోచిస్తాను. ఒకప్పుడు మనం ఐటీ ప్రారంభించాం హైటెక్ సిటీ కట్టాం. నాలెడ్జ్ ఎకానమీకి దోహదం చేశాం. నేడు డేటా సెంటర్, ఏఐ, క్వాంటం తీసుకొచ్చాం. వీసీని కోరుతున్నా... ఏయూకు బ్రాండ్ ఉంది. మీరు అడిగితే ప్రపంచంలోని చాలా యూనివర్సిటీలు మీతో ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి చదువు. చదువుతో ప్రపంచాన్ని జయించే ఆత్మవిశ్వాసం వారికి వస్తుంది. ఏయూ చాలా సుందరమైన ప్రాంతం. ఒత్తిడి ఉన్నప్పుడు సముద్ర తీరంలో కాసేపు నడిస్తే సేదతీరుతారు' అని సీఎం అన్నారు. ఏయూ అభివృద్ధికి రూ.500 కోట్లు'ఏయూలో చదువుకునే వారంతా అదృష్టవంతులు. ఇక్కడ చదువుకుంటే ఎంత బావుటుందో అనే ఆలోచన మళ్లీ నాకూ వస్తోంది. ఉపకులపతికి లక్ష్యం నిర్దేశిస్తున్నాం... ఏయూ దేశంలో యూనివర్సిటీల్లో టాప్5 జాబితాలో ఉండాలనేది నా ఆకాంక్ష. ప్రపంచంలో 100 అత్యుత్తమ యూనివర్సిటీల్లో ఆంధ్ర యూనివర్సిటీ ఉండాలి. ఈ స్థాయిలో అభివృద్ధి చేయాలంటే నిధులు కావాలి. అందుకే రూ.500 కోట్లను ఆంధ్ర యూనివర్సిటీకి ఇస్తాం. రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ వస్తుంది. ఒక్కో విద్యార్థి ఒక్కో రూపాయి చొప్పున సాయం అందించినా చాలు. ఏయూ పూర్వ విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధ్యమే అవుతుంది. ఏయూ వందేళ్ల చరిత్ర రోజున చెప్తున్నా... రాబోయే వందేళ్లలో ఏయూ మరో చరిత్ర సృష్టిస్తుంది... బెస్ట్ బ్రాండ్ క్రియేట్ చేస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రాన్ని పునర్ నిర్మించేందుకు ముందుకొచ్చాం. తెలుగుజాతి పునర్వైభవానికి ప్రధాని మోదీ మనకు సహకరిస్తున్నారు. వారి సంకల్పం వికసిత్ భారత్ 2047. మన లక్ష్యం స్వర్ణాంధ్ర 2047. 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ 1 జాతిగా తెలుగు జాతి ఉండాలనేది మా సంకల్పం. మా సంకల్ప జైత్ర యాత్ర ఏయూ నుంచే ప్రారంభం కావాలి. పని చేసే బాధ్యత మాది, సహకరించే బాధ్యత మాది... దాన్ని నిరూపించుకునే బాధ్యత మీదే' అని విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గవర్నర్ అబ్దుల్ నజీర్, ఒడిశా గవర్నర్ హరిబాబు, కేంద్ర మంత్రులు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్, మాజీ క్రికెటర్ సచిన్, దర్శకుడు త్రివిక్రమ్, మంత్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గొప్ప పరిశోధనా కేంద్రంగా ఏయు

>> నాయకత్వం విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని కొనియాడారు. అలాగే జైపూర్ మహారాజు విక్రమ్ దేవ్ వర్మ, విజయనగరం మహారాజులు, బొబ్బిలి ఇతర సంస్థానాల సహకారాన్ని గుర్తుచేశారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, కేవలం డిగ్రీలు సాధించడం సరిపోదని, కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయం బోధనా కేంద్రంతో పాటు పరిశోధనా కేంద్రంగా మారాలని, పరిశోధనలు క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా ఉండాలని ఆకాంక్షించారు. పేటెంట్లపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్యూర్ సైన్సెస్‌పై ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతోందని అన్నారు. 202526 నాటికి దేశంలోనే అత్యధిక పెట్టుబడులను ఆకర్షించిన రాష్ట్రంగా ఏపీ నిలిచిందని పేర్కొన్నారు. వైఫల్యాలకు కుంగిపోకుండా, క్రమశిక్షణతో లక్ష్యం వైపు సాగాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సచిన్ టెండూల్కర్ తన 100వ సెంచరీ కోసం ఎదురుచూసిన పద్ధతిని ఉదాహరణగా చూపుతూ, ఓపిక ఆత్మవిశ్వాసం విజయానికి మూలసూత్రాలని వివరించారు. సమయాన్ని సరిగ్గా నిర్వహించే వారే విజేతలుగా నిలుస్తారని ఉద్ఘాటించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తో కలిసి మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, జిఎంఆర్ సంస్థ ఫౌండర్, ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు, బి.వి.ఆర్.మోహన్ రెడ్డి, సత్యనారాయణ, ప్రొఫెసర్ ఎం.ఆర్.మాధవ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ లకు ఎక్స్‌లెన్సీ అవార్డుతో పాటు శతాబ్ది వేడుకల జ్ఞాపికలను అందజేశారు.


సోమవారం శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లిఖార్జున ఆలయం వద్ద తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

# మల్లన్న ఆలయంలో మంత్రి పొన్నం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్27,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం రవాణా మరియు బిసి వేల్ఫర్ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం.శ్రీనివాసరావు,ఏఈఓ వెంకటేశ్వరరావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు,శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను, శ్రీశైల చరిత్ర పుస్తకంను ఈఓ శ్రీనివాసరావు అందజేసారు.

# ముందుగానే నైరుతి రుతుపవనాలు

>> ముందుగానే రావడం వల్ల వేడిమి నుంచి ఉపశమనం లభించడమే కాకుండా, నేలలో తేమ పెరిగి విత్తనాల విత్తకానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. నీటి వనరులపై ఒత్తిడి తగ్గి, వ్యవసాయ కార్యకలాపాలు వేగవంతం కావచ్చు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఇది ఊరటనివ్వనుంది.అయితే, నైరుతి రుతుపవనాల రాకపై భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డీ) ఇంకా అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. మే మధ్యలో తమ అంచనాలను వెల్లడించనున్నట్లు ఐఎమ్‌డీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు.

# పట్టాలు తప్పిన వందేభారత్

>> డంతో స్పీడ్‌కూడా ఎక్కువగానే ఉంటుంది. ప్లాట్‌ఫామ్ సమీపంలోకి వస్తున్న సమయంలో వందేభారత్‌కోచ్‌లలో ఒకదాని చక్రాలు పట్టాలు తప్పాయి. డైమండ్‌క్రాసింగ్‌వద్దనే ఈ ఘటన జరిగింది. అయితే యుద్ధప్రాతిపదికన ఈ క్రాసింగ్‌ను మరమ్మతుచేసి పునరుద్ధరించారు. పూణెస్టేషన్‌లో యార్డు రీమోడలింగ్‌పనులు జరుగుతుండటంతో క్రాసింగ్ కొంతమేర వంగింది. అంతేకాకుండా వెంటనే సరిచేసి ప్రయాణాలకు అనువుగా మార్చినట్లు అధికారులు తెలిపారు. పట్టాలు తప్పిన కోచ్‌నుంచి ప్రయాణీకులు దిగి సమీపంలోని ప్లాట్‌ఫామ్‌పైకి పరుగులుపెట్టారు.

# ఆంధ్రా విశ్వవిద్యాలయం ఒక ఎమోషన్..

>> ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆంధ్ర యూనివర్సిటీ ఒక పేరు మాత్రమే కాదు.. వందేళ్ల చరిత్ర. 2014లో రాష్ట్రం విడిపోయింది. కట్టుబట్టలతో మెడపట్టి మనల్ని బయటకు గెంటేశారు. రాజధాని లేదు, సచివాలయం లేదు, అసెంబ్లీ లేదు, ముఖ్యమంత్రి కూర్చోవడానికి కుర్చీ లేదు. ఆ రోజు ఆంధ్రప్రదేశ్ కు ఉన్నవి రెండే. ఒకటి ఆంధ్ర యూనివర్సిటీ, రెండు మన బ్రాండ్ సీబీఎన్. రాష్ట్ర విభజన తర్వాత కేబినెట్ మీటింగ్ పెట్టుకోవడానికి ఒక హాల్ కూడా లేదు. ఆ రోజు మొదటి కేబినెట్ మీటింగ్ ఆంధ్ర యూనివర్సిటీలో పెట్టుకున్నాం. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మొదటి అసెంబ్లీ సమావేశాలు కూడా ఏయూలోనే నిర్వహించారు. దేశంలోనే అత్యంత ప్రాచీన యూనివర్సిటీల్లో ఏయూ ఒకటి. స్వతంత్రం రాకముందు తెలుగు ప్రజలు పోరాడి ఆంధ్ర యూనివర్సిటీ సాధించుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీకి ఎన్నో రికార్డ్స్ ఉన్నాయి. భాషాప్రయుక్త రాష్ట్రాల్లో మొదటిది ఆంధ్ర రాష్ట్రం. తెలుగు ప్రజల కోసం మనం యూనివర్సిటీని ఏర్పాటుచేసుకోవడం జరిగింది. నేను కార్నెగీ మెలన్ యూనివర్సిటీ, స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నాను. ఈ రోజు ఇక్కడ మిమ్మల్ని చూసి అసూయ పడుతున్నాను. ఆంధ్ర యూనివర్సిటీలో చదివి ఉంటే ఎంతో బాగుండేదని. ఆంధ్ర యూనివర్సిటీ చరిత్ర వెనుక ఎంతో మంది త్యాగం ఉంది. మానసిక వికాసం మానవ జీవితానికి అత్యున్నత లక్ష్యంగా ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారు. సీఆర్ రెడ్డి మొదటి వైస్ ఛాన్స్‌లర్ గా ఒక క్లియర్ డైరెక్షన్ మనకు అందించారు. తర్వాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వైస్ ఛాన్స్‌లర్ గా పనిచేశారు. ఆయన విజన్, స్పీడ్, కమిట్ మెంట్ ఆంధ్ర యూనివర్సిటీకి బలమైన పునాది వేసింది. ఎంతోమంది దాతలు ఏయూ అభివృద్ధికి సహకరించారు. భారతదేశానికే గర్వకారణంయూనివర్సిటీని సాధారణంగా విశ్వవిద్యాలయం అంటారు. కానీ మన ఆంధ్ర యూనివర్సిటీని ఆంధ్ర విశ్వకళా పరిషత్ అంటారు. ఇది అకడమిక్ విద్య, లిబరల్ ఆర్ట్స్ సమ్మిళితం. దీనికి మంచి ఉదాహరణ త్రివిక్రమ్ శ్రీనివాస్ గారు. మన ఏయూ నుంచి ఎమ్మెస్సీ న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు ప్రఖ్యాత సినీ దర్శకులుగా ఆయన ఎదిగారు. ఆంధ్ర యూనివర్సిటీ చిహ్నం దగ్గర నుంచి కోర్సుల వరకు అన్నీ స్పెషల్. ఉన్నత విద్యలో భిన్నమైన ప్రోగ్రామ్స్ ను అందిస్తోంది ఆంధ్ర యూనివర్సిటీ. ఏయూలో 7 అనుబంధ కళాశాలలతో కలిపి 68 అకడమిక్ విభాగాలు ఉన్నాయి. మొత్తం 121 అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులతో పాటు వివిధ పరిశోధనా కార్యక్రమాలు అందిస్తున్నారు. అదేవిధంగా ఏయూకి 304 అనుబంధ కళాశాలలు ఉన్నాయి. సుమారు 85,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 56 దేశాల నుండి వచ్చిన సుమారు 1050 మంది విదేశీ విద్యార్థులు కూడా ఉన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఏపీకి మాత్రమే కాదు.. భారతదేశానికి గర్వకారణం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# గంజాయి కేసులో 27 మందికి జైలు

>> ప్రాంతాల్లో చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ వుంటారు. అదేవిధంగా దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలో 1.620 కేజీల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసులో పోలీసుల కథనం ప్రకారం మంగళగిరి, విజయవాడ, దుగ్గిరాల, కాజా, అమరావతి ప్రాంతాలకు చెందిన యువకులు గంజాయి వినియోగానికి అలవాటు పడి, ఆర్థిక అవసరాల కోసం గంజాయి వ్యాపారం ప్రారంభించారని తెలిపారు.ఈ ముఠాకు చెందిన నిందితులు ఒడిశా రాష్ట్రం, రాయగడ ప్రాంతం నుండి గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్రయిస్తూ ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన మంగళగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం , మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ , దుగ్గిరాల ఎస్సై వెంకట రవి , పోలీస్ సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ అభినందించారు.

# న్యూజిలాండ్‌తో కీలక ఒప్పందం

>> గోయల్ అన్నారు. "ఇది న్యూజిలాండ్‌కు భారతీయ ఎగుమతులకు 100 శాతం సుంకరహిత ప్రవేశాన్ని కల్పిస్తుంది. ఈ దూరదృష్టి గల ఒప్పందం భారతదేశంలోకి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సులభతరం చేస్తుందని గోయల్ అన్నారు.

**రైతులు, యువత, స్టార్టప్‌లకు చాలా మేలు: ప్రధాని మోడీ:** భారత్-న్యూజిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'భారత్ న్యూజిలాండ్ భాగస్వామ్యంలో ఈరోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవం తం చేస్తుంది. ఇది మనమధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశయా లను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యు వత, మహిళలు, ఎంఎస్ఎంఇలు, చేతివృత్తులవారు, స్టార్టప్‌లు, విద్యా ర్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది.

# విద్యుత్ కొనుగోలు ఛార్జీలు రూ.4.60కి తగ్గింపు!

>> చర్యలన్నింటి పైనా అధికారులు దృష్టి పెట్టాలి. విద్యుత్ రంగంలో ఏయే దేశాల్లో ఎలాంటి కొత్త ఆవిష్కరణలు అమలు అవుతున్నాయో అధ్యయనం చేయాలి. ఈ ఏడాది చివరి నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 4.60కు తగ్గించాలి. ఈ దిశగా విద్యుత్ శాఖాధికారులు దృష్టి సారించాలి. విద్యుత్ రంగంలో సహా ఏ రంగంలో నైనా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలకు మేలు చేయాలంటే టెక్నాలజీ వినియోగం అత్యంత అవసరం. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ నిరంతరం గుర్తు చేసుకోవాలి. విద్యుత్ లో రీసెర్చ్ అండ్ అనాలసిస్ కు పెద్ద పీట వేయాలి. దీని కోసం ట్రాన్స్ కో, జెన్కో వంటి సంస్థలు తమకున్న సీఎస్సార్ నిధులు కేటాయించాలి. పొల్యూషన్ తగ్గేలా... పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాలి. 2028 29 నాటికి సగాని పైగా విద్యుత్ ఉత్పత్తి రెన్యూవబుల్ ఎనర్జీ ద్వారా వచ్చేలా చూడాలి. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 52396 సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు ఇచ్చాం. దీన్ని మరింత వేగవంతం చేయాలి. ఇకపై ప్రతి నెల2 లక్షల పీఎం సూర్య ఘర్ కనెక్షన్లు ఇచ్చేలా చూడాలి. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 2.94 లక్షల కనెక్షన్లు ఇచ్చాం. మొదటి విడత పీఎం కుసుమ్ పథకాన్ని డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలి. ఇక ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, కొనుగోళ్లపై పెద్ద ఎత్తున ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్, ట్రాన్సుకో, జెన్కో, వివిధ డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పలువురు పోలీసులపై వేటు

**అనంతపురంక్రైమ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన హనీ ట్రాప్ కేసులో నలుగురు పోలీసు ఉద్యోగాలు ఊడాయి. ఓ ఎస్ఐ తోపాటు ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. మరో సిఐకి డీఐజికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దందాలో ముఠాగ్యాంగ్ తో సం బంధాలు కలిగి వారికి సంపూర్ణ సహకారాలు అందించడంతోపాటు సెటిల్మెం ట్లు, దందాలకు తెరలేపిన పోలీసు అధికారులు సిబ్బందిపై ఉన్నతా ధికారులు కొరడా ఝుళిపించారు. దీంతో అనంతపురం జిల్లాలో పెద్ద దుమారం జరిగింది. ఇందులో రాప్తాడు శ్రీహర్షను, అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్, ఇటుక లపల్లి కానిస్టేబుల్ దేవలా నాయకులు సర్వీసు నుండి పూర్తిగా తొలగిం చేసినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. అలాగే అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ రాంబాబు, కానిస్టేబుళ్ల దేవేంద్ర, జయరాం నాయక్ ను పోలీసు అధికారులు సస్పెండ్ చేశారు. అనంతపురం రూరల్ సీఐ శేఖర్ ను డిఐజి కి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్రీ టౌన్ సీ ఐ రాజేంద్రనాథ్ యాదవ్‌ను విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఆయనను వేకెన్సీ రిజర్వుడుకు పంపారు. ఈ కేసులో ఇప్పటిదాకా 5 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇప్పటి దాకా బాధితులు ఉండి రాబట్టిన సమాచారం మేరకు నిం దితుల నుండి 13 లక్షల రూపాయలతోపాటు, రెండు కత్తులు, ఆరు సెల్ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు. హనీ ట్రాప్ కేసులో పోలీసు శాఖ అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హనీట్రాప్ ముఠాను నడిపించిన రంగమ్మనాయుడుతో అత్యంత సన్నిహితంగా మెలిగిన పోలీసులకు ఉద్యోగాల నుండి తొలగించడంతో పోలీ సువర్గాల్లో ప్రకం పనలు చోటు చేసుకున్నాయి. నిందితులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటంతో పాటు శ్రీహర్ష, సీఐ బాధితుల ఫిర్యాదును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించినట్లు తేలడంతో రాప్తాడు. సీఐ శ్రీహర్షను ఉద్యోగం నుంచి తొలగిస్తూ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఆ శాఖ పై ప్రజలకు నమ్మకం ఏర్పడిందని చెప్పవచ్చు. హనీట్రాప్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న రంగమ్మ అలియాస్ చిన్ని, మల్లీశ్వరి, ఉమాదేవిలతో వీరు సన్నిహితంగా ఉన్నట్లు విచారణలో తేలింది. నిందితుల ఖాతాల నుంచి సీఐ, కానిస్టే బుళ్ల ఖాతాలకు రూ.లక్షల్లో నగదు బదిలీ అయినట్లు రూఢీ అయ్యింది. బెంగ ళూరు జాతీయ రహదారి వెంబడి ఓ రెస్టారెంట్ కేంద్రంగా వీరు పంచాయి తీలు జరిపినట్లు వీడియో, ఆడియో ఆధారాలను విచారణాధికారులు సేకరించారు. అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శిక్షణ ఎస్పీ అశ్విన్, తాడిపత్రి ఏఎస్పీ రోహిత కు మార్ పూర్తి స్థాయిలో విచారించి ఉన్నతాధి కారులకు నివేదిక సమర్పించారు. దీంతో పోలీసు అధికారులు కుపీ లాగారు. అనంతపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో హనీట్రాప్‌నకు గురైన కొందరు బాధితులు ఫిర్యాదు చేయడంతో అక్కడి ఎస్సై రాంబాబు నిందితులకు అనుకూలంగా పంచాయితీ చేసినట్లు విచారణలో తేలింది. కొందరు మహిళల నుంచి రాంబాబు డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలూ వచ్చాయి. ఈ విషయం ఉన్నతాధికారుల విచా రణలో నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. రహస్య విచారణ దర్యాప్తు వేగవంతంతో సాగడంతో ఇంకా ఈ ఉచ్చు ఎవరి పైన చుట్టుకుంటుందోనని పోలీసు వర్గాలు భయాందోళనకు గురవుతున్నారు. ముఠా సభ్యులతో పోలీసులు అధికారులు మాట్లాడిన కాల్ రికార్డులు, ఫోన్ సంభాషణతో అధికారులు కూపి లాగి దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిగినట్లు అవగతమవుతోంది. అలాగే ఇప్పటిదాకా ధైర్యం చేసి 20 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఇప్పటిదాకా ఒక కోటి నాలుగు లక్షల రూపాయల మేరకు ముఠా సభ్యులు బాధితుల నుండి బలవంతంగా గుంజేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. డబ్బులు లేని పక్షాన వారి వద్ద నుండి బలవంతంగా రాయించుకున్న ప్రాంసరీ నోట్లను అధికారులు చించేసినట్లు తెలుస్తోంది. మరోవైపు బిజెపి, టిడిపి వైసిపి పార్టీలకు చెందిన కొం దరు నిందితులతో మూలాఖత్ అయి పెద్దఎత్తున అక్రమాలకు, దందాలకు, పాల్పడిన ఆయా పార్టీల అధిష్టానం ఉద్వాసన పలకడం జోరుగా చర్చలు సాగుతున్నాయి.

**హనీట్రాప్ కేసులో సంచలన నిర్ణయం**
**ఒక హెడ్, ఇద్దరు కానిస్టేబుళ్లు డిస్మిస్, మరో సిఐ డిఐజికి అటాచ్**
**ఓ ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్**
**సిఐ శ్రీహర్ష సర్వీసు నుండి తొలగింపు**

# శేషాచలం అగ్నిప్రమాదంపై డి.సిఎం పవన్ ఆరా

>> ప్రమాదం గురించి తెలిసిన వెంటనే యాంటి ఫైర్ స్క్వాడ్ సిబ్బంది 20 మంది, పోలీసులు, మరో 10మంది టీటీడీ సిబ్బంది మంటలను అదపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారని, సోమవారం మధ్యాహ్నంమంటలు పూర్తిగా అదుపులోకి వస్తాయని అటవీ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ యాంటి రెడ్ శాండర్స్ స్క్వాడ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ కి వెళ్లిన సమయంలో అనుమానాస్పద చర్యలపై ఓ కన్నేసి ఉంచాలి. జూన్ చివరి వరకు ఉండే వేసవిలో అటవీ ప్రాంతంలో సంభవించే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

## వారం - వర్జ్యం

28-04-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, భరణి కార్తె
ద్వాదశి సా.6.55
ఉత్తరఫల్గుణి రా.10.38
వర్జ్యం : లేదు
దు.ఉ.8.16-ఉ.9.07,
2)రా.11.31-రా.12.22
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్యక్రమాలను పూర్తిచేయగలుగుతారు. సమావేశాలలో పాల్గొంటారు.

**వృషభం:** ఉద్యోగాలలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. బంధువులనుండి ఆసక్తికరమైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో సొంతనిర్ణయాలు తీసుకోవడం మంచిది. సంతానపరంగా పురోగతి ఉంటుంది.

**కర్కాటకం :** జీవితభాగస్వామి సలహాతో నూతనకార్యక్రమాలుకు శ్రీకారంచుడతారు. వాహనాల విషయంలో జాగ్రత్త.

**సింహం:** సంగీత, సాహిత్య, కళా రంగములలోని వారికి అనుకుల కాలము. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య :** ప్రతి చిన్నవిషయానికి భావోద్రేకాన్ని కలిగిఉంటారు. సహచరవర్గానికి సహాయం అందిస్తారు.నూతన విద్యావకాశాలు కలవు.

**తుల :** బాధ్యతలు అధికమవుతాయి. అండగా నిలిచేవారు, సహాయసహకారాలు అందించేవారు కరువవుతారు.

**వృశ్చికం:** మానసికంగా కృంగిపోరు. ఆత్మస్థైర్యంతో నమన్యలతో నమరం సాగిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**ధనుస్సు:** ఆర్థికంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. కొత్త పెట్టుబడులకు అనుకూలమైన కాలం కాదు.

**మకరం:** మాటమీద నిలబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదించగలుగుతారు. ఉద్యోగులకు స్థానచలనం కలదు.

**కుంభం:** ఫైనాన్స్ రంగంలోని వారికి అనుకూలకాలం కాదు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. బంధువుల కలయిక.

**మీనం :** ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతాయి. సంతానం యొక్క పురోభివృది పైన శ్రద్ధవహించవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 87 పేజీలు: 12 వెల: 6.50

బెంగాల్‌లో ముగిసిన ఎన్నికల ప్రచారం

హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తాం: ఇరాన్

## ఆంధ్రా విశ్వవిద్యాలయం ఒక ఎమోషన్..




### ఫిజిక్స్ నుంచి పాలిటిక్స్ దాకా వర్సిటీకి ఒక ప్రత్యేకమార్క్

### ఇలాంటి ప్రాచీన వర్సిటీ అపూర్వం

### ఎయు శతాబ్ది వేడుకల్లో మంత్రి లోకేష్

**విశాఖపట్నం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఆంధ్ర యూనివర్సిటీ ఒక ఇన్ స్టిట్యూషన్ మాత్రమే కాదని, తనలాంటి వారికి ఒక ఎమోషన్ అని, ఏయూ ఏపీకి మాత్రమే కాదు.. భారతదేశానికే గర్వకారణమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ఈ రోజు ఒక గర్వ కారణమైన, చరిత్రాత్మక సందర్భం. శతాబ్ద కాలంగా వెలుగొందుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం గొప్పదనాన్ని జరుపుకునేందుకు మనం అందరం ఇక్కడకు వచ్చాం. ఆంధ్ర యూనివర్సిటీ ఒక ఇన్ స్టిట్యూషన్ మాత్రమే కాదు నాలాంటి వారికి ఒక ఎమోషన్. తరతరాలుగా మన మనస్సుల్లో మెదులుతోంది. భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్‌కి హృదయపూర్వక స్వాగతం పలకడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మీ సేవాగుణం, నిష్ఠ,ప్రజాసేవ పట్ల మీ అంకితభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తోంది. అదేవిధంగా ఏపీ గవర్నర్, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఛాన్స్‌లర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కి కూడా హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాం. మీ మార్గదర్శకత్వం, నాయకత్వం ఈ గొప్ప సంస్థను మరింత బలపరుస్తోంది. అదేవిధంగా లక్షలాది హృదయాలను గెలుచుకున్న మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. క్రమశిక్షణ, అంకితభావానికి, ప్రతిభకు ఆయన నిదర్శనంగా నిలుస్తారు. దార్శనిక నేత, గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం. విద్యే అభివృద్ధికి పునాది అని ఆయన విశ్వసిస్తారు. వేదికపై ఉన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఒడిశా గవర్నర్ హరిబాబుకి, ఇక్కడకు విచ్చేసిన ఇతర >>2

# వర్సిటీలకు దిక్సూచి ఎయు




సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్లు అబ్దుల్ నజీర్, హరిబాబు, కేంద్రమంత్రులు పెమ్మసాని, రామ్మోహన్‌నాయుడు, సిఎం చంద్రబాబు తదితరులు

### యువత జాబ్ సీకర్స్‌కాదు.. క్రియేటర్లు కావాలి

### గూగుల్ డేటా సెంటర్‌తో విశాఖకు కొత్తచరిత్ర

### ఎయు అభివృద్ధికి రూ.500కోట్లు

### వర్సిటీ శతాబ్దివేడుకల్లో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** యూనివర్సిటీలు డిగ్రీలు ఇచ్చే విద్యా కేంద్రాలు మాత్రమే కాదని సమాజాన్ని ప్రభావితం చేసే ఆవిష్కరణలకు వేదిక కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. యూనివర్సిటీలు జాతీయ ఆస్తులని, వాటిని కాపాడుకోవాలని అన్నారు. విశాఖలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పాల్గొన్నారు. యూనివర్సిటీలో రూ.64 కోట్లతో చేపట్టిన ఏయూ ఐ ఫ్యాక్టరీ, నెట్వర్క్ సెంటర్‌ను ప్రారంభించారు. మరో రూ.112 కోట్లతో 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్, కాన్వకేషన్ హాలుతో పాటు మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలివిద్యార్థులు, పూర్వ విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా రోజులు మారాయి.. సాధారణ మనుషులు అసాధారణ శక్తిగా మారే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "నాలెడ్జ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లపై యువత దృష్టి పెట్టాలి. పారిశ్రామిక రంగానికి >>2

## గొప్ప పరిశోధనా కేంద్రంగా ఎయు

### ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

**విశాఖపట్నం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వ్యందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ఆకాంక్షి ంచారు. సోమవారం ఆంధ్ర విశ్వవిద్యా లయంలో జరిగిన శతాబ్ది వేడుకల ముగింపు ఉత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ గురువులందరికీ నా వందనాలని, వారి మార్గదర్శకత్వం వల్లనే నేను ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం తనకు బలమైన పునాదిని అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడిన మహానుభావులను స్మరించుకున్నారు. సి. ఆర్.రెడ్డి దార్శనికత, సర్వేపల్లి రాధాకృష్ణన్ >>2

## ఇన్ఫోసిస్‌కు విశాఖలో 20 ఎకరాలు

**విజయవాడ,ఏప్రిల్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్‌కు విశాఖపట్నంలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు రూ. 750 కోట్ల భారీ పెట్టుబడితో ఇన్ఫోసిస్ తన కేంపస్‌ను ఇక్కడ విస్తరించనుంది. ఈ కొత్త కేంపస్ ద్వారా ప్రారంభ దశలోనే సుమారు 7 వేల మంది సాఫ్ట్‌వేర్ నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ, ఐటీఈఎస్ కేంపస్ ద్వారా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, బిజినెస్ ప్రాసెస్ రంగాల్లో విశాఖ గ్లోబల్ సెంటర్‌గా మారనుంది. ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ బ్రాండ్ రాకతో స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటమే కాకుండా, మరిన్ని అనుబంధ సంస్థలు విశాఖ వైపు చూసే అవకాశం ఉంది.

# పెట్రోలు కొరత రానివ్వొద్దు

### కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు

### ఆయిల్ కంపెనీలు తమ పాలసీలు మార్చుకోవాలి

### పరిస్థితిపై ప్రతి 3గంటలకు నివేదిక ఇవ్వండి

### ఇంధన సంక్షోభంపై సిఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష

**విజయవాడ,ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్యకు సంబంధించి అత్యవసరంగా సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. డిమాండ్‌కు తగిన సప్లయ్ ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. సమస్యను చక్కదిద్దేందుకు టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయిల్ కంపెనీలు అప్పటికప్పుడు పాలసీలు మార్చి ఇబ్బంది పెడితే ఎలా అంటూ ఆవేశపడ్డారు. వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని సీఎం సూచించారు. సమస్య పరిష్కారానికి నిన్న రాత్రి నుంచి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై వివరణ కోరిన సీఎం చంద్రబాబు.సోమవారం సాయంత్రానికి మెజారిటీ ప్రాంతాల్లో సాధారణ స్థితి ఏర్పడుతుందని అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పెట్రోల్, డీజిల్ ముఖ్యమంత్రికి వివరించారు.సరఫరాలో సాధారణ పరిస్థితిని తెచ్చేందుకు అధికారులు, ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉదయం డిస్పాచ్ సెంటర్ల నుంచి వెళ్లిన ఆయిల్ ట్యాంకర్లు ఈ రోజు సాయంత్రం వరకూ రిటైల్ బంకులకు చేరుకుంటాయని తెలిపిన ఆయిల్ కంపెనీల ప్రతినిధులు స్వయంగా కలెక్టర్లు, ఎస్పీల పర్యవేక్షణలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయిల్ సరఫరా జరిగేలా చూడాలని అన్నారు.కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పరిస్థితులపై ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి ప్రతీ 3 గంటలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా అధికారులు స్పందించాలని ముఖ్యమంత్రి సూచించారు.సంబంధించిన అంశంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.సమస్య 3 రోజుల క్రితమే గుర్తించామని అధికారులు చెప్పారు. అలాంటప్పుడు గుర్తించినప్పుడు పరిస్థితిని ఎందుకు చక్కదిద్దలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తలెత్తడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీలు రిటైల్ ఔట్ లెట్లకు ఇంతకు మందులా క్రెడిట్ ఇవ్వట్లేదని అధికారులు తెలిపారు. క్రెడిట్ ఎందుకు ఇవ్వట్లేదని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించారు. కంపెనీలు, రిటైల్ ఔట్‌లెట్ల మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు.ప్రజల్ని, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతుల విషయంలో పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అయిల్ కంపెనీల అసంబద్ధ నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడితే సహించేది లేదని తేల్చిచెప్పారు. ప్రజల నిత్యావసరాలకు సమస్య తలెత్తిన తర్వాత ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో తనకు నివేదికలు ఇవ్వడం కాదని ఫలితాలు చూపించాలని స్పష్టం చేశారు. ప్రైవేటు ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ఎటువంటి జాప్యం లేకుండా ఆయిల్ ట్యాంకర్లు చేరుకునే విధంగా చూడాలని ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రెవెన్యూ,పోలీస్, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్‌ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సీఎం ఆదే శించారు. అగ్రి, ఆక్వా సాగు అవసరాలు కూడా పెరిగాయని వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని స్పష్టం చేశారు. ప్రతీ బంక్ దగ్గర రెవెన్యూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడా బ్లాక్ అమ్మకాలు జరగడానికి వీల్లేదన్నారు. ఇవాళ్టికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని సీఎం చంద్రబాబు నిర్దేశించారు.

## ముందుగానే నైరుతి రుతుపవనాలు

### రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

**ప్రభాతవార్త విశాఖపట్నం:** ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందుగానే ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు వెలువ డుతున్నాయి. దీని వల్ల మండే ఎండల నుంచి ఉపశమనం లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఊరటనిచ్చే పరిస్థితులు ఏర్పడనున్నాయి. సాధారణంగా జూన్ 1న కేరళ తీరాన్ని తాకే రుతుపవనాలు, ఈసారి మే 25 నాటికే చేరుకునే అవకాశముందని యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియంరేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్స్ వెల్లడించింది. ఈ పరిస్థితి కొనసాగితే ఆంధ్రప్రదేశ్‌లో కూడా రుతుపవనాలు ముందుగానే ప్రవేశించే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. గత సంవత్సరం మే 24న కేరళలోకి వచ్చిన రుతుపవనాలు, మే 26 నాటికే రాష్ట్రానికి విస్తరించాయి. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 200కు పైగా మండలాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి. దీంతో విద్యుత్ అంతరాయాలు, డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రుతుపవనాలు >>2



## పట్టాలు తప్పిన వందేభారత్

### పుణే స్టేషన్ సమీపంలో దుర్ఘటన

### ప్రయాణీకులంతా క్షేమం

**పూణె ఏప్రిల్ 27:** ముంబయి షోలాపూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. పూణె రైల్వేస్టేషన్‌లోకి ప్రవేశిస్తున్న సమయంలోనే ఈ దుర్ఘటన జరిగింది. అయితే ప్రయాణీకులెవ్వరికీ గాయాలుకూడా కాలేదని అధికారులు తెలిపారు. రాత్రి 7.30 గంటలప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ముంబయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌నుంచి వాయవ్య మహారాష్ట్రలోని షోలాపూర్‌కు వెళుతోంది.ప్రీమియం ఎసి రైలు కావ >>2

## గంజాయి కేసులో 27 మందికి జైలు

**గుంటూరు, ఏప్రిల్ 27 ప్రభాత వార్త ప్రతినిధి :** గుంటూరు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై మంగళగిరి రూరల్, దుగ్గిరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో మొత్తం 27 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి మొత్తం 4.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి, విజయవాడ ప్రాంతాలకు చెందిన యువకులు, విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్న ముఠాను మంగళగిరి రూరల్ పోలీసులు గుర్తించారు. ఈ. కేసులో ప్రధాన నిందితుడు రావి మహేష్ కుమార్ గతంలోనే అనేక గంజాయి కేసుల్లో వున్నాడు. ఇతని ముఠాలోని కొందరు పాడేరు ప్రాంతానికి వెళ్లి గం జాయి కొనుగోలు చేసి, మంగళగిరి పరిసర >>2



## శేషాచలం అగ్నిప్రమాదంపై డి.సిఎం పవన్ ఆరా

**విజయవాడ,ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి సమీపంలో శేషాచలం అడవుల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. మంటలు మరింత విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తక్షణం అదుపు చేసేందుకు అవసరమయిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అగ్నిప్రమాద ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిప్రమాద ఘటనపై పీసీసీఎఫ్ నుంచి వివరణ కోరారు. తిరుపతి పట్టణానికి ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలోని బయోట్రిమ్ వెనుక భాగంలో చోటు చేసుకున్న అగ్నిప్రమాద ఘటనపై పీసీసీఎఫ్ పి.వి.చలపతి రావు, ఇతర అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.మంటలను సాధ్యమైనంత త్వరగా అదుపులోకి తీసుకువచ్చే విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంటలు మరింత విస్తరించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. తిరుపతి ఘటనపై పీసీసీఎఫ్ వివరణ తీసుకోవాలని, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులను ఆదేశించారు. >>2



సోమవారం విద్యుత్‌శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలు రూ.4.60కి తగ్గింపు!

### పునరుత్పాదన ఇంధన ఉత్పత్తి పెంచడమే లక్ష్యం

### ఇంధన పరిశోధనకు ప్రత్యేక వర్సిటీ

### 'ఇవి' వాహనాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

### విద్యుత్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రయోజనాల కోసమే విద్యుత్తు రంగంలో సంస్కరణలు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు .ఆ సంస్కరణల అమలు కోసం టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని . తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే అంశంపై నిరంతరం అధ్యయనం, జరుగుతూనే ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరా, 2026-27 ఏడాదిలో పవర్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. వేసవిలో ప్రతి రోజూ 275 నుంచి 285 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంటుందని అంచనా వేసినట్టు అధికారులు చెప్పారు. ఈ నెలలో ఇప్పటి వరకు 6397 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగించు కున్నామని వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం మేర విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. విద్యుత్ వినియోగం పెరగడానికి వేసవితో పాటు పారిశ్రామిక వినియోగం కూడా పెరిగిందని అధికారులు వివరించారు. వచ్చే ఆరు నెలల కాలానికి విద్యుత్ కొనుగోళ్ల ప్రణాళికలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. ఏప్రిల్ 2025లో విద్యుత్ కొనుగోలు ధర రూ. 5.20 ఉండగా.. మార్చి 2026 నాటికి రూ. 4.90కు తగ్గించామని అధికారులు చెప్పారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలవుతున్న తీరును అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి మాటాడుతూ విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గాలి. ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాంటి >>2

# న్యూజిలాండ్‌తో కీలక ఒప్పందం

### స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత్, న్యూజిలాండ్ వాణిజ్య మంత్రులు సంతకాలు

### రైతులు, యువత, స్టార్టప్‌లకు ఎంతో మేలు: ప్రధాని మోడీ



సోమవారం న్యూఢిల్లీలో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న మంత్రులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** భారత్-న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కుదిరింది. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇరుదేశాల వాణిజ్య మంత్రులు పీయూష్ గోయల్, టాడ్ మెక్‌క్లే సంతకాలు చేశారు. ఈ ఎఫ్‌టిఏ వల్ల భారత్‌కు ఎంతో మేలు చేకూరనుంది. ముఖ్యంగా భారత్ నుంచి న్యూజిలాండ్‌కు ఎగుమతి చేసే 100శాతం ఉత్పత్తులకు కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయింపు లభిస్తుంది. అంటే అన్ని ఉత్పత్తి కేటగిరీలకు, అన్ని టారిఫ్ లైన్లకు ప్రవేశ పన్నుల నుంచి మినహాయింపు దొరుకుతుంది. దీనివల్ల వస్త్రాలు (టెక్స్‌టైల్స్), దుస్తులు (అపెరల్స్), (తోలు) లెదర్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ వస్తువులు, ప్రాసెస్డ్ ఫుడ్స్‌లాంటి రంగాల్లో పోటీతత్వం పెరుగుతుంది. తద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఇ)కు, ఉపాధి కల్పనకు మంచి ఊతం లభిస్తుంది. ఈ ఒప్పందంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, 'భారతదేశపు మొట్ట మొదటి మహిళా నేతృత్వ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అని, ఇది ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక ప్రయాణంలో ఒక కీలకమైన మైలురాయి' అని అన్నారు. ప్రధాన సంధానకర్త, ఉప సంధానకర్త, పారిశ్రామిక రంగాల అధిపతులతో సహా, సంప్రదింపుల బృందంలో అధిక శాతం మహిళలే ఉన్నారనే విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రోత్సహించిన ఈ చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం, వాణిజ్య సంప్రదింపులలో లింగ సమానత్వానికి ఒక మైలురాయిగా, అలాగే దేశీయ పరిశ్రమలకు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలకు ఒక ప్రోత్సాహంగా పరిగణించ బడుతోందని పేర్కొన్నారు. ఈ చరిత్రాత్మక ఒప్పందం గాఢమైన పరస్పర విశ్వాసాన్ని, ఉమ్మడి ఆశయాన్ని, శ్రేయస్సు పట్ల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని >>2

వార్త

మనుషులందరూ వృద్ధులుగా మారతారు. కానీ మంచివారుగా మారటం అరుదు.

- స్వీడెన్ బర్గ్

# కృత్రిమ కొరత 'పాపం'ఎవరిది!

తెలుగు రాష్ట్రాలిప్పుడు పెట్రోలు, డీజిల్ కొరతతో విలవిల్లాడుతున్నాయి. ఇదంతా కృత్రిమకొరత కావచ్చునని అంచనా ఉన్నా దీని వెనుక పాపం ఎవరిదో ఇంకా స్పష్టంగా కనిపెట్టలేకపోతున్నారు. వీటన్నిటినీ ఇంధన కష్టాలుగా ఎక్కడికక్కడే పెట్రోలు బంకుల్లో జనం తన వాహనాలతో బారులు తీరి ఉన్నారు. వాహనాలతోపాటు ఖాళీ డబ్బాలతో కూడా బంక్‌లకొచ్చేస్తున్నారు. కనుచూపు మేరలో పెట్రోలు, డీజిల్ కొరత వచ్చేస్తోందన్న ముందస్తు భయంతో మళ్లీ ఇప్పట్లో పెట్రోలు, డీజిల్‌ను చూడడం కష్టమేనని భావించి వాటి కోసం ఎగబడుతున్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు సగం పెట్రోలు బంకులు ఖాళీ అయ్యాయి. కొత్తగా సరకు వచ్చేదారిలేక, డిపోల నుండి తమ ట్యాంకర్లతో సరుకు తెచ్చుకునే ఆశ లేక బంకులు మూతపడ్డాయి. నిజానికి ఒక్కసారిగా ఉన్నట్టుండి వాహనదారులు దాదాపు అన్ని పెట్రోలు బంకుల్లో లైన్ కట్టడం విచిత్రంగా ఉంది. రాష్ట్రమంతటా అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలు, గామశివార్లు, రహదారుల్లోని పెట్రోలు బంక్‌లో ఒకే తీరులో జనం ఎగబడుతున్నారంటే సమస్య ఎక్కడ పుట్టిందో, అసలు సమస్య వాస్తవమో కాదో అర్థం కావడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే బంకులపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా కృత్రిమ కొరతకు మూలం ఎక్కడో నిర్ణయించుకోలేకపోతున్నారు. చాలా బంకులు 'నో స్టాక్' బోర్డులు ఎందుకు పెడుతున్నాయో పరిశీలనలోనే ఉన్నాయి. నిజంగానే సరుకు లేదా? లేక ఉండికూడా కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నంలో స్టాకు దాచేస్తున్నాయా తెలియక కొన్నిసర్వే బృందాలను తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అలెర్ట్ చేశాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని, సరుకు లేదన్న వదంతులు నమ్మి పెట్రోలు బంకుల్ని చుట్టుముట్టాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ స్పష్టం చేస్తోంది. వాస్తవానికి చెప్పాలంటే పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో హార్మూజ్ జలసంధి వద్ద ఆగిపోయిన గ్యాస్ పెట్రోలు, డీజిల్ నౌకలను భారత్‌కు రప్పించడంలో కేంద్ర ప్రభుత్వం కృతకృత్యురాలైంది. అన్నీ సర్దుకున్నాయనుకున్న తరుణంలో పెట్రోల్ బంక్‌ల వద్ద కలకలం, దీని వెనుక పాపం ఎవరిదో అంచనాలకు అందడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోఅన్ని పెట్రోలు బంకుల వద్ద వాహనాల రద్దీ, కృత్రిమ కొరత, నోస్టాక్ బోర్డులు వంటివి కనబడుతున్నాయి. తెలంగాణలో వరంగల్, నల్గొండ, ఖమ్మం, జిల్లాల్లో ఇలాంటి పరిస్థితులు కనబడుతున్నాయి. తీవ్రంగా డీజిల్ కొరత ఉన్నట్లుంది. రైతుల ఆందోళన అంతాఇంతాకాదు. యాసంగి సీజన్‌లో వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్న పరిస్థితుల్లో వరికోత యంత్రాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ కారణం చేత కొన్ని చోట్ల కోతలు ఆలస్యమవుతున్నాయి. కొన్ని రోజుల కిందట హైదరాబాద్ నగరంలోని పెట్రోలు బంకులన్నీ 2,3 రోజులు ఇదే రకం అనుభవాన్ని నమోదు చేసుకున్నాయి. అధికారులు, జోక్యం చేసుకున్నాక సజావుగా పెట్రోలు, డీజిల్ సంపూర్ణంగా అందే పరిస్థితులు ఏర్పడ్డాయి. అలామూడు రోజుల పాటు నగర పెట్రోలు బంకుల వద్ద జనజీవనం స్తంభించింది. ఇప్పుడు మళ్లీ ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాల్లోనూ అదే దృశ్యాలు , వాహనదారులు క్యూకట్టి కనిపిస్తున్నారు. యుద్ధం తొలినాళ్లలో కమర్షియల్ గ్యాస్ విక్రయంపై కేంద్రప్రభుత్వ నిర్ణయాలు చిన్నచిన్న తినుబండార వ్యాపారుల్ని, వాటి వినియోగదారుల్ని కలవరపరిచింది. కొంత మంది ఆహార పదార్థాల విక్రయం ద్వారా జీవనోపాధి పొందే వారు వ్యాపారాలు ఎత్తేశారు. కొందరైతే తినుబండారాల రేట్లు పెంచేసి, వాటి సైజుల తగ్గించి వ్యాపారం కానిచ్చేస్తున్నారు. పెరిగిన రేట్లు, తగ్గిన తినుబండారాల సైజుల గురించి వినియోగదారులుమారు మాట్లాడకుండా 'దొరికిందే చాల'ని సంతృప్తిపడుతున్నారు. దానికి తోడు కొత్తగా పెట్రోలు, డీజిల్ కృత్రిమ కొరత. తెలుగు రాష్ట్రాలన్నిటా నిన్న, మొన్న నేడు కూడా ఇవే దృశ్యాలు కనపడుతున్నాయంటే అత్యున్నత స్థాయి సమావేశాలు వాటిని అరికట్టలేకపోయాయి. అదే పరిస్థితి ఇప్పుడు హైదరాబాద్‌లోనూ ప్రత్యక్షమౌతున్నది. డీజిల్‌కు కొరత ఏర్పడ్తుందనే భయాలు అవసరం లేదనిపాలకులు విజ్ఞప్తి చేసినా పరిస్థితి కంట్రోలు కావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ రోజుల్లో 6,330కిలో లీటర్లపెట్రోల్, 9048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతాయి. తెలంగాణలో రోజుకి 9574 కి.లీ పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ విక్రయిస్తుండగా గత రెండు రోజుల్లో విక్రయాలు పెరిగాయి. వీటి కొరత అధికంగా ఉందని తలచి వినియోగదారులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. తిరుమల కొండపైకి వాహనాలపై వెళ్లిన భక్తులైతే పెట్రోలు, డీజిల్ దొరక్క తీవ్ర ఇబ్బందుల నెదుర్కొన్నారు. ఆక్వా రైతులు తమ చెరువుల్లో కృత్రిమ ఆక్సిజన్ సృష్టించడానికి డీజిల్ అవసరం. ట్రాక్టర్లు, ట్రక్కులుకూడా పెట్రోలు, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. అరకొర సరఫరా వారిని ఆందోళనలో ముంచెత్తుతోంది. పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగలేదు. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనందున ఆయిల్ కంపెనీల యాజమాన్యం 'కృత్రిమ కొరత' సృష్టించిందా!అన్న అనుమానాలతో స్థానిక ప్రభుత్వాలు ఆ దిశగా అన్వేషిస్తున్నాయి. కానీ ఇతమిత్థంగా కారణాలపై స్పష్టత రాలేదు. ఈ లోగా పెట్రోలు బంకుల్లో నిల్వలు సమకూర్చుకునే విషయంలో ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటే తప్ప సరఫరాలో అంతరాయం తగ్గదు. అయిందేదో అయింది. ఇక సమృద్ధిగానే నిల్వలు ఉంటాయన్న'భరోసా' కల్పిస్తే తప్ప పెట్రోలు బంకుల్లో 'క్యూ'లు ఆగవు.

అదృష్టం తనంత తానుగా వచ్చి తలుపు తడుతుందని అందరూ చెప్తుంటారు. నమ్మవద్దు అది అవకాశం రూపంలో ఉంటుంది. దాన్ని వెంటాడు. సొంతం చేసుకో.



సెనెకా

ఇతరులలో మంచిని చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

# ట్రంప్‌పై దాడి ప్రజాగ్రహానికి నిదర్శనమా?

**ఇటీవల ట్రంప్‌పై జరిగిన దాడి పట్ల అతిగా స్పందించవల సిన అవసరం లేదు. ఈ సంఘటన ట్రంప్‌పై ప్రతీకారం తో జరిగిందా? లేక అమెరికా ప్రజల్లో సానుభూతి కోసం జరిపించుకున్న నాటకమా? అనే విషయం తేలాలి. ఇప్పటికే అధ్యక్షుడి తీరుతో అమెరికా ప్రజలు విసుగెత్తిపోయారు. 'నో కింగ్స్' అంటూ లక్షలాది మంది ప్రజలు రోడ్లెక్కి నిర సన తెలిపారు. ఇరాన్‌పై జరుపుతున్న యుద్ధంలో ఘోర వైఫల్యం చెందిన ట్రంప్ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ఈ డ్రామా ఆడినట్టు పలువురు భావిస్తున్నారు. తనపై జరిగిన దాడిని అమెరికా రాజ్యాంగంపై జరిగిన దాడిగా ట్రంప్ పేర్కొనడంవిడ్డూరం. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వం చెలాయిస్తున్న ట్రంప్‌కు ఇలాంటి వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు లేదు. ఏది ఏమైనప్పటికీ ఇకనైనా భారత్ మేల్కొనాలి. అమెరికా పట్ల జాగరూకత వహించాలి. నమ్మకమైన రష్యాను భారత్ వదులుకోకూడదు.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచమంతా ఇంధన సంక్షోభంతో కకావికలమవుతూ, అమెరికాను తిట్టిపోసుకుంటున్న తరుణంలో వైట్‌హౌస్ వార్తలను బాహ్య ప్రపంచానికి తెలియచేసే ప్రెస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ విందు సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరగడం, ట్రంప్‌తో పాటు ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇతర అతిథులు తృటిలో తప్పించుకోవడం సంచలన వార్తగా మారింది. డోనాల్డ్ ట్రంప్‌పై హత్యా ప్రయత్నం జరగడం ఇదేమీ మొదటి సారికాదు. గతంలో లాస్ వెగాస్, పెన్సిల్వేనియాల్లో కూడా ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. 2024లో అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో ట్రంప్ కుడి చెవికి బుల్లెట్ గాయం తగిలినా సురక్షితంగా బయట పడిన విషయం విదితమే. శత్రు దుర్భేద్యమైన భద్రతా వలయాన్నిఛేధించుకుని ఒక అతిథిలా కాలిఫోర్నియాకు చెందిన ఒక యువ ఉపాధ్యాయుడు ఆయుధాలతో ప్రవేశించడం అమెరికా భద్రతా వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసింది. తాజాగా జరిగిన దాడిని వివిధ కోణాల్లో విశ్లేషించవలసి ఉంటుంది. ఈ దాడి వెనుక ప్రధాన ఉద్దేశ్యమేమిటి?ట్రంప్ తన చేష్టలతో, యుద్ధోన్మాదంతో ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్నాడన్న ఆగ్రహంతో ఈదాడి జరిగిందా? అమెరికా ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేస్తున్నందుకా? ఇరాన్ విషయంలో అనవసరంగా జోక్యం చేసుకుని ఇంధన కొరతను సృష్టించి ప్రపంచ దేశాలకు కంటక ప్రాయంగా మారినందుకా? ఇలాంటి ఎన్నో సందేహాలు విశ్లేషకుల ఆలోచనలకు పదును పెడుతున్నాయి. ట్రంప్‌పై జరిగిన దాడిపట్ల ఎవరూ మన స్ఫూర్తిగా తమ సానుభూతిని వ్యక్తం చేయలేదు. కొన్ని దేశాలు ఈదాడినిఖండించినా అది ఆయా దేశాల నుండి మన స్ఫూర్తిగా వెలువడిన ప్రకటనలు కావని అందరికీ తెలుసు. తనపై కాల్పులు జరిపిన వ్యక్తిని మానసిక రోగిగా ట్రంప్ పేర్కొనడం విడ్డూరం. వాస్తవంగా చెప్పాలంటే ట్రంప్ నిజమైన మానసిక రోగ గ్రస్తుడుగాను, యుద్ధోన్మాదిగాను, అహంభావి గాను అమెరికాతోపాటు యావత్ ప్రపంచం భావిస్తున్నది. అయినప్పటికీ ట్రంప్ తన పిచ్చి చేష్టలతో తమపై ఏరూపంలో విరుచుకుపడతాడోనన్న భయంతో కొన్ని దేశాలు సంయమనం పాటిస్తున్నాయి. వీసాల విషయంలోను, టారిఫ్‌ల అంశంలోను తలనొప్పిగా పరిణమించిన ట్రంప్ నిర్ణయాలు అనుచితంగా ఉన్నాయి. తన మిత్ర దేశాలను సైతం వదలకుండా చులకనగా చూసిన ట్రంప్ వైఖరి వలన అమెరికా నేడు ఏకాకిగా మారింది. భారత్‌ను ఎన్నో సార్లు ట్రంప్ అత్యంత దారుణంగా అవమానించాడు. కనీస నియమ నిబంధనలు పాటించకుండా, అక్రమ వలస దారులంటూ అమెరికాలో ఉంటున్న భారతీయులకుసంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అమర్యాదగా ప్రవర్తించాడు. అమెరికా రేడియో వ్యాఖ్యాత మైఖేల్ సావెజ్ భారత్, చైనాలను నరక కూపాలుగా, భారతీయ ఉద్యోగులను ల్యాప్ ట్యాప్‌లు ధరించిన గ్యాంగ్ స్టర్లుగా అభివర్ణిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ వ్యాఖ్యలను ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో రీ ట్వీట్‌చేస్తూ, తన అభిప్రాయం కూడా అదేనన్నట్టుగా అక్కసు వెళ్ళగక్కడం అభ్యంతరకరం. గర్భం దాల్చిన మహిళలు అమెరికాలో అడుగు పెట్టి, పిల్లలను కని అమెరికాలో శాశ్వతంగా తిష్టవేయడానికి ప్రయత్నిస్తున్నారని చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం. అమెరికా ఎంతగా



అవమానించినా, నిందించినా భారత ప్రభుత్వం ఇప్పటి వరకు సరైన రీతిలో స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. అమెరికా స్థూల జాతీయోత్పత్తిలో గణనీయమైన పాత్ర వహిస్తూ, కీలకమైన రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అమెరికా అభివృద్ధికి గుండెకాయలా మారిన భారతీయులను, వారి మేథస్సును విమర్శించడం అర్థరహితం, అత్యంత దుర్మార్గం. భారతీయుల శ్రమను, నైపుణ్యాన్ని వినియోగించుకుంటూ, వారిని అవమానించడం కుసంస్కారం. ఇప్పటికే గ్రీన్ కార్డులపై భారతీయుల ఆశలు సన్నగిల్లాయి. హెచ్1బి వీసాల సంఖ్య ను 25వేలకు కుదించిన నేపథ్యంలో మూడేళ్ల పాటు హెచ్ 1బి వీసాలను కూడా నిరాకరించాలని యు.ఎస్ కాంగ్రెస్ ముందుకు మరో బిల్లు రాబోతున్నది. ఇలాంటి నిర్బంధాల మధ్య ఇక భారతీయ సాఫ్ట్‌వేర్ నిపుణుల అమెరికా ప్రవేశం అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే అమెరికాలో స్థిరపడాలని కలలు గన్న భారతీయుల ఆశలు ఆవిరైపోయాయి. చాలా మంది భారతీయులు అమెరికాలో పనిచేయడానికి విముఖత ప్రదర్శిస్తున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. అమెరికా పట్ల ప్రపంచ దేశాలకు నమ్మకం పోయింది. పాక్ తో ట్రంప్ స్నేహం భారత్‌కు తలనొప్పి తెచ్చే వ్యవహారమే. పాక్ ఉగ్రవాదుల మూక పహల్గాంలో నరమేథం సాగించిన తర్వాత భారత్ ఎంతో సాహసంతో ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేయడమే కాకుండా, ఉగ్రవాదులను క్షణాల్లో మట్టుబెట్టి శభాష్ అనిపించుకుంది. భారత్ చర్యతో బెంబేలెత్తిన పాక్ భారత్‌ను శరణుజొచ్చి, కాల్పుల విరమణకు అంగీకరింప చేసింది. అప్పుడే అమెరికా ఈ సన్నివేశంలోకి ట్రంప్ హఠాత్తుగా ప్రవేశించి తానే భారత్ పాక్‌ల మధ్య యుద్ధాన్ని నిలువరించానని, ఇరుదేశా ల మధ్య అణుయుద్ధం రాకుండా ఆపగలిగానని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతూ, నేటివరకు అనేక విషయా ల్లో భారత్‌ను నొప్పిస్తూ, అవమానిస్తూ సంతృప్తి పొందుతు న్నాడు. అమెరికా తన శక్తి యుక్తులన్నీ కూడ దీసుకుని అత్యంత శక్తివంతమైన క్షిపణులను ఇరాన్‌పై ప్రయోగించినా, అమెరికా ఆయుధ సంపత్తి ఇరాన్ డ్రోన్ల ముందు తునాతునకలు కావడం, ఇరాన్ క్షిపణుల దాటికి అమెరికా యుద్ధ విమానాలు విధ్వంసం కావడం అమెరికా ఆయు ధాలు కొంటున్న దేశాలను ఆలోచింప చేస్తున్నాయి. ట్రంప్ వైఖరి వలనే హార్ముజ్ జలసంధివద్ద భారత్‌తోసహా పలు దేశాల చమురు నౌకలు నిలిచిపోయాయి. ఇరాన్ నౌకాశ్ర యాలను దిగ్బంధనం చేయడంవలనే ఇరాన్ హార్ముజ్‌పై తన పట్టును మరింత బిగించింది. ఈకారణంగానే భారత్‌తో సహాపలు ప్రపంచ దేశాలు తీవ్రమైన చమురు, గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ దురహంకారం ప్రపంచ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నది. కాల్పుల విరమణ ప్రకటించినా ట్రంప్ అందుకు కట్టు బడక పోవడంతో, ట్రంప్‌పై ఇరాన్ తన నమ్మకాన్ని కోల్పోయింది. ఒక వైపు చర్చలంటూనే మరోవైపు ఇరాన్ నౌకాశ్రయాలను దిగ్బంధనం చేయడం వలన ఇరాన్ అమెరికాతో ప్రత్యక్ష చర్చలను నిలుపుదల చేసింది. ఇరాన్ అమెరికాల మధ్య యుద్ధాన్ని ఆపగల సామర్థ్యమున్నా భారత్ మాత్రం మౌన ముద్రహించడంలో గల ఔచిత్యం అవగతం కావడం లేదు. ఇటీవల ట్రంప్‌పై జరిగిన దాడి పట్ల అతిగా స్పందించవల సిన అవసరం లేదు. ఈ సంఘటన ట్రంప్‌పై ప్రతీకారం తో జరిగిందా? లేక అమెరికా ప్రజల్లో సానుభూతి కోసం జరిపించుకున్న నాటకమా?అనే విషయం తేలాలి. ఇప్పటికే అధ్యక్షుడి తీరుతో అమెరికా ప్రజలు విసుగెత్తిపోయారు. 'నో కింగ్స్' అంటూ లక్షలాది మంది ప్రజలు రోడ్లెక్కి నిర సన తెలిపారు. ఇరాన్ పై జరుపుతున్న యుద్ధంలో ఘోర వైఫ ల్యం చెందిన ట్రంప్ ప్రజలను తప్పు దారి పట్టించ డానికి ఈ డ్రామా ఆడినట్టు పలువురు భావిస్తున్నారు. తనపై జరిగిన దాడిని అమెరికా రాజ్యాంగం పై జరిగిన దాడిగా ట్రంప్ పేర్కొనడంవిడ్డూరం. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వం చెలాయిస్తున్న ట్రంప్ కు ఇలాంటి వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు లేదు. ఏది ఏమైనప్పటికీ ఇకనైనా భారత్ మేల్కొనాలి. అమెరికా పట్ల జాగరూకత వహించాలి. నమ్మకమైన రష్యాను భారత్ వదులుకోకూడదు. ●

# నకిలీ విత్తనాలతో కుప్పకూలుతున్న రైతు!

తిప్పర్తి శ్రీనివాస్

నకిలీ విత్తనాల వ్యాపారం వ్యవసాయ రంగానికి ముప్పుగా మారింది. ముఖ్యంగా పత్తి సాగులో ఈ సమస్య మరింత తీవ్రమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ప్రారంభానికి ముందే గ్రామాల వరకు చేరుతున్న నకిలీ పత్తి విత్తనాలు, కోట్ల రూపాయల దందాగా విస్తరించడం ఆందోళనకర విషయం. నియంత్రణ సంస్థలు, టాస్క్ ఫోర్స్ బృందాలున్నప్పటికీ, అవి కేవలం నామమాత్రంగా మారిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పత్తిరైతులు ప్రతి సీజన్‌ను ఆశలతో ప్రారంభిస్తారు. మంచి దిగుబడి, సరైన ధరలతో తమ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లాలని కలలు కంటారు. కానీ నకిలీ విత్తనాలు వారి ఆశలను ఛిద్రం చేస్తున్నాయి. ప్యాకెట్‌పై ప్రముఖ కంపెనీల పేర్లు, ఆకర్షణీయమైన లేబుళ్లు ఉండటంవల్ల రైతులు అవి నమ్మదగినవని భావిస్తారు. కానీ మొలక శాతం తక్కువగా ఉండటం, మొక్కల పెరుగుదల సరిగాలేకపోవడం, తెగుళ్లకు త్వరగా గురవడం వంటి సమస్యలు రైతులను తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం. విత్తనాల సరఫరా వ్యవస్థలో అనేక దశలు ఉన్నప్పటికీ, వాటి ప్రతిదశలోనూ సరైన తనిఖీలు జరగడం లేదు. అనుమతి లేని డీలర్లు, మధ్యవర్తులు గ్రామాలవరకు చేరి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పాలి. ఇంకా ఒక ముఖ్య అంశం అవగాహన లోపం. చాలా మంది చిన్న రైతులు అసలైన విత్తనాలను, నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలో తెలియక మోసపోతున్నారు. అధికార సంస్థలు, వ్యవసాయ శాఖలు రైతులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వడంలో విఫలమవుతున్నాయి. రైతు సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు కేవలం పత్రాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవానికి, ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రైతులను



అప్రమత్తం చేయాలి. టాస్క్‌ఫోర్స్ బృందాల విషయానికి వస్తే, అవి కేవలం కాగితాలపై మాత్రమే పనిచేస్తున్నాయనే అభిప్రాయం బలంగా ఉంది. ఎక్కడైనా దాడులు జరిపినట్లు వార్తలు వస్తున్నప్పటికీ, అవి స్థిరమైన ఫలితాలను ఇవ్వడం లేదు. పెద్ద మాఫియాలను పట్టుకోవడంలో విఫలంఅవుతుండగా, చిన్నడీలర్లపై చర్యలు తీసుకోవడం మాత్రమే జరుగుతోంది. ఇది సమస్యను మూలం నుంచి పరిష్కరించలేకపోతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతక్షణ చర్యలు తీసుకోవాలి. మొదటిగా విత్తనాల తయారీ, పంపిణీ వ్యవస్థపై కఠిన నియంత్రణలు అమలు చేయాలి. ప్రతి ప్యాకెట్‌పై ట్రేసబిలిటీ ఉండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. రైతులు క్యూఆర్ కోడ్‌ల ద్వారా విత్తనాల నాణ్యమైనవా!కావా అనేది సులభంగా తెలుసుకునేలా చేయాలి. ఇది నకిలీ విత్తనాల వ్యాప్తిని తగ్గించడంలోకీలక పాత్ర పోషిస్తుంది. రెండవది, గ్రామ స్థాయిలో తనిఖీలు పెంచాలి. వ్యవసాయ అధికారులు, పోలీస్‌శాఖ కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకోవాలి. ఇందులో స్థానిక రైతు సంఘాల సహకారంకూడా తీసుకోవాలి. రైతులు స్వయంగా అనుమానాస్పద కార్యకలాపాలను అధికారులకు తెలియజేసేలా ప్రోత్సహించాలి. అలాగే నకిలీ విత్తనాల తయారీదారులు, సరఫరాదారులపై కఠిన శిక్షలువిధించాలి. ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోకపోతే, వాటిని మరింత కఠినతరం చేయాలి. భారీ జరిమానాలు, జైలుశిక్షలు విధించడం ద్వారా ఈ దందాను అరికట్టవచ్చు. నేరస్థులు తప్పించుకునే అవకాశాలు లేకుండా వేగవంతమైన విచారణలు జరగాలి. చివరిగా, రైతులకు నష్ట పరిహారం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలి. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు తిరిగి నిలబడేందుకు ఆర్థికసహాయం అందించాలి. ఇది రైతులలో నమ్మకాన్ని పెంచుతుంది. మొత్తంగా చూస్తే, నకిలీ విత్తనాల సమస్యను నిర్లక్ష్యం చేయలేం. ఇదికేవలం రైతుల సమస్య మాత్రమేకాదు, దేశ ఆర్థికవ్యవస్థకు సంబంధించిన కీలక అంశం. వ్యవసాయం బలపడితేనే దేశం బలపడుతుంది. అందువల్ల, ప్రభుత్వం, అధికారులు, రైతులు కలిసి ఈసమస్యను ఎదుర్కొని, శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేయాలి. ●

# పిల్లల్లో పెరుగుతున్న స్థూలకాయ సమస్య

జి. యోగేశ్వర్ రావు

ఆటపాటలు తక్కువైపోయాయి. వ్యాయామాల జోలికి వెళ్లే వారు మరీ తగ్గిపోయారు. జంక్ ఫుడ్ మాత్రం ఎక్కువైపోయింది. ఇది చాలా దేశాల్లో చిన్నారుల పరిస్థితి. ఈ కారణాల వల్ల చిన్నతనంలోనే అనేక మంది బరువెక్కిపోతున్నారు. కేవలం పది దేశాల్లో లెక్కచూస్తే బడి ఈడు పిల్లల్లో 20 కోట్ల మందికి పైగా అధిక బరువుతో బాధపడుతున్నట్టు అంచనా. కాలు బయటపెట్టడానికి ఇష్టపడకుండా అతికొద్ది మంది పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చాలా మంది టీవీలు, ఫోన్లకు అంటిపెట్టుకుని ఉంటున్నారు. దీనివల్ల ఎంతోమంది బాలబాలికలు స్థూలకాయం బారిన పడుతున్నారు. 2025లో ఇలాంటి వారి పరంగా చైనా తర్వాతి స్థానం ఇండియాదే. గత ఏడాది మనదేశంలో 5-19 ఏళ్ల మధ్య పిల్లల్లో ఊబకాయంతో సతమతమవుతున్న వారి సంఖ్య 1.4 కోట్ల వరకూ ఉంది. చైనాలో ఈ సంఖ్య అత్యధికంగా 3.3కోట్లు ఉండగా ఇరాక్‌లో అత్యల్పంగా 0.3 కోట్లని వరల్డ్ ఒబెసిటీ అట్లాస్ 2026 తెలిపింది. 2022 లో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయంతో జీవిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అలాగే 1990 నుంచి వయోజనులలో ఊబకాయం రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగింది. కౌమార దశలో ఉన్న వారిలో నాలుగు రెట్లు పెరిగింది. 2022లో 2.5 బిలియన్ల మంది వయోజనులు అధిక బరువు కలిగి ఉన్నారు. వీరిలో 89కోట్ల మంది ఊబకాయంతో జీవిస్తున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారిలో 43 శాతం మంది అధిక బరువుతో ఉండగా, 16 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. 2024లో అయిదేళ్ల లోపు వయసున్న 35 మిలియన్ల మంది పిల్లలు అధిక బరువుతో ఉన్నారు. ఆహారం, శక్తి వ్యయం మధ్య అసమతుల్యత వల్ల అధిక బరువు, ఊబకాయం సమస్య వస్తుంది. బాల్యం, కౌమార దశలో ఎక్కువ బరువు ఉండటం కారణంగా ఆరోగ్య సమస్యలు విపరీతంగా వస్తున్నాయి. ఇవి జీవ నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. వివక్ష రావొచ్చు. వేధింపులూ తప్పకపోవచ్చు. ఊబకాయంతో ఉండే పిల్లలు పెద్దయ్యాక కూడా అదే విధంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వయోజన దశలో వీరికి అంటువ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం లేకపోలేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. మనదేశం విషయానికే వస్తే పిల్లల్లో ఊబకాయం సమస్య రానురానూ పెరిగిపోతోంది. అయిదేళ్ల లోపు పిల్లల్లో అధిక బరువు 127 శాతం పెరిగినట్టు ఒక అధ్యయనం ద్వారా వెల్లడైంది. మరో నాలుగేళ్లలో భారత దేశంలో 27 మిలియన్లకు పైగా పిల్లలు, టీనేజర్లు ఊబకాయంతో సతమతం కావచ్చని అంచనా.



ఆధునిక జీవనశైలి అన్నివిధాలా చిన్నారులను దెబ్బతీస్తోంది. స్మార్ట్‌ఫోన్‌తో అదేపనిగా ఉండటం, మితిమీరి జంక్ ఫుడ్ తినడం, అటూ ఇటూ తిరిగే పనిలేకపోవడం వంటి కారణాలతో సమస్య మరింతగా పెరిగిపోతోంది. ఫలితంగా చిన్నతనంలోనే టైప్ 2 డయాబెటిస్, రక్తపోటు, ఫ్యాటీ లివర్ వ్యాధులు మీద పడుతున్నాయి. షుగర్ డ్రింక్స్, ప్రాసెస్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇన్సులిన్ పెరిగి కొవ్వు పేరుకుపోతుందని నిపుణులు చెబుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడంకూడా ఓ కారణమే అని అంటున్నారు. ఏదో ఒకటి తినేసి పొట్ట నింపుకోవాలన్న తాపత్రయం చిన్నారుల్లో, టీనేజర్లలో ఎక్కువైపోయిందనీ, ఇది చాలా ప్రమాదకరమని చెబుతూ ముందు కుటుంబ పెద్దల్లో మార్పు అవసరమని సూచిస్తున్నారు. పిల్లలకు అనుకరించే అలవాటు పెద్దవారి నుంచి వస్తుంది. తల్లితండ్రులను, వారి ఆహార అలవాట్లను చాలా మంది చిన్నారులు అనుసరిస్తూ ఉంటారు. కుటుంబంమొత్తం ప్రణాళికా బద్ధంగా జీవిస్తే తప్ప చిన్న పిల్లలు తమ పద్ధతి మార్చుకుంటారని అనుకోవడం పొరపాటే అవుతుంది. చదువు ఒత్తిడి, పోటీతత్వం, సామాజిక ఆందోళనలు కూడా పిల్లలపై ప్రభావం చూపిస్తాయి. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాలతో కూడిన ఆహారం చాలా అవసరం. కూరగాయలు, తాజా పండ్లు, తృణధాన్యాలు, పాలు సరైన మొత్తంలో తీసుకునేలా వారిని ప్రోత్సహించాలి. వాటిని తీసుకోవడం వల్ల లభించే మేలును అర్థమయ్యేలా వివరించి చెప్పగలగాలి. ఇది ఇంటి పెద్దలు తీసుకోవాల్సిన బాధ్యత అని గుర్తించాలి. జంక్ ఫుడ్, చక్కెర అధికంగా ఉండే వాటిని పిల్లలకు వీలైనంత దూరంగా ఉంచాలి. శారీరక శ్రమ లేకపోవడం వల్ల అధిక బరువు సమస్య ఎదురవుతోంది. ఆటలు ఆడటం మంచిదని, సైక్లింగ్ చేయడం మరింత మంచిదని చెప్పి ప్రోత్సహించాలి. శారీరక శ్రమ పెరిగితే ఊబకాయం దానంతటదే కొన్నాళ్ళకు దూరం అవుతుంది. తగినంత నిద్ర లేకపోయినా కూడా ఊబకాయం రావచ్చు. బరువు పెరగవచ్చు. నిద్ర లేమి కారణంగా శరీరంలో వాపు మొదలై బరువు పెరగడానికి ఆస్కారముంది. కనీసం రోజుకు ఎనిమిది నుంచి తొమ్మిది గంటల పాటు నిద్ర ఉండేలా సమయాన్ని నిర్ధారించే బాధ్యతను తల్లితండ్రులు తీసుకోవాలి. చదువు నిమిత్తం కంప్యూటర్, ఫోన్ వినియోగించుకోవడంలో తప్పు లేదు. కానీ వేళకాని వేళల్లో దాన్ని వినోదం కోసం గంటల తరబడి ఉపయోగించడం ఆరోగ్యానికి నిస్సందేహంగా ముప్పే. దీనికి బదులు ఇంటి పనిలో సాయపడమని చెప్పండి. పుస్తకాలు చదివించండి. తోట పని చేస్తే కలిగే ఆనందం గురించి వివరించండి. ఇది కూడా పెద్దల బాధ్యతే. పిల్లలకు ఆదర్శంగా నిలవండి. ముందు మీరు మారండి. ఆ తర్వాత మిమ్మల్ని చూసి వారే మారిపోతారు. ●

# ప్రజావాక్కు



### ప్రత్యేక సమావేశాలెందుకు?

చంద్రబాబు మహిళా బిల్లుకోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఎందుకండీ. పార్లమెంటులో ప్రత్యేకంగా సమావేశం పెడితే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆటోమేటిక్‌గా పాస్ అవుతుంది. మొన్న డీలిమిటేషన్ బిల్లు కలిపి పెట్టినందున ఇండియా కూటమి వ్యతిరేకించింది. అయితే మీరు మహిళా బిల్లు కోసం శాసన సభ్యులు తమ నియోజక వర్గాలలో ప్రచారం చెయ్యాలని, ప్రత్యేకంగా శాసనసభ ఏర్పాటు చెయ్యాలని ప్రకటించారు. మీకెవరు సలహాలు ఇస్తున్నారో గాని, అవి ప్రజాఆమోదం పొందవు. ఎందుకంటే ఔషధమొక్కలు పెంచుతామని ప్రభుత్వ భూములను తక్కువ లీజుకు తీసుకొని, అందులో మామిడి, జామ, బొప్పాయి లాంటి వ్యాపార పంటలు పండిస్తూ, ప్రకృతి వైద్యం అంటూ కరకట్ట మీద ఫైవ్‌స్టార్ హోటల్ లాంటిది కట్టి మోసం చేస్తున్న వారినిసలహా దారునీగా నియమించారు. ఆయన సంగతి ప్రజలకు తెలుసు. మరి మీకెందుకు తెలియ లేదో.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఉపాధి హామీ కల్పించాలి

పాలకుర్తి నుండి హనుమకొండ వచ్చే దారి వెంట రోడ్ల పైననే వడ్లు, మక్కలు విస్తారంగా పోసినారు. దాని వల్ల వాహన దారులు ప్రమాదాలకు గురికావడం పరిపాటిగా మారింది. మరి కేంద్రంలోని ఏ పార్టీ అధికారంలో ఉన్నా రైతునురాజును చేయడమే మాసంకల్పం అంటారు కదా. మరి రైతుకేంద్రంగానిర్ణయాలు చేస్తున్నారా లేదా?ఉపాధి హామీలో ఆస్తులసృష్టి గురించి స్పీచ్‌లు ఇచ్చే నాయకులు రైతులకు కల్లాలను ఎందుకు నిర్మించలేకపోతున్నారు. అసలు ఈకేంద్రీకృత ఉపాధిహామీ విధానం తొలగకుండా వికసిత భారతం సాధ్యం అవుతుందా? గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ దిశగా తెలంగాణలో అడుగులు పడాలి.

- భారత అవినాష్, జనగామ

### దివ్యాంగులను మినహాయించాలి

ఒకరి సహాయం లేనిదే దివ్యాంగులు ఏ పని చేయలేరు. అంధులు రాయడం కష్టంఅవుతుంది. శారీరక దివ్యాంగులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది . కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగణనలో జనాభా లెక్కల సేకరణలో వికలాంగులను మినహాయిస్తూప్రభుత్వం జిల్లా కలెక్టర్‌కి, వివిధ శాఖల ఉన్నత అధికారులకు విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌లకు జనాభా లెక్కల సేకరణలో వికలాంగుల మినహాయిస్తూ ఆదేశాలు జారీ చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### డ్రైవర్ల భద్రత

ఈమధ్య ఆర్టీసీ డ్రైవర్లపై అకారణ దాడులు పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎంతో మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లు తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. అలాంటి వారిపై దాడులు చేయడం సహించరాని విషయం. బైక్‌లపై ప్రయాణించే కొందరు, సైడ్ ఇవ్వలేదని చిన్న విషయాన్ని పెద్ద గొడవగా మార్చి డ్రైవర్లతో వాగ్వాదానికి దిగి దాడులు చేస్తున్నారు. డ్రైవర్లు నిబంధనల ప్రకారంజాగ్రత్తగా వాహనంనడిపినా, అనవసరంగా వివాదాలు సృష్టించడం బాధాకరం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, పరస్పరం గౌరవంతో ప్రవర్తించాలి. డ్రైవర్ల భద్రత కోసం అన్నిబస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసుల పర్యవేక్షణను పెంచి, అత్యవసర సహాయం త్వరగా అందేలా చూడాలి. ప్రయాణికులు కూడా డ్రైవర్లకు మద్దతుగా నిలవాలి. అప్పుడే డ్రైవర్లు నిర్భయంగా విధులను నిర్వహిస్తారు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### విద్యాశాఖ పనితీరు అభినందనీయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ పనితీరు అభినందనీయం. ఎలిమెంటరీను హైస్కూల్‌నుండి వేరు చేయడం, ఇంటర్మీడియట్ విద్యనుహైస్కూల్ ప్లస్‌గామార్చడం ఆహ్వానించ దగ్గ మార్పు. నూతనంగా విద్యాశాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వారు ఉపాధ్యాయ సంఘ నాయకులతో చర్చలు జరిపి అప్రెంటిస్ టీచర్లను నోషనల్ ఇంక్రిమెంట్స్ విషయమై ఏ టీచర్‌అయినా వ్యక్తిగతంగా అభ్యర్థిస్తే పరిశీలిస్తామని చెప్పడం చాలా సంతోషించ వలసిన విషయం. సీనియర్లకు జూనియర్ల కంటే తక్కువ వేతనం రావడానికి ప్రధాన కారణం అన్వేషించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు ఈనేపథ్యంలో అందరు అప్రెంటిస్ టీచర్లకు రెండేళ్ల అప్రెంటిస్ కాలం దిగ్విజయంగా పూర్తి చేసిన నేపథ్యంలో ఇవ్వబడిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు వారు ఉద్యోగంలో జాయిన్ అయిన తేదీ నుండి అమలు చేయాలి.

- వీరగంట భాస్కర్ రావు , విజయనగరం జిల్లా

### గ్రామాల్లో అన్ని సౌకర్యాలుండాలి

గ్రామాలలో ప్రతి రంగానికి చెందిన పాలకవర్గం అధికారులు, కిందిస్థాయి సిబ్బంది విపత్కర, సాధారణ పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండడమేగాకవారికి కావలసిన సౌకర్యాలు అందుబాటులోఉంటేనే గ్రామాలుఅభివృద్ధి చెందుతూ ప్రజలు మెరుగైన జీవితం గడపడానికి అవకాశాలు ఉంటాయి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# నగరంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలకు ఊరట

### ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్లు వద్ద జిఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీన్ మ్యాట్స్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** వేసవి తాపం నుండి రక్షణకై నగర ప్రజలకు ఊరట కలిగేందుకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర గ్రీన్ మ్యాట్ల ఏర్పాటు, ప్రధాన రోడ్ల పై నీటిని స్ప్రే చేయడం, అలాగే చల్లని నీటితో చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు



మ్యాట్స్, చలివేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ మయూర్ అశోక్ తెలిపారు. నగరంలో వేసవి ఎండ నుండి ప్రజలకు ఉపశమనం కల్గించేలా జిఎంసి ప్రత్యేక ఈ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వాహనదారులు, పాదచారులు తీసుకున్నామని వెల్లడించారు .ఇప్పటికే హిందూ కాలేజి, హిమని జంక్షన్లలో ఏర్పాటు పూర్తి అయిందని, మంగళవారానికి బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం దగ్గర ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు.

# గుంటూరు వార్త



# ఏసీబీ వలలో బాపట్ల మునిసిపల్ ఆర్ఐ

**గుంటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :** బాపట్ల మున్సిపాలిటీలో ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కాడు. వివరాల్లోకి వెళితే చినగంజాం మండలం, కోతపాలెం గ్రామానికి చెందిన దేవరకొండ సుబ్బారావు బాపట్ల పట్టణంలోని సంజయ్ గాంధీ నగర్‌లో రెండు ఆర్‌సీసీ భవనాలను తన భార్య నాగేంద్రమ్మ, చిన్న కుమార్తె మోనిక పేర్లపై కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ నెల 21 వ తేదీన సుబ్బారావు బాపట్ల మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి కొనుగోలు చేసిన ఆస్తులను మున్సిపల్ రికార్డుల్లో తన భార్య, కుమార్తె పేర్ల పై మ్యూటేషన్ చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ ఇమామ్‌ను సంప్రదించాడు. సుబ్బారావు భార్య పేరుతో దరఖాస్తును ప్రాసెస్ చేసి



పై అధికారులకు పంపించేందుకు షేక్ ఇమామ్ రూ. 50 వేలు డిమాండ్ చేశాడు. అందులో లంచంగా రూ. 25 వేలు, మిగతా రూ. 25 వేలు మ్యూటేషన్, ఇతర ప్రభుత్వ ఫీజుల కోసం ఇవ్వాలని కోరాడు. సుబ్బారావు లంచం ఇవ్వలేనని చెప్పినా, ఇన్‌స్పెక్టర్ ప్రవర్తనకు భయపడి చివరకు అంగీకరించాడు. ముందుగా సుబ్బారావు భార్య పేరుతో దరఖాస్తును ప్రాసెస్ చేస్తానని చెప్పి ఆర్ ఐ రూ.38 వేలు తీసుకున్నాడు. మళ్లీ అదనంగా మరో రూ.12 వేలు కోరగా సుబ్బారావు చెల్లించాడు. ఇదేవిధంగా సుబ్బారావు చిన్న కుమార్తెకు సంబంధించిన పనిని ప్రాసెస్ చేసి పూర్తిచేయడానికి కూడా మ్యూటేషన్ ఛార్జీలు తదితరాల పేరుతో డబ్బులు డిమాండ్ చేయడంతో విసుగెత్తి పోయిన సుబ్బారావు గుంటూరులోని ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.ఈ క్రమంలో సోమవారం నిందితుడు షేక్ ఇమామ్ సూర్యలంక, బాపట్ల రోడ్డులో ఒక టీ దుకాణం వద్ద సుబ్బారావు నుండి రూ. 25 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు.అరెస్టు చేసిన నిందితుడిని విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. అలాగే నిందితుడి నివాసం, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.




# జిల్లాలో పి.జి.ఆర్.ఎస్‌కు 499 అర్జీలు

**గుంటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు జిల్లా పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 499 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 250, పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 186 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 4 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 16 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 36, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 7 అర్జీలు అందాయి. సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.అర్జీదారులు పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేయాలని, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ అర్జీలను సమర్పించారు.

# పెట్రోల్ బంకుల్లో జిల్లా అధికారుల తనిఖీలు

### -ఇంధన నిల్వలు పుష్కలం - వదంతులు నమ్మకండి

**గుంటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు జిల్లాలో పెట్రోల్, డీజిల్ పరిస్థితులను పర్యవేక్షించేందుకు జిల్లా అధికారులు ఆయా ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులను తనిఖీ చేయడం జరుగుతోంది. ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్,







పోలీస్ సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. అదేవిధంగా సోమవారం ఉదయం నుంచి అధికారులు తిరిగి తనిఖీలు ప్రారంభించి, సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు.జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ సోమవారం కూడా పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరం పాలెం భారత్ పెట్రోల్ బంకును, వెంకటప్పయ్య కాలనీ లోని హెచ్.పి పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. బంకులలో ఇంధన నిల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంధనం కోసం వచ్చిన వినియోగదారులతో ముఖాముఖమాట్లాడి పరిస్థితులను ఆరా తీసారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి బంక్ వద్ద ఒక ఉద్యోగిని నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు.

**జిల్లాలో ఇంధన నిల్వలు పుష్కలం జిల్లా ఎస్పీ**

గుంటూరు నగరంలోని చుట్టుగుంట సెంటర్, హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న పెట్రోల్ బంకులను క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇంధన నిల్వలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆరా తీశారు.ఇంధనాల లభ్యత పుష్కలంగా ఉందని, వాహనదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ తెలిపారు. రవాణా వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో స్వల్ప జాప్యం జరిగిందని, ఇది రెండు మూడు రోజుల్లోనే సాధారణ స్థితికి వస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చమురు సంస్థల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, అన్ని బంకులకు ఇంధనం సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.వదంతులను నమ్మి అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేసి ఇళ్లల్లో నిల్వ చేసుకోవడం ప్రమాదమని ఎస్పీ హెచ్చరించారు. ఇంధన కొరతపై అసత్య ప్రచారం చేసినా, వదంతులు వ్యాప్తి చేసినా లేదా ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

**యడ్లపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** చిన్నారులకు సెలవులు కావటం వల్ల చెరువుకు వెళ్లి మృత్యువాత పడిన ఘటన యడ్లపాడులో అదివారం రాత్రి చోటుచే సుకుంది. వివరాలు... బోయపాలానికి చెందిన షేక్ ఇమాంసా, అమినాబి దంపతులకు కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. కొంతకాలంగా వీరు యడ్లపాడు గ్రామానికి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వీరిలో చిన్నవాడు షేక్ మొహమ్మద్ అహమ్మద్(17) గుంటూరులోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. వీరి నివాసానికి సమీపానే ఉన్న యడ్లపాడుకు చెందిన ప్రైవేటుగా విద్యుత్ పనులు చేసుకుని జీవనం సాగించే షేక్ మస్తానవలి, మునీరాబేగం దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్దవాడైన షేక్ అమానుల్లా(13) స్థానిక జెడ్పీ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరు ఆదివారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో సైకిల్‌పై గ్రామంలోని జగ్గాపురం రోడ్డులో ఉన్న చవిటిచెరువు వద్దకు వెళ్లారు. ఆ చెరువు లోతుపై అవగాహన లేకపోవడం, అడుగున ప్రమాదకరమైన ఊబి ఉండటంతో ప్రాణాపాయం పొంచి ఉందని వారు ఊహించలేకపోయారు. నీటిలోకి దిగిన కొద్దిసేపటికే ఆ ఊబి వారిని మృత్యువు వైపు లాగేసింది. చీకటి పడుతున్నా బిడ్డలు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెతుకులాట ప్రారంభించారు. చెరువు ఒడ్డున ఉన్న సైకిల్, చెప్పులు వారి గుండెల్లో రాయి వేశాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ టి శివరామకృష్ణ తన సిబ్బందితో ఘటనా స్థలం చెరువు వద్దకు చేరుకొని, గ్రామస్తులు పోలీసులు నీటిలో గాలిస్తున్న దృశ్యం షేక్ మొహమ్మద్ అహమ్మద్, షేక్ అమానుల్లా మృతదేహాల స్థలానికి చేరుకుని గాలింపు చేపట్టగా, రెండు గంటల తర్వాత ఆ ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. అప్పటి వరకు తమ బిడ్డలు క్షేమంగా తిరిగి వస్తారని ఆశించిన ఆ పేద కుటుంబాలకు, విగతజీవులుగా పడి ఉన్న వారిని చూశాక గుండెలు బాదుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు.





# జిల్లాలో సరిపడా ఇంధన నిల్వలు

### గుంటూరు జిల్లా కలెక్టర్,ఎస్పీలు స్పష్టం

**గుంటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, డీజిల్ కోసం ఆందోళన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. జిల్లాలో ఇంధన సమస్యపై వస్తున్న వార్తల పట్ల సోమవారం మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరించారు. నగరం పాలెం భారత్ పెట్రోల్ బంకును, వెంకటప్పయ్య కాలనీ లోని హెచ్.పి పెట్రోల్ బంకును స్వయంగా తనిఖీ చేయడం



జరిగిందన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో సరాసరిన రోజుకు 450 నుండి ఐదు వందల కిలో లీటర్ల విక్రయాలు జరుగుతాయని, అయితే గత రెండు రోజులుగా రోజుకు ఏడు వందల నుండి ఎనిమిది వందల కిలో లీటర్ల విక్రయాలు జరిగాయని తెలిపారు. వెయ్యి కిలో లీటర్ల డీజిల్, ఏడు వందల కిలో లీటర్ల పెట్రోల్ సోమవారం నాటికి హెచ్.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్, బి.పి.సి.ఎల్ కంపెనీల నుండి సరఫరా అయిందన్నారు. ఆదివారం నాటికి డ్రై అవుట్ అని 85 బంకులు బోర్డులు పెట్టినట్లు గమనించడం జరిగిందని, అన్ని బంకులకు ఇంధనం సరఫరా చేయడం జరిగిందని, సాయంత్రం 6 గంటల వరకు 49 బంకులలో డ్రై అవుట్ పరిస్థితి ఉందని, రెండు, మూడు గంటలలో వాటికి కూడా సరఫరా అయ్యేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈ అంశంలో ప్రత్యేక చొరవతో పనిచేస్తూ, ఆదేశాలు జారీ చేస్తున్నారని అన్నారు. మంగళ వారం ఉదయం నాటికి అన్ని బంకులు పూర్తి స్థాయిలో పని చేయుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి బంక్ వద్ద ఒక రెవిన్యూ ఉద్యోగిని, ఒక పోలీసు కానిస్టేబుల్ ను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు.

జాయింట్ కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలించడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. బంకులలో నిల్వలను అనుసరించి ముందుగా ఇండెంట్ లు పెట్టి ఇంధనం సరఫరా అయ్యేటట్లు చూస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎంత అవసరమో అంతే కొనుగోలు చేయాలని, భయాందోళనలతో అధికంగా కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులకు, అత్యవసర సేవలకు ఇంధనం పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశామని చెప్పారు. కనిష్ట నిలువలు ఉన్నా విక్రయాలు చేయాలని బంకులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే కథనాల పట్ల నిఘా పెట్టడం జరిగిందని వివరించారు. వచ్చిన పోస్టులను పోలీసు సూపరింటెండెంట్ కు పంపించామని, తక్షణ చర్యలకు ఉపక్రమించడం జరిగిందని చెప్పారు. పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ భయంతో డీజిల్ కొనుగోలు చేయవద్దని కోరారు.

# తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని అరెస్టు చేసిన తెనాలి రూరల్ పోలీసులు

**తెనాలి, ఏప్రిల్27,(ప్రభాతవార్త):** తెనాలి మండలం , కొలకలూరు గ్రామంలో రాము మహేష్(34) అను అతను తన పెద్దమ్మ కుమారుడు తిరుమలశెట్టి నాగరాజును త్రాగిన మైకంలో చిన్న చిన్న గొడవలు మనసులో పెట్టుకొని తిరుమల శెట్టి నాగరాజును గొంతులో పొడిచి హత్య చేయగా, రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు ముద్దాయి రాము మహేష్‌ని అరెస్టు చేసి జైలుకు పంపించగా, బెయిల్ పై విడుదల అయి, కోర్టు వాయిదాలకు హాజరు అవ్వకుండా తప్పించుకొని పారిపోయాడు.దీనితో కోర్టు ముద్దాయి రాము మహేష్‌ని ప్రకటించ బడిన నేరస్తుడిగా. పరిగణించి కేసు దర్యాప్తును నిలుపుదల చేశారు. సదరు ముద్దాయి గ్రామం నుండి పారిపోయి అతని యొక్క ..గుర్తింపును పూర్తిగా మాయం చేసి.. పోలీసు వారికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని కనుగొన్న తెనాలి రూరల్ పోలీసులు అతని యొక్క ఆచూకీ తెలుసుకొని కడప ఏరియాలో ఉంటున్నాడని తెలుసుకొని, ముద్దాయి రాము మహేష్ ను రూరల్ పోలీసు వారు అరెస్టు చేసి,సోమవారం కోర్టు ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించిగా గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.ముద్దాయి దొరకటంతో కోర్టు మళ్ళీ ఈ కేసును రీ ఓపెన్ చేసి దర్యాప్తును మళ్లీ ప్రారంభించినట్లు, తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు.




# గుంటూరుని స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

### నగర కమిషనర్ కే. మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త :** గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకోవడానికి నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం కమిషనర్ తన ఛాంబర్ నందు ప్రజారోగ్య, ఇంజనీరింగ్ అధికారులతో స్వచ్ఛ సర్వేక్షన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ,



రాష్ట్రంలో ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షన్ బృందాలు కొన్ని నగరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయని, గుంటూరు నగరంలో కూడా త్వరలోనే తనిఖీల నిమిత్తం పర్యటిస్తారని తెలిపారు. అందు వలన నగరంలో తప్పని సరిగా డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, పారిశుధ్య పనుల నిర్వహణ పక్కాగా జరిగేలా వార్డుల వారీగా శానిటరీ ఇన్స్పెక్టర్లు భాధ్యత తీసుకోవాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తమ పరిధిలో రోడ్ల మీద చెత్త కుప్పలు లేకుండా, ఖాళీ స్థలాల్లో వ్యర్ధాలు వేయకుండా, డ్రైన్లలో సిల్ట్ ను పూర్తి స్థాయిలో తొలగించుటకు ప్రత్యేక డ్రైవ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్ల నుండి చెత్తను సేకరించు సమయంలో వ్యర్ధాలను తడి పొడిగా విభజించి సిబ్బందికి అందజేసేలా వారికి అవగాహన కల్గించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తకుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఇళ్లల్లో హోం కంపోస్ట్ తయారు చేసేలా వారికి శిక్షణ ఇవ్వాలని, రీ సైకిల్, రీయూజ్, రెడ్యూస్ (ఆర్ఆర్ఆర్) పై ప్రజలకు అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ అధికారులు గుంటూరు నగరంలో పచ్చదనం పెంపు, జంక్షన్లను అభివృద్ధి చేయాలన్నారు. నగరంలో ఉన్న ఎస్టీపి, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో వాల్ పెయింట్స్ వేయించాలని, గుంటూరు నగరాన్నిపోస్టర్ ఫ్రీ సిటీగా చేయాలని, అనధికార బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫుట్ పాత్ లు, డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలు జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ (ఇంచార్జ్) సాంబశివరావు, డిప్యూటి కమీషనర్ సి.హెచ్ శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, యస్.యస్ సుందరరామి రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అనిల్, యస్.యస్ లు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందితునికి 10 సంవత్సరాలు జైలు శిక్ష

### -నేర ప్రవృత్తితో 29కేసుల్లో నిందితుడు

### -బాధితురాలికి లక్ష రూపాయలు పరిహారం

**గుంటూరు లీగల్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** నేరాలనే వృత్తిగా ఎంచుకొని,పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఓ రౌడీషీటర్ కు 10ఏళ్ళజైలు శిక్ష జరిమానా విధిస్తూ గుంటూరు ఐదవ అదనపు జిల్లా జడ్జి కె.నీలిమ సోమవారం తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కృష్ణాజిల్లా,జగ్గయ్యపేటకు చెందిన 22ఏళ్ళ యువతి గుంటూరు సమీపంలోని పుల్లడిగుంట,ప్రియదర్శిని ఫార్మా కాలేజిలో ఫార్మసీ విద్య అభ్యసిస్తుంది.తన స్నేహితురాలి ద్వారా పరిచయమైన మునగోటి గోపిచంద్‌తో ప్రేమలో ఉంది.పాతగుంటూరులోని ఓ సెలూన్‌లో గోపిచంద్ పనిచేసేవాడు. సంఘటనకు 10రోజుల క్రితం ఆమె అనారోగ్యంతో ఉండగా,నెహ్రూనగర్‌లోని ప్రేమికుడు గోపిచంద్ రూమ్‌కు వచ్చింది.రోజు ఆమెను గోపిచంద్ కళాశాల్లో దింపి వచ్చేవాడు.ఇలా ఉండగా 2024అక్టోబర్ 4వ తేది తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో కాఫీ తాగేందుకు గోపిచంద్,యువతి బయటకు వచ్చారు.బస్టాండ్ వద్ద కాఫీ తాగి ఇంటికి వెళ్తుండగా పోలీసులు కనపడటంతో,మరోదారిలో వెళ్తున్నారు.ఇది గమనించి చేబ్రోలు మండలం,వేజెండ్ల గ్రామానికి చెందిన రౌడీషీటర్ పోతునేని గోపి వీరి వెంటపడ్డాడు.ఒక హాస్పటల్ వద్ద వీరిని అటకాయించాడు.తాను పోలీసునని బెదిరించాడు.లాలాపేట పోలీస్టేషన్ వద్దకు తీసుకువెళ్ళి స్టేషన్‌లోనికి రావాలని హెచ్చరించాడు.యువతిని బలవంతంగా తన బైక్ పై ఎక్కించుకొని వెళుతుండగా,ఆమె ప్రేమికుడు గోపిచంద్ వాహనంలో పెట్రోల్ అయిపోవడంతో ఆగిపోయాడు.దీంతో రౌడీషీటర్ ఆమెను నెహ్రూనగర్ నీళ్ళ ట్యాంకుల సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి అత్యాచారం చేశాడు.అదేరోజు మధ్యాహ్నం యువతి ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు.నిందితుడు గురించి ఆరా తీయగా అప్పటికే 29కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.కొన్నింటిలో శిక్ష ముగించుకొని బయటకు వచ్చి తిరిగి తన నేర ప్రవృత్తిని కొనసాగిస్తున్నాడు.దొంగతనాలు,దోపిడీలు,చైన్ స్నాచింగ్,ఒంటరి మహిళలను లక్ష్యంగా అత్యాచారాలు చేసేవాడు.ఆయా కేసులు వివిధ స్టేజిల్లో విచారణలో ఉన్నాయి.సీఐ ఎం.వీరయ్య చార్జీషీటు దాఖలు చేశారు.నిందితుడిపై నేరం రుజువు కావడంతో పదేళ్ళ జైలు శిక్షతో పాటు,23వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నీలిమ తీర్పు చెప్పారు.బాధితురాలికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని నీలిమ ఆదేశించారు.ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీగల దుర్గాప్రసాద్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

# ఉండవల్లిలో ఆయుధం పట్టి వీరంగం చేసిన వ్యక్తి అరెస్టు

**తాడేపల్లి, ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** తాడేపల్లి శనివారం అర్ధరాత్రి ఉండవల్లి గ్రామంలో మారణాయుధం తీసుకొని చంపేస్తానంటూ వీరంగం సృష్టించిన ఉండవల్లికి చెందిన కునపురెడ్డి ప్రదీప్ చందు ప్రదీప్ ను తాడేపల్లి పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్న నేపథ్యంలో ఆయుధ చట్టం కింద జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, మంగళగిరి డిఎస్పి మురళీకృష్ణ నేతృత్వంలో సీఐ వీరేంద్రబాబు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో ఓ మహిళను కత్తి తీసుకొని చంపేస్తానని బెదిరించాడు. అడ్డొచ్చిన వారిని కూడా అంతం చేస్తానని వీరంగం వేశాడు. భయ భ్రాంతులకు గురైన బాధితులు తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.




# గంజాయి కేసులో 27 మంది ఖైదు





**గుంటూరు ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై మంగళగిరి రూరల్, దుగ్గిరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో మొత్తం 27 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి మొత్తం 4.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి, విజయవాడ ప్రాంతాలకు చెందిన యువకులు, విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్న ముఠాను మంగళగిరి రూరల్ పోలీసులు గుర్తించారు. >>11

# పల్నాడు జిల్లా వార్త



## శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ పునః నిర్మాణ పనులను పరిశీలించిన చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,ఏప్రిల్27,ప్రభాతవార్త:** శ్రీ రామ లింగేశ్వరస్వామి కొండ చుట్టు జరుగుతున్న గిరి ప్రతిక్షణ రోడ్డు నిర్మాణం పనులను ప్రభుత్వ చీఫ్ విప్,సీనియర్ శాసనసభ్యులు జీవి



ఆంజనేయులు సోమవారం పరిశీలించారు. ఇంజ నీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణ ాలతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవి మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ రోడ్డు 1.80 కోట్లతో నిర్మాణం పనులను రెండు నెలలుగా శరవేగంగా చేపట్టడం జరిగిందన్నారు. మరో నెల రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు గిరిప్రదక్షిణ రోడ్డు నిర్మాణం నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మెట్ల మార్గాన్ని తొలగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ నిర్మాణం,గిరిప్రదక్షిణ రోడ్డు,ఘాట్ రోడ్డు నిర్మాణం తమ హయాంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు 4 కోట్లు నిధులు కేటాయించారని మరో వారం రోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. త్రేతాయుగం నాటి చారిత్రక చరిత్ర కలిగిన వినుకొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణం, ఘాట్ రోడ్,గిరి ప్రదర్శన రోడ్డును పూర్తి చేసి ఆధ్యాత్మికంగా ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని జీవి ఆంజనేయులు వివరించారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల స్కూల్ నందు బాలుర బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్

**వినుకొండ,ఏప్రిల్27,ప్రభాతవార్త:** స్థానిక నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ బాలురకు రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును నిర్వహిస్తున్నట్టు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బి.జోన నాయక్ తెలిపారు. క్రీడా ప్రాంగణాన్ని సుపీరియర్ సిస్టర్ సిసిలీ,సిస్టర్ రాణి,సిస్టర్ సెలీన్ మరియు త్రిపురాపురం డిసి చైర్మన్ గంగినేని రాఘవరావు



,ఎన్నెస్పీ హై స్కూల్ పిడి రాధా కృష్ణమూర్తి,గణప వీరాంజనేయులు,డి.మనీ,మద్దం వెంకటేశ్వర్లు పాతశాల పీఈటి శ్రీనివాసరావు,పా పారావులు పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ వై.శ్రీనివాసరావు,అధ్యక్షులు ఇ.శివశంకర్ పర్యవేక్షణలో మే 12వ తేదీ వరకు జరగనుంది.

## ప్రారంభమైన శ్రీ భూసమేత శ్రీరంగనాయక స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవములు

**యడ్లపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం నుండి స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. నేటి నుండి మే 3వ తేది వరకు వార్షిక కళ్యాణ మహోత్సవములు రోజు వారీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తొలి రోజు పసుపుకొట్టుట మరియు పంచామృతస్నపన, శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట అనంతరం స్వామివారికి విశేష పూజతీర్ద ప్రసాద వినియోగం జరుగుతుందని, గోమాత పూజ, మూలావిరాట్లకు విశేషాలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వివిధ రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు ఆలయ అర్చకులు పర్చూరి రామకృష్ణ చార్యులు నేతృత్వంలో ధర్మకర్తలు ఆరవపల్లి మనోహార్ నాగలక్ష్మి దంపతులు మరియు అరవపల్లి బ్రదర్స్ భక్తులు పాల్గొన్నారు.



## కళాతపస్వి, సౌజన్యమూర్తి, సుప్ర సిద్ధ హార్మోనిస్ట్ షేక్ ఖుధా వన్ 25వ వర్ధంతి నేడు



**క్రోసూరు( ఏప్రిల్ 27 ప్రభాతవార్త ) :** కళా తపస్వి, సౌజన్యమూర్తి, సుప్ర సిద్ధ హార్మోనిస్ట్ కీర్తిశేషులు షేక్ ఖుదా వన్ 25వ వర్ధంతి సందర్భంగా క్రోసూరు కళాకారుల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ మస్తాన్, శిఖా శాంసన్ లు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1934 లో ప్రస్తుత పల్నాడు జిల్లా బయ్యారం గ్రామంలో పేద రైతు కుటుంబంలో జన్మించి నాదస్వర కళాకారునిగా జీవితం ఆరంభించి, శారదాంబ కటాక్షంతో హార్మోనియం సాధన చేసి అకుంఠిత దీక్షతో నిర్విరామ కృషితో తపస్సు వంటి సాధన చేసి క్రోసూరు పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధ హార్మోనిస్టుగా ఖుదావన్ ఎదిగారు అన్నారు శ్రీ పీసపాటి, శ్రీ బుర్ర, శ్రీ షణ్ముఖ, శ్రీ ఏ వి సుబ్బారావు వంటి కళా కోవిదులుకు ఆయన సహకరించారు అని అన్నారు ఆంధ్ర ఆంధ్ర ప్రాంతాల్లో శిష్యులను అభిమానులను ఆయన సంపాదించారు క్రోసూరు ప్రాంత కీర్తిని తెలుగు తేరు పై ఊరేగించిన ఘనుడు ఆయన అని పేర్కొన్నారు. కళాకారులు కళాభిమానులు మంగళవారం కోసూరు లోని శ్రీ కుదవన్ కళావేదిక నందు జరిగే వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు

## ప్రకృతి సాగుతో ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించవచ్చు : మండల వ్యవసాయ అధికారి

**అచ్చంపేట, ఏప్రిల్ 27,ప్రభాత వార్త:** పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలోని రైతు సేవా కేంద్రంలో సోమవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం (విలీవినీ) కార్యక్రమం భాగంగా గ్రామ వ్యవసాయ, ఉద్యానవన మరియు ప్రకృతి వ్యవసాయ శాఖల సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న విలీవినీ (జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం) కింద అచ్చంపేట మండలంలో 8 గ్రామాలను ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ శాతం పెరిగి, నీటి నిల్వ సామర్థం మెరుగుపడుతుందని, తద్వారా ఎల్‌నినో వంటి వాతావరణ మార్పుల ప్రభావాన్ని కొంతవరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు.పీఎండీఎస్ విధానాల వినియోగంతో పంటలకు చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తి పెరుగుతుందని, అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేయాలనే ఆసక్తి ఉన్న రైతులకు అవసరమైన ఉపకరణాలు అందుబాటులో లేకపోవడంతో, ప్రతి క్లస్టర్ పరిధిలో బయో రిసోర్స్ సెంటర్లు (తీళిది) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఘనజీవామృతం, నీమాస్త్రం, అగ్నిస్త్రం, దశపరిని కషాయం వంటి ఇన్‌పుట్స్, అలాగే విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.జిల్లా శిక్షకులు సైదయ్య మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలోని తొమ్మిది సార్వత్రిక సూత్రాలను వివరించారు. వరి, పత్తి, మిరప వంటి పంటల్లో పురుగులు, తెగుళ్ల నివారణకు ఉపయోగించే కషాయాల గురించి అవగాహన కల్పించారు.

ప్రధాన పంటతో పాటు పలు పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందని, రసాయనాలను వదిలి సహజ కషాయాల వినియోగంతో ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని తెలిపారు. సంవత్సరం పొడవునా భూమి పచ్చగా ఉండేలా చూడాలని, ఖాళీ భూముల్లో 31 రకాల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి విత్తాలని సూచించారు.

అనంతరం దొడ్లేరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, విత్తన గుళికలు తయారీపై లైవ్ డెమో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో క్రోసూరు డివిజన్ ఎంటీ జయలక్ష్మి, గ్రామ వ్యవసాయ, ఉద్యానవన మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంకులలో ఇంధన నిల్వలు నిల్.. అధికారుల పర్యవేక్షణ ఫుల్..

**బోయపాలెం సమీపంలోని బంకు వద్ద బారులు తీరిన వాహనాలు**

**ఆయిల్ కోసం పడిగాపులు పడుతున్న వాహన దారులు, రైతులు**

**బంకులలో స్టాకులు పరిశీలించిన అధికారులు**

**యడ్లపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఏ బంకుకు వెళ్లినా నో స్టాక్ బోర్డులు..ఉన్న కొద్దిపాటి అయిల్‌కు భారీ క్యూలైన్లు..ఇది మండల పరిధిలో జరుగుతున్న పరిస్థితి. మండల పరిధిలోని బోయపాలెం, యడ్లపాడు, తిమ్మాపురం, చెంఘీస్కాన్‌పేట గ్రామాలలో ఉన్న పెట్రోల్ బంకులలో ప్రస్తుత పరిస్థితి ఈ విధంగా ఉంది. అయితే బోయపాలెం గ్రామ సమీపంలోని ప్రత్తిపాడు మండలంకు చెందిన హెచ్‌పి పెట్రోల్ బంకులో కొద్దిపాటి అయిల్ ఉండటంతో దానికోసం వాహన దారులు భారీ క్యూకట్టారు. డీజిల్, పెట్రోలు కొరతతో వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. రైతు తమ అవసరాల నిమిత్తం కూడా అయిల్ దొరకటం లేదని





నిరుత్సాహం వ్యక్త పరుస్తున్నారు.

**ఇండెంట్ అనుగుణంగా సరఫరా లేదు :** ఇండెంట్‌కు అనుగుణంగా సరఫరా చేయకపోవడం వల్లే సమస్య ఎదురవుతోందని, బంకుల డీలర్లు పేర్కొంటున్నారు. అయిల్ కొరత నేపథ్యంలో ఫుల్ ట్యాంక్ చేయించేందుకు వాహనదారులు ప్రయత్నిస్తున్నారన్నారు. దీంతో డీలర్లు డీజిల్, పెట్రోల్ పరిమితులు ఉన్నాయని, వాటి అనుగుణంగానే దిగుమతులు ఉంటాయని అంటున్నారు.

**అధికారుల పర్యవేక్షణ :** మండల పరిధిలోని నాలుగు బంకులలో మండల ప్రత్యేక అధికారి మరియు మైనింగ్ ఏడి నాగయ్య, తహశీల్దార్ జెట్టి విజయశ్రీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి బంకులలో స్టాకుల వివరాలు పరిశీలించారు. బంకుల వారీగా అధికారులను నియమించి ఎక్కడా ఇబ్బందులు కలుగ కుండా ఉండాలని అదేశించారు. వాహన దారులు సమన్వయంతో ఉండి నిల్వలు రాగానే పరిమితిగా అయిల్ కొనుగోలు చేయాలని సూచించుతున్నారు.

**ఫుల్ ట్యాంక్ కొట్టిస్తే ప్రమాదం :** పెట్రోలు కొరత భయంతో అయిల్ ట్యాంక్ నిండా ఇంధనాన్ని నింపుతున్నారు వాహనదారులు, ప్రస్తుత మండుతున్న ఎండల దృష్ట్యా ఫుల్ ట్యాంక్ కొట్టించడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ట్యాంకు నిండుగా ఉన్నప్పుడు ఎండ వేడిమికి ఇంధనం వ్యాకోచిస్తుందని, లోపల ఖాళీ లేకపోతే ఒత్తిడి పెరిగి అవిరి రూపంలో బయటకు ఇంధనం వెళ్లిపోతుందని, ట్యాంకు చిన్నపాటి లీకేజీ ఉన్నా..అగ్ని ప్రమాదాలకు అస్కారం ఏర్పడుతుందంటున్నారు. వాహన తయారీ సంస్థలు పెట్రోల్ ట్యాంకులను డిజైన్ చేసేటప్పుడు, ఇంధనం వ్యాకోచించడానికి కొంత ఖాళీ వందిలి పెడతాయని, ట్యాంక్ సమార్థ్యం కంటే ఎక్కువగా, అటో కట్ అయిన తరువాత కూడా నింపడం వల్ల లోపలి ఎయిర్ లాక్ వ్యవస్ద దెబ్బతింటుందని, ట్యాంకు ఫుల్‌గా ఉన్నప్పుడు కలిగే అధిక ఒత్తిడి కారణంగా కార్బ్యురేటర్, ఫ్యూయల్ ఇంజెక్షన్ సిస్టమ్పై ప్రభావం చూపి వాహనం అగిపోవడానికి, స్టార్టింగ్ సమస్యలకు కారణమవుతుందని నిపుణులు తెలుపుతున్నారు. దీనిని గమనించ వల్సిన అవసరం వాహనదారులకు ఉంది.

## సూయజ్ శానిటేషన్ వాటర్ ప్లాంట్ పరిశీలించిన చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,ఏప్రిల్27,ప్రభాతవార్త:** పట్టణం లోని నరసరావుపేట రోడ్డు,నూజెండ్ల రోడ్డులో సూయజ్ శానిటేషన్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు పరిశీలించారు. ప్లాంట్ నిర్మాణ నాణ్యతను,పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీవీ మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా మురుగు నీటి శుద్ధి ఎంతో కీలకమని ఈ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా ఆధునిక సాంకేతికతతో ప్లాంట్‌ను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్

**శావల్యాపురం,ఏప్రిల్27,ప్రభాతవార్త:** మండలకేంద్రం శావల్యాపురంలోని పెట్రోల్ బీపీసీల్ బంకును జిల్లా జాయింట్ కలెక్టర్



సంజన సింహ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బంకులో స్టాక్ రికార్డ్స్ పరిశీలించి వినియోగదారులతో మాట్లాడారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా రెవిన్యూ అధికారి నారదముని**

**నరసరావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ



రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి జిల్లా రెవిన్యూ అధికారి నారదముని అర్జీలను స్వీకరించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ వేదిక ద్వారా ప్రజల నుంచి 232అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి నారదముని మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## డీజిల్ కొరత పేరుతో అధికంగా కొనుగోలు చేయవద్దు

**క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**నరసరావుపేట,ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజల అవసరాల మేర డీజిల్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. అవసరాలకు అనుగుణంగా మాత్రమే డీజిల్ కొనుగోలు చేయాలని కోరారు. నకరికల్లు గ్రామంలోని పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినియోగదారులతో మాట్లాడారు. అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లాలో డీజిల్ సమస్యపై అధికారులు సమర్థవంతంగా స్పందించాలన్నారు. ఏ బంక్ లోను డీజిల్ కొరత లేకుండా చూడాలి. జిల్లాలోని ప్రతి బంక్ వద్ద స్పెషల్ ఆఫీసర్స్ ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రతి బంకులో డీజిల్ నిల్వలు అయిపోకుండా ఒకరోజు ముందుగానే గుర్తించి ట్యాంకర్లను బుక్ చేయాలి. రబీ ధాన్యం తరలించే వాహనాలు, ఆక్వా రైతులకు డీజిల్ కొరత లేకుండా ప్రాధాన్యత ఇస్తున్నాం. జిల్లాలో డీజిల్ డిమాండ్, సరఫరాను పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. వినియోగదారులు సమస్య ఉన్న పక్షంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08647 252999కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. పెట్రోల్ ధరలు



పెరుగుతాయనే ప్రచారాన్ని నమ్మొద్దు. అవసరం లేకున్నా పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు. ఒకేసారి వాహనాలకు ఫుల్ ట్యాంక్ లు చేయించడం వల్ల పెట్రోల్ బంకు నిర్వాహకులు నోస్టాక్ బోర్డు పెడుతున్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా రెగ్యులర్ కన్నా 20 శాతం అదనంగా సరఫరా చేస్తున్నారు. సీఎం, పౌరసరఫరాల శాఖ మంత్రి మానిటరింగ్ చేశారు. వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపోయే విధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు.

## చెల్లని చెక్కు కేసులో జైలు,జరిమానా

**నరసరావుపేట క్రైమ్ ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** చెల్లని చెక్కు కేసులో నేరం రుజువు అవడంతో నిందితుడు పిడుగురాళ్ల కు చెందిన కొనకండ్ల మల్లేశ్వర రావుకు ఏడాది జైలుశిక్ష రూ 5000 జరిమానా, ఏడు లక్షలు ఫిర్యాదికి చెల్లించేలా సోమవారం స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఏ. సలోమి తీర్పు వెలువరించారు. నిందితుడు మల్లేశ్వరరావు 2020 డిసెంబర్ 20న ఫిర్యాది నరసరావుపేటకు చెందిన నరసరావుపేటకు చెందిన రామకృష్ణ వద్ద రూ ఆరు లక్షల 25 వేలు చేబదులు తీసుకున్నాడు. చెల్లింపులో భాగంగా 2021 డిసెంబర్ 27న నిందితుడు మల్లేశ్వరరావు రూ ఆరు లక్షల 25 వేలు కు చెక్కు ఇచ్చాడు. ఫిర్యాదు రామకృష్ణ సదరు చెక్కును తన బ్యాంక్ ఖాతాలో వసూలుకు వేసుకున్నాడు. సరిపడు నిధులు లేక అది చెల్లలేదు. ఈ మేరకు ఆయన కోర్టులో కేసు దాఖలు చేసుకున్నాడు. విచారణలో నేరం రుజువు అవడంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువడింది.

## పల్నాడు జిల్లాలో పెట్రోల్,డీజిల్ నోస్టాక్ బోర్డులు

**బంకుల్లో డీజిల్ ఉన్నా నో స్టాక్ బోర్డులు, కలెక్టర్ ఆదేశాలతో తనిఖీలు**

**కారంపూడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లాలో పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ స్టాక్ ఉన్నా లేదంటూ నోస్టాక్ బోర్డులు ఆయా బంకుల యజమానులు ఏర్పాటు చేశారు. దీంతో పెట్రోలు, డీజిల్ కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మీడియా ద్వారా ప్రచారం జరిగిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టరు ఆదేశాలతో అధికారులు తనిఖీలు చేపట్టారు. దీంతో అధికారులు దగ్గరుండి నోస్టాక్ బోర్డులు తీసేసి పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చేయడంతో వాహనదారులకు ఊరట



లభించింది. పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించడమే కానీ, కొరత లేదని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గురజాల ఎల్‌డీఓ గబ్రునాయక్, తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## కారంపూడిలో పట్టపగలే భారీ దొంగతనం

**బంగారం వ్యాపారిపై దాడి చేసి కేజీ బంగారం అపహరణ**

**కారంపూడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** సినీ ఫక్కీలో పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు బంగారు వ్యాపారిపై దాడిచేసి సుమారు రూ.కోటి 40 లక్షలు విలువ చేసే కేజీ బంగారాన్ని ఎత్తుకెళ్లిన ఘటన కారంపూడిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వినుకొండకు చెందిన శ్రీనివాసరావు బంగారం వ్యాపారి. బంగారు వస్తువులను దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎప్పటిలాగే సోమవారం కారంపూడి వచ్చిన శ్రీనివాసరావుపై ఆంధ్రా బ్యాంకు ఎరువుల కొట్ల సెంటర్లో వ్యాపారిపై దాడి చేసి సుమారు కేజీ బంగారాన్ని దుండగులు ఎత్తికెళ్లారు. వ్యాపారి శ్రీనివాసరావు రాకపోకలను గుర్తించిన దుండగులు పథకం ప్రకారమే ఈ దాడికి పాల్పడి



ఉంటారని అనుమానిస్తున్నారు. పట్ట పగలే, జనసంచారం ఉన్న ప్రాంతంలో దాడి చేసి బంగారాన్ని ఎత్తుకెల్లడంతో కారంపూడిలో భయానక వాతావరణం నెలకొంది. శ్రీనివాసరావు ఫిర్యాదుతో కారంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించగా రెండు బైకులపై వచ్చిన నలుగురు వ్యక్తులు దోపిడీ చేసినట్లు తేలింది. గురజాల డీఎస్పీ మహేశ్వరరావు, సీఐ శరత్‌బాబు, ఎస్సై వాసు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 29న మెగా జాబ్ మేళా

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** నరసరావుపేటలోని ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో ఈనెల 29వ తేదీ బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. సోమవారం విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే అరవింద బాబు వివరాలు వెల్లడిం చారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యం లో జరిగే ఈ జాబ్ మేళా ఉదయం 9 గంటలకు ప్రారంభ మవుతుందని తెలి



పారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, డీఆర్వో, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో పాటు రాజకీయ నాయకులు హాజరుకానున్నారు. ఈ మెగా జాబ్ మేళాకు 30కి పైగా బహుళజాతి ప్రముఖ సంస్థలు హాజరుకానున్నాయని అన్నారు. ఈ కంపెనీల్లో 2000కి పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ వరకు చదివిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000 1,50,000 వరకు వేతనం లభించే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఫోర్త్ క్లాస్ ఉద్యోగాల నుంచి సాఫ్ట్‌వేర్, గ్రూప్1 స్థాయి పోస్టుల వరకు అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. గతంలో మేదరమెట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో సుమారు 600 మంది అభ్యర్థులు ఎంపికై ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నారని, వారు రూ.15,000 నుంచి రూ.30,000 వరకు వేతనం పొందుతున్నారని ఎమ్మెల్యే అరవిందబాబు గుర్తుచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే 8 లక్షల ఉద్యోగాలు కల్పించామని, ఈ కార్యక్రమాన్ని ప్రతి జిల్లా కేంద్రంలో కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి పాసైన వారికి కూడా అవుట్ సోర్సింగ్ ద్వారా స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9160200625, 7702921219, 9848793357, 7779858789 పై నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## దాడి కేసులో జైలు,జరిమానా

**నరసరావుపేట క్రైమ్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** దాడి కేసులో నేరం రుజువు అవడంతో మండలంలోని జొన్నలగడ్డ గ్రామానికి చెందిన దుప్పలపూడి నాగమల్లేశ్వరరావు అలియాస్ మోషేకు ఏడాది జైలు శిక్ష రూ 1000 రూపాయలు జరిమానా విధిస్తూ స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ న్యాయ అధికారి ఆశీర్వాదం పాల్ సోమవారం తీర్పు వెలువరించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో నిందితుడు మోషే అదే గ్రామానికి చెందిన ఫిర్యాది నంబూరి ఆంజనేయులు బాబు పై 2021 ఫిబ్రవరి 12 సాయంత్రం ఏడు గంటల సమయంలో జొన్నలగడ్డ గ్రామంలో దాడి చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న నరసరావుపేట రూరల్ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు అవడంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువడింది.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 11:02 Page 1



## నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు

**నగరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఈనెల 28వ తేదీ నుండి విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి జొన్న బ్రహ్మేంద్ర తెలిపారు. జిల్లా గ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు మంత్రి పాలెం గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్ బేసిక్స్, క్యారమ్స్, చెస్, యోగ, ధ్యానం వంటి పొలంసాలను శిక్షణ ఇవ్వడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీ తత్వం అలవరచడం జరుగుతుంది అన్నారు. ఈ శిక్షణ తరగతులు నేటి నుంచి జూన్ 6వ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడతాయని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

బాపట్ల జిల్లా వార్త



## భగవద్గీత ప్రతి తరానికి ఆదర్శనీయం



**చెరుకుపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మనిషి మనుగడ, సమాజంలో మనిషి సత్ప్రవర్తన, తోటి వారికి సాయం చేయడం, ప్రకృతిలోని ప్రతి ప్రాణిపట్ల ప్రేమను కలిగి ఉండడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం, ముఖ్యంగా ప్రకృతిని కాపాడడం వంటి విషయాలు భగవద్గీత ద్వారానే నేర్చుకోగలుగుతారని భగవద్గీత వక్త చిలుకోటి లక్ష్మీనారాయణ అన్నారు. బాలల వేసవి భగవద్గీత శిక్షణా తరగతులు మండల కేంద్రమైన చెరుకుపల్లి కాపుల బజారు రాముల వారి మందిరంలో, సంత బజారు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెండో రోజు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులకు మే 17వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఉప్పు సాంబశివరావు తెలిపారు. శిక్షణా తరగతులు అనంతరం ప్రతిభా పరీక్ష నిర్వహించి విద్యార్థిని ,విద్యార్థులకు బహుమతులు అందజేయన్నారు.

# ఇంధన టెన్షన్ వద్దు..జిల్లాలో ఫుల్ స్టాక్.!

**నిరంతరాయంగా 96 బంకులకు ఇంధన సరఫరా**
**ప్రతి గంటకూ అధికారిక పర్యవేక్షణ.. నిఘాలో పంపిణీ**
**ఆక్వా, రైతులకు ప్రత్యేక వెసులుబాటు : కలెక్టర్,ఎస్పీ వెల్లడి**

**బాపట్ల, ఏప్రిల్ 27. ప్రభాతవార్త :** ప్రతినిధి:జిల్లాలో ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు భరోసా ఇచ్చారు. కొండపల్లి, ఒంగోలు ఆయిల్ డిపోల



నుంచి జిల్లాలోని 96 పెట్రోల్ బంకులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు. నిరంతర నిఘా.. గంటగంటకూ పర్యవేక్షణఇంధన పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అంతరాయం కలగకుండా రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు ప్రతి గంటకూ నివేదికలు సేకరిస్తున్నా మన్నారు.బంకుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి బంకును సీసీ కెమెరాల నిఘాలోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.రైతులు, ఆక్వా సాగుదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, బంకుల వద్ద అందుబాటులో ఉండే వీఆర్వో లేదా వీఆర్ఏల ద్వారా ధృవీకరణ పొంది ఇంధనాన్ని తీసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ ఉంచుకోవద్దని, ఇది ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ మార్కెట్‌లో ఇంధనాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటుప్రజల ఫిర్యాదులు, అత్యవసర సమాచారం కోసం జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు ఏదైనా సమస్య తలెత్తితే 9493247765 నంబర్‌కు సంప్రదించవచ్చని జిల్లా యంత్రాంగం తెలిపింది

# క్షేత్రస్థాయిలో వీడని ఇంధనం కొరత

**రేపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఇంధనం కొరత లేదని రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులు ప్రకటనలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంధనం కొరతతో వాహనదారులు సతమతమవుతున్నారు.రేపల్లె ప్రాంతంలోని కొన్ని పెట్రోల్,డీజిల్ బంకుల ఎదుట నో స్టాక్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి.అమెరికా,ఇరాన్,ఇజ్రాయిల్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధ ప్రభావంతో భారత్‌కు ఇంధన సరఫరాలో తీవ్రమైన ఆలస్యం ఏర్పడుతున్నదని ఇంధనం విక్రేతలు పేర్కొంటున్నారు.రెండు నెలలుగా ఇంధనం సమస్యను వాహనదారులు ఎదుర్కొంటున్నారు.పెట్రోల్ బంకులలో ఇంధనం నింపే ట్యాంకర్లు రానందున ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు.కొన్ని పెట్రోల్ బంకులలో ఆయిల్ ఇక అందుబాటులో ఉండదేమోనని,ధరలు పెరిగిపోతాయనే భయంతో ముందస్తు జాగ్రత్తలలో భాగంగా క్యాన్లతో క్యూ కడుతున్నారు.ట్రాక్టర్లపై క్యాన్లను తీసుకువచ్చి వాటిలో ఆయిల్ నింపాలని పెట్రోల్ బంకుల నిర్వాహకులపై రైతులు వత్తిడి తెస్తున్నారు.కొండపల్లి నుంచి ఇంధన సరఫరా ప్రారంభమైందని బాపట్ల జిల్లాలోని పెట్రోల్ బంకులకు ఇంధనం చేరుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ప్రకటించారు.వాహనదారులు అవసరానికి తగిన విధంగానే ఇంధనం కొనుగోలు చేయాలని సూచించారు.ఇంధనం విషయంలో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్



వినోద్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు.ఎటువంటి సమస్యలు ఉన్నా కంట్రోల్ రూమ్‌కు (9493247765) ఫిర్యాదు చేయాలని కలెక్టర్ ప్రకటించారు.రేపల్లె పట్టణం,భట్టి ప్రోలు,వెల్లటూరు ప్రాంతాలలో పెట్రోల్,డీజిల్ కొరతతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.ఇంధనం కొరత కారణంగా తిరిగే ఆటోల సంఖ్య తగ్గిపోయింది.కొన్ని ఆటోలు తిరుగుతున్నప్పటికీ ఛార్జీ పెంచి వసూలు చేస్తున్నారు.బాడుగలు ఉన్నా ఇంధనం లేక కార్లు షెడ్డుకే పరిమితమ య్యాయి.పూర్తిస్థాయిలో ఇంధనం లభించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## చేనేత వర్గాల సంక్షేమం కోసం కృషి : ఆర్.శ్రీనివాసరావు

**రేపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేనేత వర్గాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని చేనేత వర్గాల చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన రాచాబత్తుని శ్రీనివాసరావు చెప్పారు.సోమవారం ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధి సాధనే లక్ష్యంతో పనిచేస్తానని తెలిపారు.భారతదేశంలో వ్యవసాయం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న అసంఘటిత ఆర్థిక రంగమైన చేనేత పరిశ్రమ అభివృద్ధితోనే కార్మికుల సంక్షేమం నెరవేరుతుందని చెప్పారు.చేనేత కార్మికుల అభిరుచికి తగిన విధంగా చేనేత రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించేలా శిక్షణనిస్తూ ఉపాధి మార్గాలను విస్తృతపరచాలని ఆయన సూచించారు.చేనేత పరిశ్రమ పనితీరును పరిశీలిస్తే చేతితో మగ్గాలను ఉపయోగించి పడుగు,పేక



దారాలతో వస్త్రాలను తయారు చేసే సాంప్రదాయ కళగా గుర్తింపు పొందిందని శ్రీనివాసరావు వెల్లడించారు.చేనేత మహిళలకు ప్రధాన ఆదాయ వనరుగా మారిందని చెప్పారు.ఆధునిక యంత్రాల పోటీతో పాటు ముడి సరుకుల ధరల పెరుగుదల,మార్కెటింగ్ సౌకర్యాల కొరత వలన కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనేది వాస్తవమేనన్నారు.చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన వివరించారు.అయినప్పటికీ చేనేత కార్మిక కుటుంబాల ఆర్థిక ప్రగతికి తగిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.తన నియామకానికి కారకులైన చేనేత వర్గాల చైతన్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సిహెచ్.దేవదాస్‌కు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే చేనేత వర్గాల చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన రాచాబత్తుని శ్రీనివాసరావును ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ సమైక్య నాయకులు,చేనేత సంఘాల నాయకులు,కార్మికులు అభినందించారు.

## పిజిఆర్ఎస్‌కు 6 అర్జీలు

**రేపల్లె, ఏప్రిల్ 27. ప్రభాతవార్త:** పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఆరు అర్జీలు అందజేశారు.వ్యవసాయ గోడౌన్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని వేమూరు మండలంలోని చావలి గ్రామానికి చెందిన గోపాలం శివనాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు.రేపల్లె మండలంలోని పెనుమూడి రోడ్‌లో తమకు చెందిన పొలానికి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని సుఖవాసి స్పందన అర్జీ సమర్పించారు.పెనుమూడి మత్స్యకారుల సొసైటీలో మత్స్యకారుల పేర్లు నమోదు చేయించాలని ఎం.బసవేశ్వరరావు అర్జీ అందజేశారు.తుమ్మల రోడ్డు వద్ద గల తమ వ్యవసాయ భూమిని సర్వే చేయించాలని రేపల్లెకు చెందిన యలవర్తి గోపాలకృష్ణ అర్జీ సమర్పించారు.తమ పూర్వీకుల ఆస్తిపై జరిగిన



రిజిస్ట్రేషన్‌పై విచారణ జరిపించాలని చెరుకుపల్లి మండలంలోని పొన్నపల్లికి చెందిన పొన్నపల్లి విద్యాభాస్కర్ అర్జీ అందజేశారు.తమ పొలాన్ని సర్వే చేయించాల్సిందిగా చెరుకుపల్లి మండలంలోని పొన్నపల్లికి చెందిన డి.ప్రేమ్‌కుమార్‌రెడ్డి అర్జీ సమర్పించారు.

## కనువిందు చేసిన యోగనరసింహుడి అలంకరణ

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ స్వామివారి యోగ నరసింహుడిగా ఊంజల్‌లో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్.భట్టాచార్యులు(రాంబాబు) మాట్లాడుతూ యోగ నరసింహుడు విష్ణుమూర్తి యొక్క శాంత, ధ్యాన రూపమన్నారు.హిరణ్య కశిపుని వధించిన తర్వాత ఉగ్ర నరసింహుని కోపం తగ్గించి యోగముద్రలో(పద్మాసనం)ధ్యానంలో ఉన్న రూపమన్నారు. యోగ నరసింహస్వామి విష్ణువు యొక్క నాల్గవ అవతారమన్నారు. యోగ నరసింహుడిని ఆరాధించడం వల్ల మానసిక ఒత్తిడి, అశాంతి తొలగిపోతాయని, కార్యసిద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసమన్నారు. ఈ అలంకరణను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారుల తీరారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.ధర్మకర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, కాట్రగడ్డ రామచంద్రరావు, గుడివాడ పవన్, కూరాకుల సత్యనారాయణ, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనూరాధ, ఊటుకూరి బాజి శిరీష, సింహాద్రి వెంకటలక్ష్మి, పరాశరం రంగవల్లి, ఎక్స్ అఫిషియో సభ్యుడు పొన్నూరు బాలగంగాధర తిలక్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.





## పేదలకు సర్వీస్ ఇనాం భూములను పంపిణీ చేయాలి

**రేపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద రైతులకు సర్వీస్ ఇనాం భూములను పంపిణీ చేయాలని రాష్ట్ర జనతాదళ్(ఎస్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తాతా సాయిబాబు డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 22ఏ తొలగించినప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు అభ్యంతరాలు చెప్పడం విచారకరమన్నారు.ఆ భూములను పంపిణీ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే 2011లో దేవాదాయ శాఖ తరపున న్యాయస్థానాలలో పిటిషన్లు దాఖలైనట్లు పేర్కొనటం ఆశ్చర్యం కలిగిస్తున్నదని సాయిబాబు చెప్పారు.1980లో భూమి కొనుగోలు చేసిన రైతుల హక్కులను కాలరాయడానికి దేవాదాయ శాఖ అధికారులు రెవెన్యూ,పోలీస్ శాఖలను వినియోగిస్తున్నారని ఆయన విమర్శించారు.పేద రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారి భూములను స్వాధీనం చేసుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని తాతా సాయిబాబు కోరారు.



## చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**రేపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీటా



నాగమోహన్‌కృష్ణ స్పష్టం చేశారు.సోమవారం రేపల్లె నియోజకవర్గంలోని చేనేత సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.చేనేత కార్మికులు,సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత పరిశ్రమపై ఆధారపడే వారి సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు.క్షేత్రస్థాయిలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు,జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు వంగర భానుప్రసాద్,రేపల్లె నియోజకవర్గం చేనేత విభాగం అధ్యక్షుడు కె.సురేష్,మండల చేనేత విభాగం అధ్యక్షుడు రామకృష్ణ,నాయకులు బట్టు సుబ్బారావు ,శ్రీరంగం,సాంబశివరావు,రమేష్,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ న్యాయమూర్తులుగా ఎదగాలి
### -ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** నూతనంగా కొలువులు సాధించిన న్యాయమూర్తులు తమ కెరీర్‌లో ఉత్తమ న్యాయమూర్తులుగా ఎదగాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి సూచించారు. స్థానిక సివిల్ జడ్జి



కోర్టులో సోమవారం న్యాయమూర్తులుగా కొలువులు సాధించిన వట్టికూటి దివ్య, షేక్ రేష్మ, ఇమ్మిడిశెట్టి యలమందరావులకు స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ జడ్జి రుక్మిణి మాట్లాడుతూ న్యాయమూర్తులుగా తమ తీర్పులను సక్రమంగా, సజావుగా, పక్షపాత రహితంగా వెల్లడించి ప్రజల మెప్పును, ఉన్నత న్యాయమూర్తుల మన్నలను పొందాలన్నారు. న్యాయమూర్తిగా ఎంపికవడమంటే సామాన్యమైన విషయం కాదన్నారు. అంతటి ప్రాధాన్యత ఉన్న న్యాయమూర్తి పదవికి వన్నె తెచ్చే విధంగా నూతన న్యాయమూర్తులు ఎదగాలని రుక్మిణి ఆకాంక్షించారు. అనంతరం నూతన న్యాయమూర్తులను దుశ్శాలువాలతు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వట్టికూటి లీలాప్రసాద్, సీనియర్ న్యాయవాదులు ఎఆర్‌కెఎస్టీ సాయి, మగ్బుల్‌బేగ్, చిల్లర నాగరాజు,బొనిగల అంకమ్మరావు, బొనిగల రాజారావు, నక్కా కృష్ణ, పిల్లి విజయకుమార్, న్యాయవాద గుమాస్తాలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయవేత్త రామ్మోహన్‌రావు సేవలు చిరస్మరణీయం : పీటా నాగమోహన్‌కృష్ణ

**రేపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాజకీయ,న్యాయవాద రంగాలలో ప్రజల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించిన కరేటి రామ్మోహన్‌రావు సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ అన్నారు.సోమవారం పురపాలక సంఘంలోని 16వ వార్డులో 5వ వర్ధంతి సందర్భంగా కరేటి రామ్మోహన్‌రావు



విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీటా నాగమోహన్‌కృష్ణ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ రాజకీయవేత్తగా 16వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజల సమస్యలను పరిష్కరించారని పేర్కొన్నారు. వృత్తి రీత్యా న్యాయవాదిగా రెండు పర్యాయాలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయపరమైన నిబంధనల ప్రకారం ప్రజలకు రామ్మోహన్‌రావు న్యాయం చేశారని చెప్పారు.ప్రజలలో చెరగని ముద్రవేసుకున్న రామ్మోహన్‌రావు సేవలు ఆదర్శనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు,వైకాపా రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్‌మోహన్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు,జిల్లా అధికార ప్రతినిధి కె.వెంకటకృష్ణారెడ్డి,జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు సముద్రాల ప్రభుకిరణ్,16,21 మున్సిపల్ వార్డుల ఇన్‌ఛార్జ్‌లు ఖాదర్,రాజు,సుందరయ్య,దాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలి : ఎంపీడీవో

**చెరుకుపల్లి ,ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ సేవలను సకాలంలో ప్రజలకు అందించడంలో సిఎస్ సి కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం



నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీ వో కేజీయే శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. సి ఎస్ సి ల సమర్థవంతమైన నిర్వహణ, సేవలు విస్తరణ, గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని కార్యాచరణలో అమలు చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ పథకాల అమలు, డిజిటల్ సేవలు వినియోగం, వేగవంతమైన సేవలు అందుబాటు, గ్రామాభివృద్ధిలో సిఎస్సి ల భాగస్వామ్యం వంటి అంశాలపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల వధను అరికట్టాలి : తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త: పొన్నూరు గో సంరక్షణ కమిటి, హిందూ సనాతన ధర్మం పిలుపు మేరకు తెలగపాలెం రామమందిరం వద్ద సోమవారం గోపూజ నిర్వహించారు. గో సంరక్షణ కమిటి గోవులను రక్షించాలని, గోపూజను నిర్వహించిన కమిటి సభ్యులు మాట్లాడుతూ గోవుల సంరక్షణ కోసం సంతకాలు సేకరించి ప్రధానమంత్రి నరేంద్రమోడికి పంపుతామన్నారు. గో వధను నిర్మూలించాలన్నారు. ఈ సందర్భంగా తెలగపాలెం రామమందిరంలో స్వామివారిని వేడుకున్నారు. అనంతరం సేవ్ గోవు.....గోవు సేవ్....అనే నినాదాలు చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాము, సతీష్, సంతోష్‌కుమార్, నరేష్, దళపతిసింగ్, రాయకులవాసు, లింగమల్లు పద్మజ, ఉష, సరిత, సుధా, రోజా, లక్ష్మీ, కొత్తమాసు పద్మజ, మద్ది పద్మజ, గో సంరక్షణ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అమ్మవారి ఉత్సవాలు

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** గుంటూరు ఆర్ అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి మహోత్సవాలు అత్యంత ఘనంగా, శాస్త్రోక్తంగా, కమనీయంగా జరుగుతున్నాయి. ప్రారంభం సందర్భంగా గణపతిహోమం, వాస్తు హోమం నిర్వహించారు. 108 కలశాలతో కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారికి క్షీరాభిషేకము, అష్టోత్తర శత క్షీర సహిత పూర్ణ కలశ అభిషేకాలు నిర్వహించారు. సోమవారం నిత్య విధితోపాటు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు నేతృత్వంలో కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద గోష్టి జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సిబ్బంది, కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.



## అలరించిన పౌరాణిక పద్య నాటకాలు

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** స్థానిక రెడ్డిపాలెంలోని బ్రహ్మంగారి ఆలయ కళా ప్రాంగణం వేదికగా ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి,విజయవాడ వారి సౌజన్యంతో శ్రీ శ్రీనివాస చైతన్య కళా నాట్యమండలి అధ్యక్షులు దర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గుడి 53వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఉచిత పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు ప్రదర్శితమైనాయి.తొలుతగా ప్రదర్శితమైన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహం నాటికలో బ్రహ్మంగారిగా నల్లబోయిన నాగరాజు,ఉల్లంగుల బ్రహ్మయ్య,ఒకటవ సిద్దయ్యగా నెక్కలం శంకర్,దుర్గి సుబ్బారావు,ఏకాంబర యోగిగా అడ్డంకి బసవయ్య,పోతులూరయ్య గా చిల్లర సీతారామయ్య, గోవిందయ్యగా దర్శి శ్రీనివాసరావు,ముత్తిగా శాంతి తదితరులు చక్కటి పౌరాణిక పద్యాలతో ప్రేక్షకులను అలరించారు.అనంతరం శ్రీకృష్ణ రాయబారం పడక సన్నివేశంలో శ్రీకృష్ణుడిగా పల్నాటి సుబ్బారావు, దుర్యోధనుడిగా కొమ్మూరి సాంబశివరావు,అర్జునుడిగా యు.మునుస్వామి, పౌరాణిక పద్యాలతో అలరించారు.వీరికి హార్మోనియంపై పాగళ్ళ సురేష్,క్లారినెట్ పై రంగా,డోలక్‌పై గోసాల నరేష్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి పీజిఆర్ఎస్ : తహాశీల్దార్

పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, జవాబుదారీతనానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)ఎంతో ఉపయోగపడుతుందని తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన మూడు అర్జీలను అందుకున్నారు. అందులో రెవెన్యూకు సంబంధించి ఒకటి, పంచాయితీరాజ్‌కు సంబంధించి మరొకటి, సర్వేకి సంబంధించి ఇంకొకటి అందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గంజాయి కేసులో 27 మంది ఖైదు

5వపేజీ తరువాయి

ఈ కేసులో ప్రధాన నిందితుడు రావి మహేష్ కుమార్ గతంలోనే అనేక గంజాయి కేసుల్లో వున్నాడు. ఇతని ముఠాలోని కొందరు పాడేరు ప్రాంతానికి వెళ్లి గంజాయి కొనుగోలు చేసి, మంగళగిరి పరిసర ప్రాంతాల్లో చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ వుంటారు. అదేవిధంగా దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలో 1.620 కేజీల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసులో పోలీసుల కథనం ప్రకారం మంగళగిరి, విజయవాడ, దుగ్గిరాల, కాజా, అమరావతి ప్రాంతాలకు చెందిన యువకులు గంజాయి వినియోగానికి అలవాటు పడి, ఆర్థిక అవసరాల కోసం గంజాయి వ్యాపారం ప్రారంభించారని తెలిపారు. ఈ ముఠాకు చెందిన నిందితులు ఒడిశా రాష్ట్రం, రాయగడ ప్రాంతం నుండి గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్రయిస్తూ ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన మంగళగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం , మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ , దుగ్గిరాల ఎస్సై వెంకట రవి , పోలీస్ సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ అభినందించారు.

# నగరంలో ఖాళీ స్థలాల యజమానులు వారి స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలి

## కార్పొరేషన్ ఆదేశాలు పాటించక పోతే కఠిన చర్యలు : కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : గుంటూరు నగర ప్రజల ఆరోగ్యం,పారిశుద్ధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నగర పాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులు వారి స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి శుభ్రం చేసుకోవాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా మట్టితో పూడ్చించుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. ఒకవేళ ఈ ఆదేశాలను



పాటించని పక్షంలో నగర పాలక సంస్థ చట్టంలోని 496, 504, 639, 640, 641 సెక్షన్ల ప్రకారం నోటీసులు జారీ చేసి, నోటీసు ఇచ్చిన 7 రోజుల తర్వాత కూడా యజమానులు స్పందించని యెడల, జిఎంసి ఖర్చుతోనే ఆ స్థలాలను శుభ్రం చేయించి, ఆ ఖర్చును సదరు యజమాని నుండి ఆస్తి పన్ను బకాయి మాదిరిగా వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నగరంలోని మురుగు కాలువలు, ఖాళీ స్థలాలు, మార్కెట్ ప్రాంతాల్లో ఇష్టానుసారం చెత్త వేయడం సరికాదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు ప్రజలు, వ్యాపారులు డస్ట్ బిన్లు వాడకుండా నేరుగా చెత్తను కాలువల్లో వేయడం వల్ల అవి పూడిపోయి, మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తోందని, దీనివల్ల కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. నగరంలోని ప్రతి హోటల్, ఫంక్షన్ హాల్, వ్యాపార సముదాయం తప్పనిసరిగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకుని, సేకరించిన చెత్తను కమర్షియల్ చెత్త సేకరణ వాహనాల ద్వారా మాత్రమే తరలించాలని ఆదేశించారు. ప్రజారోగ్య కార్మికులు కాలువల్లో చెత్త పేరుకుపోకుండా గ్రిల్స్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో కూడా నిరంతరం శుభ్రం చేస్తున్నామని, నగర ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆయన కోరారు.

# పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**చిలకలూరిపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** వాసవి ఫౌండేషన్ సొసైటీ, చిలకలూరిపేట ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పట్టణంలోని చౌత్రా సెంటర్‌లోని శ్రీ వాసవి



కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి చీర సారె సమర్పించి అనంతరం నిరుపేదలకు నిత్యావసర సరుకుల బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం వాసవి ఫౌండేషన్ తరపున హాజరైన జంటలకు లక్కీ డ్రా తీసి ముగ్గురు దంపతులకు అమ్మవారి పాదాల చెంత ఉంచిన నూతన చీరలు బహుమతిగా అందజేసి ప్రసాద వితరణచేశారు. ఫౌండర్ ప్రెసిడెంట్ అయితా వెంకట ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎంవీఎస్ గుప్తా, ట్రెజరర్ శిఖాకొల్లి రామారావు దంపతులు,ఆవోపా అధ్యక్షులు చిలకలూరిపేట , వాసవి ఫౌండేషన్ సొసైటీ సభ్యులు ఆలపాటి వెంకట్రావు దంపతులు, ధర్మ సంఘం అధ్యక్షులు పసుమర్తి సూర్యప్రకాశరావు, వాసవి ఫౌండేషన్ సొసైటీ సభ్యులు పొట్టి సుబ్బారావు దంపతులు, అన్నా కోటేశ్వరరావు దంపతులు, మద్ది గురునాథం దంపతులు, కన్నమర్లపూడి శంకర్ దంపతులు, చేబ్రోలు చంద్రశేఖరరావు,కొత్తమాసు జగన్మోహన్ రావు, జల్లా మల్లికార్జునరావు,ఓబుల శెట్టి మల్లికార్జునరావు,చిరంజీవి కొత్తమాసు కార్తికేయ పట్టణ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె. కోటేశ్వరరావు ఎస్టీయు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాడితే పోయేది లేదని, సమస్యల పరిష్కారం తప్ప. రా కదలి రా ఉద్యమంలో నేను సైతం రా ... కదలి రావాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అనేక సమస్యలు సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉండి పోయాయని, 12వ పిఆర్సీ కమిషన్ నియామకం లేదన్నారు. మధ్యంతర భృతి మాటే లేదు,పెండింగ్ డీఏ ల ప్రకటనే లేదని, దీర్ఘకాలిక బకాయిల చెల్లింపులకు రోడ్డు మ్యాప్ మాటే లేదు,సిపిఎస్ జిపిఎస్ రద్దు మెరుగైన పెన్షన్ విధానం ఊసేలేదన్నారు. పాఠశాల స్థాయిలో మితిమీరిన బోధనేతర పనులు ఫ్యాప్టో మలిదశ



ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం విజయవాడ కేంద్రంగా ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఫ్యాప్టో సభ్యసంఘాల నాయకులు కార్యకర్తలు, ఫ్యాప్టో పోరుబాటకు మద్దతిస్తున్న సోదర ఉపాధ్యాయ సంఘ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలోపాల్గొన్నారని తెలిపారు. రిలే నిరాహార దీక్షలలో పల్నాడు జిల్లాకు మూడో రోజున కేటాయించడం అయిందని తెలిపారు. ఎస్ టి యు నాయకులు షేక్ మస్తాన్‌వలి, మేకల కోటేశ్వరరావు ,జయప్రకాష్, షేక్ జమీర్ భాష , వినుకొండ అక్కయ్య, చావలి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ అమ్మవారికి ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి' పూజలు

**చిలకలూరిపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** చిలకలూరిపేట చౌత్రాసెంటర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా



వాసవి ధర్మసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తూ కలియుగంలో ధర్మాన్ని రక్షించడానికి, స్త్రీ శక్తిని చాటడానికి అమ్మవారు వాసవీ కన్యకాపరమేశ్వరిగా అవతరించారన్నారు.

# పెట్రోల్,డీజిల్ పై ఆందోళన వద్దు

## పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలోని పెట్రోల్ బంక్‌లో సోమవారం స్వయంగా వినియోగదారుల వాహనాలకు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా స్వయంగా పెట్రోల్



నింపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ కోసం ఎవరు కూడా ఆందోళన చెందవద్దని పేర్కొంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన నా పాఠశాలకు, గురువులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

**-జీకే అండ్ ఎంకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'**

**చిలకలూరిపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం ..తన కుటుం బంలో జరిగే శుభకార్యంలో పాల్గొన్నట్టుగా ఉందని, నాడు తమకు విద్యనేర్పిన గురువులు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పినందునే నేడు తాము ఉన్నత స్థానాల్లో నిలిచామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పూనూరు జీకే అండ్ ఎంకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో విశిష్ట అతిథి హోదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుతో పాటు.. నాటి పూర్వ విద్యార్థులు – నేడు వివిధ రంగాల్లోని ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగించారు.





ఉపాధ్యాయుల్ని అగౌరవపరిస్తే నష్టపోయేది విద్యార్థులే తాను జీకే ఎంకే పాఠశాల విద్యార్థినని చెప్పుకోవడానికి గర్విస్తానని, తనను గెలిపించిన ప్రజలకు నేడు సేవ చేసుకునే భాగ్యం వచ్చిందంటే దానికి కారణం ఈ పాఠశాల, నాకు నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులేనని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ప్రత్తిపాటి తెలిపారు. ఒక దెబ్బ కొట్టారనో, ఒక మాట అన్నారనో విద్యనేర్పే ఉపాధ్యాయుల్ని అగౌరవపరచడం, తక్కువగా చూడటం మంచి పద్ధతి కాదని, దానివల్ల నష్టపోయేది విద్యార్థులేనని ప్రత్తిపాటి తెలిపారు. నాడు సరైన వసతులు లేక, కిలోమీటర్ల కొద్దీ నడిచి పాఠశాలకు వచ్చేవాళ్లమని, టీచర్ల చేతుల్లో ఎన్నో దెబ్బలు తిన్నాకూడా.. కేవలం బాగా చదవాలనే బలమైన కోరిక మనసులో ఉన్నందునే, నేడు ఉన్నత స్థానాల్లో నిలవగలిగామని ప్రత్తిపాటి తెలిపారు. పాఠశాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ప్రత్తిపాటి, మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థుల్ని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా అక్కడకు విచ్చేసిన పలు రంగాల ప్రముఖుల్ని (పాఠశాల పూర్వ విద్యార్థులు) పేరుపేరునా పలకరిస్తూ.. ప్రత్తిపాటి వారితో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువాజీ మదన్ మోహన్, చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గట్టినేని సాయి ,మైనార్టీ నాయకులు బేరింగ్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : చిలకలూరిపేట తహశీల్దార్

**చిలకలూరిపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పట్టణంలో డీజిల్ కొరత ఉందంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిలకలూరిపేట తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ హెచ్చరించారు. సోమవారం ఆయన పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం డీజిల్ కొరత ఉందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని బంకుల్లో తనిఖీలు నిర్వహించామని, ఎక్కడా నిల్వల సమస్య లేదని ఆయన తెలిపారు. బంకుల్లో తగినంత స్టాక్ అందుబాటులో ఉంది. ఎవరైనా యజమానులు నిల్వలు ఉండి కూడా వినియోగదారులకు డీజిల్ పోయకుండా ఇబ్బంది పెడితే,



వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా బంకులను సీజ్ చేస్తాం. అని ఆయన హెచ్చరించారు. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సూచించారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంధన కొరత పై అపోహాలు సృష్టించవద్దు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు పెట్రోల్ బంక్ లను తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త** : పెట్రోల్ కొరత పై ప్రజల్లో అపోహాలు సృష్టించవద్దని, పెట్రోల్ బంకుల వద్ద ప్రభుత్వ కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గళ్ళా మాధవి





పేర్కొన్నారు. సోమవారం పెట్రోల్ కొరత పై వస్తున్న వార్తల నేపథ్యంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి బృందావన్ గార్డెన్స్ సెంటర్, లాడ్జి సెంటర్ సహా పలు పెట్రోల్ బంకులను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బంకు నిర్వాహకులతో మాట్లాడి నిల్వ వివరాలు తెలుసుకొని నిల్వ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రస్తుతం కనిపిస్తున్న పెట్రోల్ కొరత అసలు కొరత కాదని, కేవలం కృత్రిమ కొరత వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కొన్ని ప్రచారాల కారణంగా ప్రజలు ముందుగానే భారీగా పెట్రోల్ నింపుకోవడంతో అవసరం ఒక్కసారిగా పెరిగి, బంకులపై ఒత్తిడి ఏర్పడిందని చెప్పారు. దుకాణాలు మూసివేయడానికి కూడా ఇదే కారణమని, ముందస్తుగా నిల్వలు కొనుగోలు చేయడం వల్ల సాధారణ సరఫరా కంటే ఎక్కువ అవసరం ఏర్పడిందని నిర్వాహకులు వెల్లడించినట్టు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెట్రోల్ బంక్ యజమానులు, ఆయిల్ సంస్థలతో సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి పెట్రోల్ బంక్ వద్ద ఒక గ్రామ రెవెన్యూ అధికారి, ఒక పోలీసు సిబ్బందిని నియమించి కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. అలాగే జిల్లా కలెక్టర్ కూడా పరిస్థితిని సమీక్షిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బంకుల పరిస్థితిని పరిశీలించగా, చాలా బంకులు సాధారణంగా పనిచేస్తున్నాయని, రోజువారీ విక్రయాల కంటే ఎక్కువగా విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని బంకుల్లో ఇప్పటికే ప్రభుత్వం ఒకేసారి అధికంగా పెట్రోల్ నింపకుండా నియంత్రణలు విధించిందని, కార్లకు రూ.1000 వరకు మాత్రమే, ద్విచక్ర వాహనాలకు రూ.100 నుండి రూ.200 వరకు మాత్రమే నింపాలని సూచనలు జారీ చేసినట్టు చెప్పారు. ప్రజలు భయంతో ముందుగానే ట్యాంకులు నింపుకోవడం వల్ల నిజంగా అవసరమైన వారికి ఇబ్బంది కలగకుండా చూడడమే ఈ నియంత్రణల ఉద్దేశమని స్పష్టం చేశారు. కొన్ని బంకుల్లో"నిల్వ లేదు" బోర్డులు కనిపించడానికి కారణం గత రాత్రి భారీ అవసరం వల్ల నిల్వ అయిపోవడమేనని, ప్రస్తుతం కొత్త ఆర్డర్లు పెట్టి సరఫరా కొనసాగుతోందని తెలిపారు. అలాగే ఆయిల్ కంపెనీలు ముందుగా అప్పుగా సరఫరా చేయకుండా, అదే రోజున చెల్లింపు చేయాల్సిన విధానం అమలులోకి రావడంతో కొంత ఆలస్యం జరుగుతోందని వివరించారు. అయితే ఈరోజు రాత్రి లేదా రేపటి ఉదయం నాటికి ఎక్కువ శాతం బంకులు పూర్తిగా సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. ప్రజలు భయపడకుండా ప్రశాంతంగా ఉండాలని, అవసరానికి మించిన పెట్రోల్ నిల్వ చేయకుండా సహకరించాలని కోరారు. ప్రభుత్వం, అధికారులు, పోలీసులు కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి స్తున్నారని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** : చిన్న వయస్సులో ఉన్న పిల్లలు/క్రీడాకారులు క్రీడలను కొనసాగించడానికి వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం వివరాలను విలేకరులకు తెలియజేశారు. చిన్నారులను ఉత్తేజ పరచడం, పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడం, క్రీడలలో క్రమ శిక్షణ గల క్రీడాకారులను, ప్రతిభావంతులను గుర్తించి వారికి సరైన శిక్షణ అందించడం వేసవి క్రీడా శిక్షణా క్యాంపుల ముఖ్య ఉద్యేశమన్నారు.ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం 202627 సంవత్సరానికి గాను మే 1వ తేది నుండి మే 31వ తేది వరకు క్యాంపు జరుగుతుందన్నారు. 8 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా 27



(ప్రతి శిబిరంలో 30 మంది బాలురు మరియు 30 మంది బాలికలు) వేసవి క్రీడా శిక్షణా క్యాంపులు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి. నరసింహారెడ్డి , స్టెప్ సూపరింటెండెంట్ పి. రమణ , యస్.జి.ఎఫ్ సెక్రటరీ యన్.సురేష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి

**కారంపూడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాచవరం గ్రామానికి చెందిన జక్కిరెడ్డి నాగిరెడ్డి వైసీపీ పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా



ఉన్నారు. ఆయన ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు. కుటుంబానికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులు యెనుముల మురళీధర్‌రెడ్డి, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, కారంపూడి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో అధికారుల తనిఖీలు

**మాచర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దారు కిరణ్‌కుమార్ సంబంధిత అధికారులతో కలిసి మాచర్ల పరిధిలోని పెట్రోల్ బంకులను ఆకస్మికంగా పరిశీలించారు. బంకుల్లో అందుబాటులో ఉన్న పెట్రోలు, డీజిల్ నిల్వలను స్వయంగా తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సరఫరాలో ఎలాంటి




అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన కనీస స్టాక్‌ను తప్పనిసరిగా నిల్వ ఉంచాలని, ముఖ్యంగా అంబులెన్సులు, అత్యవసర సేవలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని తహశీల్దారు ఆదేశించారు. అదేవిధంగా పరిస్థితులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి, వారి ఆధ్వర్యంలో నిరంతర పరిశీలన కొనసాగుతుందని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని యాజమాన్యాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోలు బంకుల వద్ద జనం బారులు

**గురజాల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** : గురజాల పట్టణంలోని ఆదివారం, సోమవారం పెట్రోలు బంకుల వద్ద జనం బారులు తీరారు. బంకుల వద్ద నోస్టాక్ బోర్డులు వెలవడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. తహసీల్దార్ దుర్గేష్ బంకుల్లో స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోలు బంకుల వద్ద సిబ్బందిని నియమించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. బంకుల్లో స్టాక్ నిల్వలను నమోదు చేసుకున్నామన్నారు. ఆయన వెంట సీఐ భాస్కర్, కమిషనర్ శివన్నారాయణ, సిబ్బంది ఉన్నారు.

# విత్తన గుళికలతో వేసవిలోనూ సిరులు

## ప్రకృతి వ్యవసాయంతోనే భూసారం పెంపు: జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి

**నాదెండ్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** విత్తన గుళికల (సీడ్ బాల్స్) సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా వేసవి కాలంలోనూ పంటలను విజయవంతంగా పండించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీపీఎం) కె. అమల కుమారి తెలిపారు. సోమవారం నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామంలో రైతు భవనం శ్రీనివాసరెడ్డి పొలంలో ఖినేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌ఖి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రకృతి వ్యవసాయ గ్రామాల ఎంపి కఈ సందర్భంగా అమల కుమారి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నాదెండ్ల మండలంలోని ఐదు గ్రామాలను ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వల్ల భూమిలో కర్బన శాతం పెరిగి, నీటి నిల్వ సామర్థం మెరుగుపడుతుందని వివరించారు. దీనివల్ల పంటలకు చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తి లభిస్తుందని పేర్కొన్నారు.

**రైతు ముంగిటకే బయో రిసోర్స్ సెంటర్లు :**

సొంతంగా ఉపకరణాలు తయారు చేసుకోలేని రైతుల కోసం గ్రామాల్లో బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వీటి ద్వారా ఘనజీవామృతం, నీమాస్త్రం, అగ్నిస్త్రం, దశపర్ణి కషాయం వంటి ప్రకృతి సిద్ధమైన ఇన్‌పుట్స్‌ను రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతి రైతు తన పొలంలో కొంత భాగమైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని, వరి, పత్తి, మిరప పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణకు రసాయనాలకు బదులు కషాయాలను వాడాలని సూచించారు. 365 రోజులు పచ్చదనం అదనపు ఆదాయం భూమి ఏడాది పొడవునా పచ్చగా ఉండేలా చూడాలని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న భూముల్లో 31 రకాల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి చల్లాలని రైతులకు అవగాహన కల్పించారు. బహుళ పంటల విధానం ద్వారా పెట్టుబడి తగ్గి రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. అనంతరం విత్తన గుళికల తయారీ, ద్రవ జీవామృతం, బీజామృతం తయారీ విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా ఎటిఎం మోడల్, ఏగ్రేడ్ మోడల్‌ను పరిశీలించిన ఆమె, రైతులకు పీఎండీఎస్ ప్రయోజనాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంటి సాగి శ్రీనివాసరావు, రైతు శ్రీనివాసరెడ్డి, గ్రామ రైతులు మరియు వ్యవసాయ, ఉద్యానవన శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం 16వ వార్డులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహకల్ప పథకం (గృహ ప్రవేశ) కార్యక్రమం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి సొంతిళ్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. 2014–19లో పేదల సొంతింట కలను నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5, గ్రామాలలో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిపోయారన్నారు. 2014–19లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్



రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఇళ్లతో పాటు రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అందిస్తోందన్నారు. సమగ్ర గృహ నిర్మాణం అభివృద్ధికి మరో సోపానంపేదవాళ్ళు కూడా సౌకర్యవంతమైన ఇంటిలో జీవించాలనే సదుద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సొంత స్థలం ఉండి ఇళ్ల నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుందని, పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనుందని తెలిపారు. ఇందులో రాష్ట్ర వాటా 40 (రూ.1.50 లక్షలు) కాగా కేంద్రం వాటా 60 (రూ.2.50 లక్షలు) గా ఉంది.వీటితో పాటు పీఎంఏవై 1.0 కింద పెండింగ్లో ఉన్న వాటిలో 8.25 లక్షల ఇళ్లను, అర్బన్ 2.0, రూరల్ 2.0 పథకాలు ప్రారంభించి 5 లక్షల ఇళ్ల నిర్మించి భవిష్యత్ గృహనిర్మాణానికి బాటలు వేసాం,2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం మా ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

MN 10 final:MN 10 final 01/01/2001 11:06 Page 1



# ఆలోచింప చేసిన గజేంద్రమోక్షణం ప్రవచనం

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ గాయత్రీ మందిరం-శంకరమఠంలో ఆదివారం రాత్రి ప్రతిమాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గజేంద్రమోక్షణం అనే అంశంపై ప్రవచనం జరిగింది. మార్కాపురం జిల్లా, కంభం పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు పాపిశెట్టి శశికుమార్ గజేంద్రమోక్షణంపై ప్రవచనం చేశారు.




గజేంద్రమోక్షణంలోని పద్యాలను పారాయణం చేయడం, వినడం ద్వారా సర్వసుఖాలు కలుగుతాయన్నారు. పోతనామాత్యుడు శ్రీమద్భాగవతాన్ని రచించి భక్తిమార్గానికి చక్కని మార్గం ఏర్పాటు చేశారన్నారు. గజము, మొసలి వృత్తాంతాన్ని వివరిస్తూ వీరు ఇరువురు పూర్వజన్మలో ఇంద్రద్యుమ్నుడు, హూహూ అనే గంధర్వరాజులన్నారు. శాపము వల్ల జంతువులుగా జన్మించినట్లు చెప్పారు. గజేంద్రుడు సరస్సులో నీరు తాగుతున్న సమయంలో నీటిలో ఉన్న మొసలి దాని కాలు పట్టుకోవడం, వేల ఏళ్ళు పోరాడినా గెలవలేక చివరకు తామరపువ్వును పట్టుకని శ్రీమహావిష్ణువును ప్రార్ధించడం, శ్రీ మహావిష్ణువు తన చక్రాయుధంతో మొసలిని ఖండించి గజేంద్రునికి విముక్తి కల్పించిన ఘట్టాన్ని కనులకు కట్టినట్లు వివరించారు. మహాకవి బమ్మెర పోతనామాత్యుడు ఈ కథను సూతమహర్షి, పరీక్షిన్మహారాజుకు చెప్పినట్లు చక్కగా రూపకల్పన చేశారన్నారు. గజేంద్రుడు-మకరుడు మధ్య జరిగిన పోరును పోతనామాత్యుడు "పులుల మొత్తంబులు పొదరిండ్లలో దూఱు....సిరికించెప్పడు శంఖ చక్రయుగముం జేదోయి సంధింపడే"....అనే పద్యాల ద్వారా చలా చక్కగా వివరించారు. భూమిపై సంచరించే గజేంద్రమునకు, నీటిలో ఉండే మొసలికి పోరాటం ఎట్లు సంభవించిందన్న విషయాన్ని కూలంకషంగా చెప్పారు. అదేవిధంగా గజేంద్రాన్ని రక్షించడం విష్ణువుకు ఎలా సాధ్యపడింది...?అరణ్యంలో సంచరించే మదపుటేనుగులు విష్ణువును ఏ విధంగా శరణు కోరాయి...? అనే విషయాలను ప్రవచనకర్త శశికుమార్ చక్కగా ప్రవచించారు. పాలసముద్రంలోని త్రికూటపర్వతం, ఆ పర్వతంపై ఉన్నటువంటి బంగారు, వెండి, ఇనుము శిఖరములకు సంబంధించిన విషయాలను తెలిపారు. గజేంద్రము-మకరము భీకరమైన పోరుతో జరిగిన మార్పులను చెప్పారు. అడవి ఆవులు, ఎద్దులు, భల్లూకములు, ఖడ్గ మృగాలు, కోతులు, అడవి కాకులు, గుడ్లగూబలు మొదలైన జంతువులు కిక్కిరిసి ఉన్నట్లు చెప్పారు. ఒక్కమాటలో చెప్పాలంటే గజేంద్రమోక్షణం ప్రవచరం వీక్షకుల మనసులను ఆలోచింపచేయడంతోపాటు భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బ్రాహ్మణ మహాసభ గౌరవాధ్యక్షుడు కొలను మంగనాథరావు అధ్యక్షత వహించారు. అనంతరం ప్రవచనాకారుని దుశా ్శలువా,ప్రశంసాపత్రంతో ఘనంగ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి ఎఆర్కెఎస్టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధరతిలక్, విశ్రాంత తెలుగు పండితులు ఎం.కృష్ణకిషోర్, నాగలింగం హరిహరపంత్, సూరా రామారావు, భాస్కరరావు, పరాశరం శేషుకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి వాలీబాల్ లీగ్4 2వ రౌండ్ డ్రా

## 32 జట్ల మధ్య 16 ఉత్కంఠభరిత మ్యాచ్‌లకు రంగం సిద్ధం

**మంగళగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మంగళగిరి వాలీబాల్ లీగ్4, రెండవ రౌండ్‌లో జరగనున్న మ్యాచ్‌లకు సంబంధించిన డ్రా కార్యక్రమం సోమవారం సాయంత్రం తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జట్టు సభ్యులు, క్రీడాకారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. రెండవ రౌండ్‌లో మొత్తం 32 జట్లు పోటీపడగా,వాటి మధ్య 16 మ్యాచ్‌లు జరగనున్నాయి. డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, జట్లకు మ్యాచ్‌ల క్రమాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి లు మాట్లాడుతూ మంగళగిరి వాలీబాల్ లీగ్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాబోయే రెండవ రౌండ్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగనున్నాయని, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ



పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, ఏపీ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, షేక్ రియాజ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి వేడుకలు

**గుంటూరు ఏప్రిల్ 27,ప్రభాతవార్త ప్రతినిధి :** రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతిని ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు



జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాల్లో జరిగిన వేడుకలకు రాజా వాసిరెడ్డి వంశానికి చెందిన 6వ తరం వారసుడు అమరావతి సంస్థానం ఫౌండర్ ట్రస్టీ శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ మన్నే సుల్తాన్ బహదూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 266వ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపునకు కృషి చేసిన అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

**చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన రాజు**

18 వ దశకంలో వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఆంధ్రదేశ చరిత్రలో అపూర్వమైన జమీందారు, పరిపాలన దక్షుడు. గుంటూరు, కృష్ణా ప్రాంతాలను పరిపాలిస్తూ శాంతి భద్రతలను నెలకొల్పి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఆయన పాలనలో వ్యవసాయం విస్తృతంగా అభివృద్ధి చెందింది.అమరావతిని రాజకీయ, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దిన మహానుభావుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచింది. అమరేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి విశేష కృషి చేయడంతో పాటు మంగళగిరి, చెబ్రోలు, పొన్నూరు ప్రాంతాల్లో అనేక ఆలయాలను నిర్మించి, పునరుద్ధరించారు. ధర్మప్రచారం, అన్నదానాలు, గోసంరక్షణ వంటి సేవా కార్యక్రమాలకు ఆయన విశేష ప్రాధాన్యత ఇచ్చారు. 300కు పైగా దేవాలయాలను నిర్మించి చరిత్ర సృష్టించారు .108 దేవాలయాలను ఒకేసారి ధ్వజస్తంభాలను ప్రతిష్టించారు.కవులు, పండితులను ఆదరించి సాహిత్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించారు. ప్రజల సంక్షేమం కోసం న్యాయపాలన, పారదర్శక పరిపాలనకు ప్రాముఖ్యత ఇచ్చిన దూరదృష్టి నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారు.

# పీఏగా ట్రాన్స్‌జెండర్

## గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి కీలక నిర్ణయం

**గుంటూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన వ్యక్తిగత కార్యదర్శిగా ఓ ట్రాన్స్ జెండర్‌ను నియమించుకున్నారు. బీకాం చదివిన ఓ ట్రాన్స్ జెండర్ అమ్మాయి. ఉద్యోగం కావాలని గల్లా మాధవి కార్యాలయంలో సంప్రదించారు. దీంతో ట్రాన్స్ జెండర్లకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఆమెను పీఏగా నియమించుకున్నారు గల్లా మాధవి. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి



వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమాజంలో వివక్షకు, అవమానాలకు గురౌతున్న ట్రాన్స్ జెండర్‌కు అండగా నిలబడ్డారు గల్లా మాధవి. తన కార్యాలయంలో ట్రాన్స్ జెండర్‌కు ఉద్యోగం కల్పించి.. తన నిబద్ధతను మాటల్లో కాకుండా, చేతల్లో చేసి చూపించారు. ట్రాన్స్ జెండర్లకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించే దిశగా.. తన వ్యక్తిగత సహాయకురాలిగా ట్రాన్స్ జెండర్‌ను నియమించుకుని సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద, రైళ్లల్లో ట్రాన్స్ జెండర్లను గమనించినప్పుడు ఎందుకు వీరిలా ఉంటున్నారని తనకు అనిపించేదని గల్లా మాధవి చెప్తున్నారు. ఇదే విషయాన్ని వాళ్లను అడిగినప్పుడు సమాజంలో అందరూ తమను వెలివేసినట్లుగా చూస్తున్నారని.. తమను ఎవరూ ఆదరించటం లేదని తనతో చెప్పినట్లు తెలిపారుట్రాన్స్ జెండర్ల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. చదువు లేకపోవటంతో వారు వెనకబడుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే వీరిలోనూ కొంతమంది చదువుకున్న వారు ఉన్నారన్న గల్లా మాధవి.. ఇటీవల తిరుపతి పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న ట్రాన్స్ జెండర్లు తమకు వారి సమస్యలు చెప్పుకున్నారని అన్నారు. దీంతో వారికి ఏదైనా పరిష్కారం చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కుక్కల హక్కులు, వాటిని కాపాడాలని పోరాడే ప్రస్తుత రోజుల్లో ..ట్రాన్స్ జెండర్ల కోసం మాత్రం ఆలోచించేవారు తక్కువయ్యారని గల్లా మాధవి అభిప్రాయపడ్డారు. ఏప్రిల్ ఆరో తేదీన ట్రాన్స్ జెండర్ అయిన ఓ అమ్మాయి తన వద్దకు వచ్చి, తాను బీకాం చదువుకున్నానని, ఉపాధి కల్పించాలని కోరిందని.. దీంతో తన కార్యాలయంలో ఉద్యోగం కల్పించినట్లు గల్లామాధవి వివరించారు. ఇంకో నలుగురు వచ్చినా కూడా ఉద్యోగం కల్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు.మరోవైపు ట్రాన్స్ జెండర్లకు కూడా మిగతా వారితో పాటుగా సమాజంలో గౌరవం, హోదా, సమానత్వం కావాలని గల్లా మాధవి



ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ ఉద్యోగాల సమయంలో ట్రాన్స్ జెండర్లు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు పింఛన్లు, ఇళ్లు అందిస్తూ వారికి అండగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి వెల్లడించారు.

# వార్షికోత్సవ వేడుకకు ఏఎన్‌యు ముస్తాబు

## - నేడు, రేపు నిర్వహణ, ప్రత్యేక అతిథిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ విజేత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్27, ప్రభాతవార్త:** వర్సిటీలోని 5 అంతర్గత కళాశాలల వార్షికోత్సవ వేడుకలు ఒకే వేదికపై నిర్వహించేందుకు ఏఎన్‌యు ముస్తాబైంది. ఆర్ట్స్, సైన్స్, ఫార్మశీ, వ్యాయామ విద్య, ఆర్కిటెక్చర్ కళాశాలలు ఒకే వేధికగా వార్షికోత్స సంబరాలకు సిద్ధమయ్యాయి. ఈ వేడుకలకు కన్వీనర్‌గా ఆచార్య ఎం.త్రిమూర్తిరావు వ్యవహారిస్తున్నారు. వేడుకల నిర్వహణకు 8కమిటీను నియమించారు. ఈకమిటీల కన్వీనర్‌లు, సభ్యులతో సోమవారం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంను ఉద్దేశించి సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య యం.సురేష్‌కుమార్, కన్వీనర్ ఆచార్య యం.త్రిమూర్తిరావులు మాట్లాడారు. వర్సిటీ 50ఏళ్ళ స్వర్ణోత్సవాలను ఈ ఏడాది నిర్వహించనుందని, ఈ క్రమంలో 5కళాశాలలు ఒకేరోజు ఒకే వేధికగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాయి. ఈనెల 28న మ్యూజిక్ ఈవెంట్‌ను, 29న వార్షికోత్సవ సంబరాలను నిర్వహించనుంది. కమిటీల కన్వీనర్‌లు, సభ్యులు వారికి కేటాయించిన బాధ్యతలు లోటులేకుండ నిర్వహించాలన్నారు. మంగళవారం సాయంత్రం 5గం. నుంచి మ్యూజికల్ ఈవెంట్ జరుగనుందని, దీనికి ఏఎన్‌యు పూర్వవిద్యార్థి, కళారత్న ఇంటర్నేషనల్ ఫోక్ సింగర్ దామోదర గణపతిరావు హాజరుకానున్నారని పేర్కొన్నారు. బుధవారం జరిగే కార్యక్రమానికి మరొక పూర్వ విద్యార్థి, 3సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన డా.గజల్ శ్రీనివాస్ హాజరౌతారని తెలిపారు. ముఖ్యఅతిథిగా వీసి గంగాధరరావు, గౌరవ అతిథులుగా రెక్టార్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ఆహ్వానితులుగా ఓఎస్‌డి ఆచార్య రవికుమార్ పాల్గొంటారన్నారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.తేజోమూర్తి, ఆచార్య కె.వి.నిరుపమ, ఆచార్య వరప్రసాదమూర్తి, ఆచార్య బ్రహ్మాజీరావు, ఆచార్య మధుబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# యోగ నారసింహునిగా భక్తులకు దర్శనమిచ్చిన భావదేవుడు

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** అతి పురాతన దేవాలయాలలో ఒకటైన శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మీ సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత కన్నుల పండువగా, వీనుల విందుగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు అయిన సోమవారం ఉదయం స్వామి అమ్మవార్లకు విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పెండ్లికుమారున్ని చేశారు. సాయంత్రం విశేషహోమం, బలిహరణ, తీర్ధగోష్టి జరిగిన తర్వాత స్వామివారు సింహవాహనంపై యోగనారసింహుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్. కె.ఆర్.భట్టాచార్యులు(రాంబాబు) సింహవాహన వైశిష్ట్యాన్ని వివరిస్తూ పరాక్రమానికి, వేగమునకు సింహం ప్రతీక. "మృగాణాంచ మృగేంద్రోహం" అని గీతాచార్యుడు చెప్పినట్లు జంతువులలో సింహం తానేనని సమస్త భూమండలాన్ని



తన పరాక్రమముతో, కరుణా కటాక్ష వీక్షణాలతో దృష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేయగలవాడను నేనేనని స్వామివారు ఈ వాహనసేవ ద్వారా భక్తులకు తెలియజేశారు. దేవాలయాన్ని విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పొన్నూరు, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందారు. అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్ తదితరులు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, కాట్రగడ్డ రామచంద్రరావు, గుడివాడ పవన్, కూరాకుల సత్యనారాయణ, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనూరాధ, ఊటుకూరి బాజి శిరీష, సింహాద్రి వెంకట లక్ష్మి, పరాశరం రంగవల్లి, ఎక్స్ అఫిషియో సభ్యుడు పొన్నూరు బాలగంగాధర తిలక్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# చిత్రకళలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

## ఎమ్మెల్యే రామాంజనేయులు.

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** చిత్రకళలు మన సంస్కృతికి ప్రతిబింబమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. గుంటూరు జేకేసి కాలేజీ రోడ్



నందుగల వేలటూరి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో కళా ఉత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ..విద్యారులు మరియు యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు నిర్వహించే ఆర్ట్ ఫెస్టివల్ ఎంతో ఉపయోగపడ తాయన్నారు. కళాకారులకు ప్రోత్సాహం అందించడం, మన సంప్రదాయ కళలను భావితరాలకు పరిచయం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ వేడుకలో చిత్రలేఖనం, శిల్పకళ, హస్తకళలు, సాంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటిచెప్పారు. కళలను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మంచి భావాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వేలటూరి ఆర్ట్ అకాడమీ వారికి , విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ళను కూల్చడం దుర్మార్గం : బలసాని కిరణ్ కుమార్

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పేదల గూడును కూల్చడం ఎంతో దుర్మార్గమైన చర్యని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు. గుంటూరు రూరల్ మండలం, 41వ డివిజన్ పరిధిలో గల స్వర్ణభారత్ నగర్ కాలనీ 20వ లైన్ నందు గత 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారి ఇళ్లను కూల్చే కార్యక్రమం సోమవారం అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ..హైవే పనులకు అడ్డంగా ఉన్నాయని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా పేదల గూడును కూల్చే విషయం తెలుసుకొని, అక్కడికి చేరుకుని బాధిత కుటుంబాలకు అండగా నిలిచి వారితో మాట్లాడి ధైర్యం నింపారు. పేదల ఇళ్లను కూల్చడం దుర్మార్గపు చర్య అన్నారు. కూలుస్తున్న ఇళ్ల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం మరియు పునరావం అందించాలని డిమాండ్ చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే బాధితులకు నివేసిన స్థలాలు మంజూరు చేయాలన్నారు. పోలీస్ అధికారులు స్థానికులను భయబ్రాంతులకు గురిచేస్తే తగిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరుగారుస్తున్న కూటమి ప్రభుత్వం : గోపిరెడ్డి

**నరసరావుపేట,ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కొత్త పలుకు పేరుతో రాధాకృష్ణ చేసిన నీచమైన వ్యాఖ్యలపై కేసులు నమోదు చేయాలని వైకాపా నేతలు సోమవారం విజ్ఞప్తి చేశారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గోపిరెడ్డి




శ్రీనివాస్ రెడ్డి , పెదకూరపాడు పార్టీ సమన్వయకర్త శ్రీ నంబూరి శంకర్రావు, సత్తనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి లు జిల్లా పార్టీ నేతలు ఎస్పీ కృష్ణారావును కలిసి ఏబీఎన్ రాధాకృష్ణ పై తక్షణమే కేసు నమోదు చేయాల్సిందిగా కోరారు . అదేవిధంగా పల్నాడు జిల్లా కలెక్టర్ ని కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పల్నాడు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి సంబంధించిన వేతనాలు కూలీలకు ఇవ్వడం లేదన్నా రు. రూ.234 కోట్ల రూపాయలు ఎన్ ఆర్ జి ఎస్ బకాయిలు ఉన్నాయని, ఈ ప్రభుత్వానికి రాజధాని మరియు వారి మంత్రులు , కుటుంబ సభ్యుల దోపిడి తప్ప ఏమి పట్టటం లేదన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవని , కూలీల వలసలను ఆపడానికి ఏర్పాటుచేసిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో కూలీలకు వేతనాలు కూడా చెల్లించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు.43 డిగ్రీల ఎండలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుంటే కనీసం వారికి ఇవ్వడానికి గుక్కెడు మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ,ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు పీడీలు ఏం చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశ్నించారు ?ఇద్దరు ఉపాధి హామీ కూలీలు పల్నాడు జిల్లాలో ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు సైతం ఉన్నాయని గుర్తు చేశారు. నకిలీ జాబ్ కార్డులు తయారుచేసి ఈ నిధులను కొల్లగొడుతూ ఎన్ఆర్జిఎస్ పథకాన్ని అవినీతిమయం చేశారన్నారు. వైకాపా వారికి జాబ్ కార్డులు కూడా ఇవ్వడం లేదని విమర్శలు చేశారు.టీడీపీ కి చెందిన వ్యక్తులు బరంపేట లో తిరుపతమ్మ గుడి దగ్గర సుమారు 1.05 లక్షల రూపాయల విలువచేసే 8 సెంట్లు ఖాళీ స్థలాన్ని కబ్జా చేశారన్నారు.ఈ కబ్జా చేసిన స్థలంలో షెడ్లు నిర్మించారని, స్థానికులు ఈ కబ్జా పై ఫిర్యాదు చేస్తే వారి పై దాడి చేయించాడన్నారు. తక్షణమే కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడా స్టేడియంలో యూజర్ చార్జీల వసూళ్లు నిర్ణయం ఆపాలి

## వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నరసరావుపేట డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో యూజర్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, మైదానంలో పిల్లలు ఆటలు ఆడుకోవాలంటే నెలకు రూ.2,500 కట్టాల్సిన దుస్థితి ఆటగాళ్లకు ఏర్పడిందని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు ఆడుతున్న క్రీడాకారుల నుంచి వేల రూపాయల యూజర్ చార్జీలు దండుకుంటున్నారనే సమాచారంతో నరసరావుపేట డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంను సోమవారం వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులు చేయకుండా నిర్వీర్యం చేశారని, రెండు నెలలుగా జిమ్ మరియు షటిల్ కోర్టును మూసివేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం స్టేడియంను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత పాతికేళ్ళుగా ఎన్నడూ లేని విధంగా స్టేడియంలో క్రికెట్ మరియు ఇతర ఆడుకునే వారి వద్ద నుంచి యూజర్ చార్జీల పేరుతో డబ్బు వసూలు చేసింది లేదన్నారు. ఆటగాళ్లకు ప్రోత్సాహాలు అందించి క్రీడాలను ప్రోత్సహించాల్సినది పోయి వారి వద్ద నుంచే డబ్బులు వసూలు చేయడం అన్యాయమన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా యూజర్ చార్జీలు వసూలు చేయకుండా ఆటగాళ్లని ప్రోత్సహించామని చెప్పారు. ప్రస్తుతం స్టేడియం ఇన్చార్జిగా వచ్చిన నరసింహారెడ్డి అనే వ్యక్తి గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఇక్కడకు వచ్చి యూజర్ చార్జీలు వసూలు చేయాలని చూశాడని తక్షణమే అతన్ని వెనక్కి పంపించామని అన్నారు. కలెక్టర్ స్పందించి యూజర్ చార్జీలు లేకుండా ఆటగాళ్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలం అయినా ఎందుకు



స్విమ్మింగ్ పూల్ ప్రారంభించలేక పోయారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా పెట్రోల్ మరియు డీజిల్ కొరత లేదని, కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇటువంటి పరిస్థితి ఎందుకు వచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? కూటమి ప్రభుత్వ చేతకానితనం వల్లనే రాష్ట్రంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేదని ఈ ప్రభుత్వానికి పరిపాలన చేతకాదని తీవ్రంగా విమర్శించారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా ఆటగాళ్లకు స్టేడియంలో ఆడుకునే స్వేచ్ఛను కల్పించాలని వైసీపీ తరఫున డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'గోమాతను కాపాడాలి..గోమాతను రక్షించాలి'

**చిలకలూరిపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలో గోసేవా ఢిల్లీ కేంద్రం సూచన మేరకు ఢిల్లీ నుంచి గల్లీ వరకు గోమాతను కాపాడాలి.. గోమాతను రక్షించాలి.. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని చిలకలూరిపేట పట్టణంలో గోమాతలతో చిలకలూరిపేట ఎన్టీఆర్ కాలనీ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు పట్టణ పురవీధుల్లో గోమాతను రక్షించాలి.. గోమాత సంరక్షించాలి ..గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్టీఆర్ కాలనీలోని గో సంరక్షణ శాఖ చైర్మన్ చల్లా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ ఆదిత్య బ్రాహ్మణ సంఘం ఆర్యవైశ్య సంఘం మరియు పట్టణంలోని పలు హిందూ



సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ పట్టణంలోని పురవీధుల గుండా తహశీల్దార్ కార్యాలయం చేరుకుని తహశీలానదర్ హుస్సేన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం ద్వారకామాయి చాటికుంట చైర్మన్ చల్లా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.




# శతకొట్టేదెవరు?

## నేడు పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఢీ



**ఢిల్లీ క్యాపిటల్స్ 265 రన్స్**
**సన్‌రైజర్స్ హైదరాబాద్ 220 రన్స్**
**చెన్నై సూపర్ కింగ్స్ 210 రన్స్**
**ముంబై ఇండియన్స్ 196 రన్స్**
**గుజరాత్ టైటాన్స్ 166 రన్స్**
**లక్నో ముందు 255 రన్స్**

పైవన్నీ స్కోర్లన్నీ పంజాబ్ కింగ్స్ ముందు ఆయా జట్లు ఉంచిన టార్గెట్‌లు. వీటన్నింటిని శ్రేయాస్‌సేన ఉఫ్ మనిపించింది.ఇక ఢిల్లీ క్యాపిటల్స్ ఉంచిన 265 రన్స్ లక్ష్యాన్ని కూడా ఊదేసి రికార్డు సృష్టించింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో చేజింగ్ టీమ్‌గా పంజాబ్ కింగ్స్ అవతరించింది. పోనీ మేమే టార్గెట్ నిర్ణయిస్తాం మీరు ఊదేయండి అన్న తరహాలో లక్నో జూపర్ జెయింట్స్ ముందు ఏకంగా 255 రన్స్ లక్ష్యం నిర్దేశించింది. దీన్ని చేధించడంలో లక్నో చతికిలపడింది. ఇపుడు రాజస్థాన్ రాయల్స్ వంతు. పంజాబ్‌కు కళ్లెం వేస్తుందా?

**చండీఘడ్:** మొత్తానికి ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుతమైన ఫామ్‌తో దూసుకుపోతోంది. ప్రస్తుతానికి ఆ జట్టును ఆపడం ఇతర జట్లకు కష్టంగా మారింది. ఈసీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌ల్లో ఓటమి ఎరగకుండా దూసుకుపోతోంది. 6 మ్యాచ్‌ల్లో గెలుపొందగా, ఒక మ్యాచ్ వర్షార్పణం అయింది. 13 పాయింట్లతో టాప్ పొజిషన్‌లో ఉంది. గత ఏడాది తృటిలో చేజారిన ఐపీఎల్ ట్రోఫీని ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ అందుకోవడమే లక్ష్యంగా దూసుకుపోతోంది.

ఆర్సీబీ, ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి బలమైన జట్లపై కూడా పంజాబ్ సులభంగా విజయం సాధించింది. శ్రేయాస్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ జట్టులో సరికొత్తనత ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది. సర్పంచ్ సాబ్‌గా జట్టును విజయపథంలో నడిపిస్తున్నాడు. జట్టులోని వనరులను చక్కగా ఉపయోగించుకుంటున్నాడు. ముఖ్యంగా ఓపెనర్లు ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య అందిస్తున్న విధ్వంసకర ఆరంభాలే జట్టు విజయాల్లో కీ రోల్ పోషిస్తున్నాయి. ఎంతలా అంటే డీసీపై పవర్ ప్లే ఆరు ఓవర్లలోనే 116 రన్స్ సాధించారు. ఆతర్వాత వచ్చే కూపర్ కానోలీ, శ్రేయాస్ అయ్యర్, నేహాల్ వదేరా, స్టోయినోస్ వరకు అందరూ విధ్వంకరంగా ఆడుదూ భారీ స్కోర్లు సాధిస్తున్నారు.

ఈ క్రమంలో నేడు పంజాబ్ కింగ్స్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడుతోంది. శ్రేయాస్ సేనను రాయల్స్ అడ్డుకుంటుందా? పంజాబ్ కు తొలి ఓటమి రుచి చూపిస్తుందా? లేదా యాధావిధిగా పంజాబ్ ఖాతాలో ఏడో విజయం చేరుతుందా? అన్నది ఆసక్తిగా మారింది. తమ విజయ పరంపరను



కొనసాగించి, ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత పటిష్టం చేసుకోవడంపై పంజాబ్ కింగ్స్ ఫోకస్ పెట్టింది. మరోవైపు, ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో నాలుగో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్... పుంజుకుని విజయాల బాట పట్టాలని ఉవ్విళ్లూరుతోంది.

పంజాబ్ ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్... రాజస్థాన్ ఓపెనర్లు సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ, యశస్వీ జైసాల్ పోరు ఆసక్తి రేపుతోంది. ఈ నలుగురిపైనే మ్యాచ్ ఫోకస్ అంతా. ఇక ఈ పోరులో పేసర్ జోఫ్రా ఆర్చర్ కీలక బౌలర్ కావచ్చు. అతను ఎనిమిది మ్యాచ్‌లలో 17.92 అద్భుతమైన సగటుతో 13 వికెట్లు పడగొట్టి, ఈ సీజన్‌లో తన ప్రభావాన్ని చాటుకున్నాడు. అతని బౌలింగ్, ముఖ్యంగా పవర్‌ప్లే సమయంలో, ఆట గమనాన్ని మార్చడంలో కీలకం కానుంది. ఒకవేళ ఆర్చర్ ఆరంభంలోనే వికెట్లు తీస్తే, అతను పంజాబ్ కింగ్స్‌పై ఒత్తిడి పెంచి, రాజస్థాన్ రాయల్స్‌కు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించగలడు.

**హెడ్ టు హెడ్ రికార్డ్ :** ఇరుజట్లు 30 మ్యాచ్‌ల్లో తలపడగా, రాజస్థాన్ రాయల్స్ ఆధిక్యం చాటింది. పంజాబ్ కింగ్స్ 13 మ్యాచ్‌ల్లో, రాజస్థాన్ రాయల్స్ 17 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. చివరి సారి తలపడినపుడు పంజాబ్ కింగ్స్ నెగ్గింది.

**తుది జట్లు(అంచనా) : పంజాబ్ కింగ్స్:** ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాంష్ ఆర్య, కూపర్ కానోలీ, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, విజయ్‌కుమార్ వైషాక్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్; **ఇంపాక్ట్ ప్లేయర్:** నేహాల్ వధేరా
**రాజస్థాన్ రాయల్స్:** యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ (కెప్టెన్),హెట్మెయర్, ఫెరీరా, రవీంద్ర జడేజా, ఆర్చర్, దేశ్‌పాండే, బర్గర్, బ్రిజేష్ శర్మ, బిష్ణోయ్; **ఇంపాక్ట్ ప్లేయర్:** సూర్యవంశీ.

# ఢిల్లీని కుప్పకూల్చిన హాజిల్, భువీ







**ఢిల్లీ:** శనివారం బౌలర్లకు బ్లాక్ డేగా నిలిస్తే... సోమవారం బ్యాట్స్‌మెన్‌వంతయింది. తమ సొంత మైదానంలోనే గత మ్యాచ్‌లో 264పరుగులు కొట్టిన ఢిల్లీ క్యాపిటల్... సోమవారం మాత్రం బ్యాటింగే చేతకాదన్నట్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భువనేశ్వర్, హాజిల్‌వుడ్ ఫాస్ట్ బౌలింగ్‌కు 75 పరుగులకు కుప్పకూలింది. ఈస్వల్ప లక్ష్యాన్ని ఆర్సీబీ ఒక వికెట్ కోల్పయి 6.3 ఓవర్లలోనే చేధించింది. తొమ్మిది వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకుంది. జాకెబ్ బెతెల్(20) అవుటైనా... విరాట్ కోహ్లీ(15 బంతుల్లో 23), దేవదత్ పడిక్కల్(13 బంతుల్లో 34) అజేయంగా నిలిచి ఆర్సీబీకి మరో విజయాన్ని ఖాయం చేశారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఆర్సీబీ ఆరంభ పేస్ అటాక్ భువనేశ్వర్, హాజిల్ వుడ్ వణికించారు. ఇన్నింగ్స్ రెండో బంతికే సాహిల్(0)ను భువీ క్లీన్ బౌల్డ్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికాడు. ఫ్రెష్ ఓవర్‌తో వచ్చిన హాజిల్‌వుడ్ ...తొలి బంతికే గత మ్యాచ్ సెంచరీ హీరో రాహుల్(1)ను, రెండో బంతికి రిజ్వీ(0)ని పెవిలియన్‌కు పంపాడు. ఇకమూడో ఓవర్ తొలి బంతికి స్టబ్స్(5)ను, నాలుగో బంతికి అక్షర్‌పటేల్(0)ను వెంట వెంటనే అవుట్ చేశాడు. మరో ఎండ్‌లో హాజిల్ వుడ్... నితీష్ రాణా(1) పనిపట్టడంతో నాలుగో ఓవర్‌కే ఢిల్లీ క్యాపిటల్స్ 8 రన్స్‌కే 6 వికెట్లు కోల్పోయింది. కాసేపు వికెట్ల పతనాన్ని అభిషేక్(30),డేవిడ్ మిల్లర్(19) అడ్డుకున్నారు. ఏడో వికెట్‌కు 35 రన్స్ జోడించారు. అయితే మిల్లర్‌ను రసిఖ్ అవుట్ చేయడంతో మరోసారి వికెట్లపతనం వేగమందుకుంది. జెమిసన్(12)ను కృనాల్, కుల్‌దీప్(3)ను సుయాష్ అవుట్ చేశారు. మరోసారి బౌలింగ్‌కు వచ్చిన హేజిల్‌వుడ్.. చక్కని ఇన్ స్వింగ్‌తో అభిషేక్‌ను బౌల్డ్ చేయడంతో ఢిల్లీ 75 పరుగులకే ఆలౌటైంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇదే అత్యల్ప స్కోరు. ఆర్సీబీ బౌలర్లలో హేజిల్ వుడ్ నాలుగు, భువనేశ్వర్ మూడు వికెట్లు పడగొట్టారు.



# థామస్ కప్ క్వార్టర్‌లో భారత్

**హార్సెన్స్:** థామస్ కప్ బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్లు అదరగొడుతున్నారు. పురుషుల సింగిల్స్ లో ఆయుష్ షెట్టి, డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ రాణించడంతో ఆస్ట్రేలియాపై క్లీన్ స్వీప్ చేసి క్వార్టర్ ఫైనల్ స్థానం ఖాయం చేసుకుంది. 2022 ఛాంపియన్ కెనడాపై4-1 తేడాతో నెగ్గి థామస్ కప్ పోరును గ్రాండ్‌గా ఆరంభించిన భారత్.. రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను 5-0తో చిత్తుచేసింది. పురుషుల సింగిల్స్‌లో పారిస్ ఒలింపిక్స్ మెడలిస్ట్ లక్ష్యసేన్21-14, 21-16తో స్టీఫెన్ సామ్‌పై, సూపర్ ఫామ్‌లో ఉన్న యువ కెరటం ఆయుష్ షెట్టి 21-18, 21-16తో శ్రేయ్ ధాండ్‌పై నెగ్గి 2-0ఆధిక్యం అందించారు. డబుల్స్‌లో సాత్విక్ -చిరాగ్ జోడీ 21-14, 21-16తో రిజ్కీ హిదా యత్, జాక్ యూ జోడీపై సునాయాసంగా నెగ్గి ఆధిక్యాన్ని 3-0కు పెంచారు. రివర్స్ సింగిల్స్‌లో ప్రణయ్ సైతం జోరు చూపిస్తూ 21-11, 21-17తో రిషి హోండాపై విజయం సాధించాడు.

రెండో డబుల్స్‌లో హరిహరన్, అర్జున్ జోడీ.. 21-12, 21-10తో స్టీఫెన్ ఫామ్, అండికా జోడీపై గెలు పొందారు. దీంతో 5మ్యాచ్‌ల్లోనూ భారత్ నెగ్గి ఆస్ట్రేలియాను క్లీన్‌స్వీప్ చేసింది. గ్రూప్-ఏ లో రెండేసి విజయాలతో భారత్, చైనా సమవుజ్జీలుగా ఉన్నాయి. తర్వాతి మ్యాచ్ లో భారత్- చైనాతో తలపడనుంది. గత ఏడాది పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండానే గ్రూప్-ఎ నుంచి చైనా, భారత్ జట్లు క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాయి.

# నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

## ఫార్మా, ఆయిల్,బ్యాంకింగ్‌ల మద్దతు



**ముంబయి, ఏప్రిల్ 27:** మూడురోజుల నష్టాల ర్యాలీనుంచి దేశీయ ఈక్విటీ సూచీలు లాభాల్లోకి మళ్లాయి. భౌగోళిక ఉద్రిక్తతల్లో సడలింపులు కనిపించడం, నాలుగోత్రైమాసికంలో స్థిరమైన ఫలితాలు కార్పొరేట్లుప్రకటించడం వంటివి మార్కెట్లకు కలిసొచ్చాయి. దీనికితోడు ఇరాన్ హర్మూజ్‌ను తెరుస్తామన్న ప్రతిపాదన తీసుకురావడం మార్కెట్లకు ఊతం ఇచ్చింది. బిఎస్ఇ సెన్సెక్స్ 639.42 పాయింట్లు పెరిగి 77,303.63 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 194.75 పాయింట్లు పెరిగి 24,092.70 పాయింట్లకు చేరింది. గత సెషన్లలో సెన్సెక్స్ నిఫ్టీలు వరుసగా 3.29శాతం, 2.76శాతం క్షీణించాయి సన్‌ఫార్మా భారీగా లాభపడింది. 7.03శాతం సన్ పెరిగితే రిలయన్స్ 2.88శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.64శాతంపెరిగాయి. మార్కెట్లలో బిఎస్ఇ మిడ్ క్యాప్‌సూచీ 1.38శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.98 శాతం పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 3075 షేర్లుపెరిగితే 1288 షేర్లు క్షీణించాయి. 208 కంపెనీలషేర్లు నిలకడగా కొనసాగాయి.

భారత్‌పదేళ్ల బాండ్లు 0.27శాతంపెరిగి 6.952గా కొనసాగింది. విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్లలో భారత్ రూపాయి స్వల్పంగా పెరిగింది. 94.14 వద్ద కొనసాగింది. గత ముగింపులో 94.16గా ఉన్నసంగతి తెలిసిందే. వారం ప్రారంభంలో మెరుగయింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ ఐదునాటికి 0.43శాతంపెరిగి రూ.1,52,050గా కొనసాగింది. కమోడిటీ మారెనకట్లలో బ్రెంట్‌ముడిచమురు జూన్ సెటిల్ మెంట్లు 2.47డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 107.80 డాలర్లుగా కొనసాగాయి. ఆర్గానన్ అండ్‌కంపెనీని కొనుగోలుచేసినట్లుప్రకటించడంతోకంపెనీ షేర్లు ఒక్కసారిగా పెరిగాయి. 7.03శాతంపెరిగింది. రిలయన్స్ కూడా 2.88శాతంపెరిగింది. నికరలాభాల్లో వృద్ధి ప్రధానకారణం. వన్ మొబిక్విక్ సిస్టమ్స్ 10.98శాతం పెరిగితే వన్ 97 కమ్యూనికేషన్స్ 1.48శాతం దిగజారింది. పేటిఎంపేమెంట్స్ బ్యాంకు లైసెన్సు రద్దుచేయడంతో షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. వరుణ్ బేవరేజెస్ 5.79శాతంపెరిగింది. యాక్సిస్‌బ్యాంకు మాత్రం 3.05శాం క్షీణించింది. నికరలాభాల్లో క్షీణత ఎఫెక్ట్ చూపించింది. ఇక శ్రీరామ్‌ఫైనాన్స్ కూడా 3.61శాతం పతనం అయింది. మహీంద్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ 7.71శాతం పెరిగాయి. కంపెనీ లాభాలు 55.02శాతం పెరగడమే ఇందుకు కారణం. ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ 0.86శాతం క్షీణించింది. ఇక ఇండస్‌ఇండ్ బ్యాంకు షేర్లు 6.09శాతం పెరిగాయి. ఐడిఎఫ్‌సిఫస్ట్‌బ్యాంకు 4.57శాతం, అవంటెల్ 1.52శాతంపెరిగితే మంగళూరు రిఫైనరీ పెట్రోకెమికల్స్ 7.59శాతం పతనం అయ్యాయి. ఇండియా సిమెంట్స్ మాత్రం7.25శాతం ర్యాలీతీసింది. డిసిబి బ్యాంకు కూడా త్రైమాసిక ఫలితాలు ఆశించినట్లు లేకపోవడంతోషేర్లు 1.12శాతం క్షీణించాయి. లోధా డెవలపర్స్ 4.64శాతం నికరలాభాలు ప్రకటించడంతోకంపెనీ షేర్లు కూడాపెరిగాయి. సుప్రీం పెట్రోకెమ్ 5.41శాం క్షీణించాయి. తాన్లా ప్లాట్‌ఫామ్స్ 20శాతం ఎగువ సర్క్యూట్‌లోముగిసాయి. కంపెనీ నికరలాభా లు పెరగడం, రెండోతాత్కాలిక డివిడెండ్ 6రూపాయల చొప్పున ప్రకటించడం షేర్లు ర్యాలీకి దారితీసాయి.




# ఒరాకిల్‌లో 20 వేలమందిపై లే ఆఫ్ వేటు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** దిగ్గజ టెకీ కంపెనీ ఒరాకిల్ 20వేలమందికిపైగా ఇళ్లకు పంపిస్తోంది. సోమవారం ఆ కంపెనీ లే ఆఫ్‌ల ప్రకటన చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 20 నుంచి 30 వేల మందిని తొలిగించే అవకాశాలు ఉన్నట్లు చెప్పింది. సోమవారం ఉదయం పంపిన ఈమెయిల్స్‌తో ఉద్యోగులకు చేరవేశారు. అమెరికా, ఇండియా, కెనడా, లాటిన్ దేశాల్లో ఉన్న ఒరాకిల్ కంపెనీ ఉద్యోగులపై భారీ వేటు పడనున్నది. ఒరాకిల్ కంపెనీలో పనిచేస్తున్న సీనియర్లను కూడా తొలగిస్తున్నారు. 33 ఏళ్లుగా ఒరాకిల్ లో చేసిన సీనియర్ సెక్యూర్టీ ప్రొఫెషనల్ నీనా లివస్ కూడా తన ఉద్యోగాన్ని కోల్పోనున్నారు. 30 వేల మంది లేఆఫ్స్‌లో తాను కూడా ఉండబోనున్నట్లు ఆమె తన లింక్డిన్ ప్రొఫైల్‌లో రాశారు. లేఆఫ్స్‌లో సంఖ్య కన్నా సీనియర్ల తొలగింపు ప్రశ్నార్థకంగా మారింది. సుదీర్ఘకాలం కంపెనీలో పనిచేస్తున్న వారు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై ప్రభావం పడడం శోచనీయంగా మారింది. ఇటీవల మెటా, మైక్రోసాఫ్ట్, డిస్నీ, ఏఎస్ఎంఎ కంపెనీలు కూడా లేఆఫ్స్ ప్రకటించాయి. మెటా, మైక్రోసాఫ్ట్ కంపెనీలు గత వారంలో 20 వేల ఉద్యోగులను తొలగించాయి.

ప్రస్తుత దశలో చాలా వరకు కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. పనివిధానాలను ఆటోమేట్ చేయడంలో కంపెనీలు నిమగ్నమయ్యాయి. వర్కింగ్ టీమ్స్‌ను పునర్ నిర్మిస్తున్నారు. అధిక సామర్థం, తక్కువ ఇన్‌పుట్, ఎక్కువ లాభాలు అన్న రీతిలో కంపెనీలు పనిచేస్తున్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. లాభాలపై దృష్టి పెట్టిన కంపెనీలు భారీ వేతనపరులు అవసరమా అన్న రీతిలో ఆలోచిస్తున్నాయి. వీరి స్థానంలో ఏఐతో పాటు యువ ఉద్యోగులను నియమించేందుకు ఇష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎంట్రీ లెవల్ జాబ్‌లను పూర్తిగా ఆటోమేట్ చేశారు.

టాప్ కంపెనీలన్నీ దాదాపు ఫ్రెషర్స్‌కు అవకాశాలు ఇవ్వడం లేదని విమర్శలు వస్తున్నాయి. అవసరాన్ని బట్టి హైరింగ్ జరుగుతోందన్నారు. మిడ్, సీనియర్ లెవల్ ఇంజినీర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ఏఐపై ఆధారపడుతున్నారని, దీని వల్ల సర్వీస్‌తో పాటు ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీలు కొత్త వారికి ఉద్యోగాలు ఇవ్వలేకపోతున్నాయి.

మేనేజర్, డైరెక్టర్ స్థాయి ఉద్యోగాలు ఇప్పుడు గ్యారెంటీ లేకుండా ఉన్నాయి. ప్రస్తుత దశలో ఒక్క కాలేజీ కూడా 100 శాతం ప్లేస్‌మెంట్ గ్యారెంటీ ఇవ్వడం లేదని గ్రేట్ లేక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ పీడీఎం డైరెక్టర్ డాక్టర్ పూర్ణిమా గుప్తా అభిప్రాయపడ్డారు. కొత్త గ్రాడ్యుయేట్లు అనుభవం కోసం చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నట్లు చెప్పారు. కాస్ట్ కట్టింగ్ దశ నుంచి ఇప్పుడు ఏఐ ఫస్ట్ ఫ్యూచర్ అన్న రీతిలో కంపెనీలు ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఒరాకిల్ కంపెనీ ఎక్కువగా క్లౌడ్, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై పెట్టుబడి పెడుతోంది. వర్క్‌ఫోర్స్‌ను రిడిజైన్ చేస్తున్నది. అందువల్లనే సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులను తొలగిస్తున్నారు.

## 609 కోట్లకు ఎస్‌బిఐ కార్డ్ లాభాలు

**ముంబయి, ఏప్రిల్ 27:** స్టేట్‌బ్యాంక్ కార్డ్ సంస్థ నాలుగోత్రైమాసికంలో నికరలాభాలు 14శాతంపెరిగి 609 కోట్లకు చేరినట్లు సంస్థ ప్రకటించింది. ఎస్‌బిఐ కార్డ్స్ అండ్‌పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్ పేరుతో ఉన్న ఈ ఎస్‌బిఐ అనుబంధ సంస్థ అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.534 కోట్లు సాధించింది. మొత్తం రాబడులు కూడా 4832 కోట్లనుంచి రూ.5187 కోట్లకు పెంచుకోగలిగింది. వడ్డీ ఆదాయం మాత్రం గతత్రైమాసికంలో రూ.2415 కోట్లనుంచి రూ.2382 కోట్లకు తగ్గింది. ఈ త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 2.41శాతంగా ఉన్నాయి. ఇక నికర నిరర్థక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 1.04శాతానికి దిగివచ్చాయి. రానిబకాయిలు కూడా 1245 కోట్లనుంచి రూ.1097 కోట్లకు తగ్గాయి. పూర్తి ఆర్థికసంవత్సరానికి లాభం 13శాతంపెరిగి రూ.2167 కోట్లుగా ఉంది. మొత్తం రాందులు కూడా రూ.20,708 కోట్లుగా ఉంది. కంపెనీ బ్యాలెన్స్ షీట్‌కూడా 65,546 కోట్లనుంచి రూ.66,328 కోట్లకు పెరిగింది. ఏడాదిక్రితం ఎస్‌బిఐ కార్డ్స్ రూ.534 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం రాబడులు కూడా 4832 కోట్లనుంచి రూ.5187 కోట్లకు పెంచుకోగలిగింది. స్థిరాస్తిప్రమాణాలను గణనీయంగా పెంచుకోగలిగామని, రానున్న కాలంలో మరింతగా ఆర్థికపరిపుష్టి పెరుగుతుందని ఎస్‌బిఐ కార్డ్ సంస్థ ధీమా ప్రకటించింది.




HOUSING FINANCE
BAJAJ

## 14శాతం పెరిగిన లాభాలు

**ముంబయి, ఏప్రిల్ 27:** నాన్‌బ్యాంకింగ్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ త్రైమాసిక లాభాలు 14శాతంపెరిగాయి. రుణావృద్ధి పటిష్టంగా ఉంది. మార్జిన్లను తగ్గించుకుంటూ హోమ్‌లోన్ మార్కెట్‌లో తన స్థానం నిలబెట్టుకుంటూ వస్తోంది. భారత్ రుణాల డిమాండ్ ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్థభాగంలో పెరుగుతూ వచ్చింది.

ద్రవ్యోల్బణ సడలింపులు, తక్కువ పన్నులు వంటివి గృహవాసుల వ్యయానికి మద్దతిచ్చాయి. కార్పొరేట్ రుణాలుకూడా విస్తృతం అయ్యాయి. ఇపుడు బజాజ్ కంపెనీ నిర్వహణ ఆస్తులు 23శాతంపెరిగి 1.41 లక్షల కోట్లుగా ఉన్నాయి. రుణాల పంపిణీ కూడా 23శాతంపెరిగి 17,506 కోట్లవరకూ ఉన్నాయి. నికరవడ్డీ ఆదాయం 945 కోట్లుగా ఉంది. రుణ ఆస్తులు వంటివి 5.5శాతం పెరిగినట్లు కంపెనీ ఎక్స్ఛేంజిలకు నివేదికిచ్చింది. మార్చి త్రైమాసికంలో 9.1శాతం ఉంది. నికరలాభాలు 587 నుంచి 699 కోట్లకు పెరిగినట్లుప్రకటించింది. ఇక లీజు రెంటల్ డిస్కౌంటింగ్ పోర్టుఫోలియో, కమర్షియల్ రెంటల్ ఆదాయం వంటివి శరవేగంగా పెరుగుతున్న విభాగంగా మారాయి. వార్షికపద్దతిలో 44శాతంపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ ప్రమాణాల్లో మొత్తం 44శాతం వాటా కమర్షియల్ అద్దె రాబడులే ఉన్నాయి.

## 65శాతానికి ఎయుస్మాల్ లాభం

**ముంబయి, ఏప్రిల్ 27:** ప్రైవేటురంగంలోని ఎయుస్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 65శాతం నికరలాభాలను పెంచుకుంది. అంతేకాకుండా బ్యాంకు ప్రతి వాటాకు ఒకరూపాయి డివిడెండ్‌ప్రకటించింది. రానున్న వాటాదారుల సర్వసభ్యసమావేశంలో ఆమోదించాల్సి ఉంటుంది. ఎజిఎంలో ఆమోదించిన తేదీనుంచే పంపిణీ జరుగుతుందని బ్యాంకు స్టాక్ ఎక్స్ఛేంజిలకు ఫైలింగ్ ఇచ్చింది. బ్యాంకు నికరలాభాలు రూ.504 కోట్లనుంచి రూ.832 కోట్లకు పెరిగాయి. నికరవడ్డీ మార్జిన్ కూడా 23శాతంపెరిగి రూ.2582 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదేకాలంలో రూ.2094 కోట్లుమాత్రమే ఉన్నాయి. స్థూల నిరర్థక ఆస్తులు కూడా మొత్తం అడ్వాన్సుల్లో 2.03శాతంగా ఉంది. గత త్రైమాసికంలో 2.3శాతంగా ఉన్నవి గణనీయంగా పెరిగాయి. నికర నిరర్ధక ఆస్తులు కూడా 0.74శాతానికి తగ్గాయి. కేటాయింపులు కూడా 635 కోట్లనుంచి రూ.269 కోట్లకు తగ్గించింది. నిర్వహణ లాభం కూడా 4.6శాతంపెరిగి రూ.1352 కోట్లుగా ఉంది. అలాగే కంపెనీ గౌరవ్‌జైన్‌ను చీఫ్‌ఫైనాన్షియల్ అధికారిగా నియమించింది. త్రైమాసిక ఫలితాల వెల్లడితో బ్యాంకు షేర్లు 2.13శ్శాతం తగ్గాయి. రూ.832వద్దనే కొనసాగాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీలో మాత్రం 0.81శాతం పెరిగినట్లు తేలింది.






## సన్‌ఫార్మా షేర్లు 35వేల కోట్ల వృద్ధి

**ముంబై, ఏప్రిల్27:** అమెరికన్ ఫార్మా సంస్థ ఆర్గానన్‌ను సుమారు రూ.1 లక్ష కోట్లతో కొనుగోలు చేస్తున్నట్లు మార్కెట్‌ప్రచారం రావడంతో సన్ ఫార్మా షేర్లు మార్కెట్లో రాకెట్‌లా దూసుకుపోయాయి. ఈ డీల్ బయటకు రాగానే సోమవారం ట్రేడింగ్‌లో సన్ ఫార్మా షేర్లు ఒక దశలో 9 శాతం వరకు లాభపడ్డాయి. రూ.1632.50 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన ఈ కంపెనీ షేర్, మధ్యాహ్నానికి రూ.1,766.65 గరిష్ట స్థాయిని తాకింది. మార్కెట్‌ముగిసే సమయానికి దాదాపు 7శాతం లాభంతో రూ.1,733.15 వద్ద ట్రేడ్ అయింది. రాన్‌బాక్సీని కొనుగోలు చేసిన సన్ ఫార్మాకు, ఈ ఆర్గానన్ డీల్ అంతర్జాతీయంగా మరింత బలాన్ని ఇస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా. ఈ కంపెనీ షేర్ల ధర పెరగడంతో కంపెనీ మార్కెట్ విలువ భారీగా పెరిగింది. గత వారం మార్కెట్ ముగిసే సమయానికి ఈ కంపెనీ విలువ రూ.3,88,715.97కోట్లు ఉండగా సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇది ఏకంగా రూ. 4,23,917.44 కోట్లకు చేరింది. అంటే కేవలం ఒక్క రోజులోనే కంపెనీ విలువలో రూ.35,201.47కోట్ల పెరుగుదల కనిపించింది. ఫోర్బ్స్ రియల్‌టైమ్ బిలియనీర్స్ డేటా ప్రకారం సన్‌ఫార్మా ఫౌండర్ అండ్ ఎండీ దిలీప్ సంఘ్వీ వ్యక్తిగతసంపద 1.6బిలియన్ డాలర్లు (15వేల కోట్లు) పెరిగింది. మొత్తం నికర ఆస్తివిలువ 24.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇదే సమయంలో గ్లోబల్ ఫార్మా మార్కెట్లో సన్‌ఫార్మా తన పట్టును పెంచుకోవడానికి ఈ లక్ష కోట్ల రూపాయల డీల్ కీలకం కానుందని సమాచారం. అమెరికా మార్కెట్లో తన ఉనికిని చాటుకోవడంతో పాటు, కొత్త ఉత్పత్తుల తయారీలో కంపెనీకి ఇది మేలు చేస్తుందని విశ్లేషిస్తున్నారు

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14